25-09Pg1exHMNWJQE.qxd:25-09Pg1exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 235 పేజీలు: 16 వెల: 6.50

బల్వంత్‌ను ఇంకా ఎందుకు ఉరి తీయలేదు: సుప్రీం

లడఖ్‌లో వాంగ్చుక్ దీక్ష విరమణ

5లో

## ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు

### అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉపరాష్ట్రపతి

### కొత్త హోదాతో తొలిసారి కనకదుర్గమ్మ సందర్శనం

### విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్న రాధాకృష్ణన్


బుధవారం విజయవాడలో కనకదుర్గమ్మను దర్శించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ అధికారులు

**విజయవాడ, సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. "ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి" అని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. విజయవాడలో దుర్గమ్మను దర్శించడం తనకు ఎంతోసంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. విజయవాడ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధిస్తున్న విజయవాడ భవిష్యత్తులో అంతర్జాతీయ గుర్తింపును పొందు >>2

## అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు

ఏ కష్టం వచ్చినా ఆయనే ఆదుకుంటాడు..

రాయలసీమలో మరిన్ని మెరుగైన వైద్య సేవలు

14 సార్లు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించా: సిఎం చంద్రబాబు


బుధవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తన చిన్నప్పటి నుండీ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని చూస్తూనే పెరిగానని, తనకు ఏ కష్టం వచ్చినా ఆ స్వామివారే ఆదుకుంటున్నారని సిఎం చంద్రబాబునాయుడు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవారి దయవల్లే అందరికీ శాంతిసౌభాగ్యం కలుగుతుందని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల్లో 14సార్లు స్వామివారికి పట్టువస్త్రాలు ఇచ్చే అవకాశం దేవుడే కల్పించారన్నారు. ప్రపంచంలో హిందువులు వుండే ప్రతిచోటా వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉండాలని తెలిపారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వేంకటేశ్వర స్వామి ఆలయాలు నిర్మించాలని సిఎం సూచించారు. బుధవారం రాత్రి తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆరంభం సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించి కుటుంబసమేతంగా ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు అనంతరం ఆయన ఆలయంలో మాట్లాడుతూ తిరుమలతోబాటు టిటిడి దేవాలయాల్లో జరిగే అన్నదాన కార్యక్రమాన్ని, రాష్ట్రంలోఉన్న అన్ని దేవాలయాలకు విస్తరించాలని ఆదేశించారు. ఇందుకు టిటిడి బోర్డు, అధికారులు శ్రీకారం చుట్టాలని సిఎం సుచించారు. దేశంలోని అన్ని గ్రామాలలో, మారుమూల ప్రాంతాలతో సహా శ్రీవేకంటేశ్వరస్వామి దేవాలయాలను నెలకొల్పాలన్నారు. వాటిని తిరుమల దేవస్థానంకు అనుసందానం చేయాలని చెప్పారు. వేంకటేశ్వరస్వామి నాకు >>2

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

### దంతెవాడ జిల్లాలో 71 మంది లొంగుబాటు

### వారిలో 21 మంది మహిళలు


**చర్ల, ప్రభాతవార్త :** గడిచిన నాలుగు దశాబ్ధాలుగా దండకారణ్యం ప్రాంతంలో సామంతర పాలన నడిపిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పార్టీకు దిశానిర్ధేశం చేసే కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతితో పార్టీలో నాయకత్వలేమి కనిపించింది. అనంతరంజరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లో >>2


లొంగిపోయిన మావోయిస్టులు

## రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక

### 78 రోజుల బోనస్‌కు కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలుకీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం >>2



## ప్రతిపక్ష హోదాకోసం జగన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టులో వైఎస్సార్సీ అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. వైఎస్సార్సీకి ప్రధాన ప్రతిపక్ష హోదాను తిరస్కరిస్తూ ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్‌ను తెచ్చారని వైఎస్ జగన్ సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, స్పీకర్ కార్యదర్శి, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు శాసనవ్యవహారాల కార్యదర్శికి నోటీసులుజారీ అయ్యాయి. జగన్ పిటిషన్ ఆధారంగా ప్రతివాదులను కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. శాసనసభలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు స్పీకర్ తిరస్కరిస్తూ ఇచ్చిన రూలింగ్‌ను సవాల్ చేస్తూ వైఎస్సార్సీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. పతిపక్ష నేత హోదా ఇచ్చేలా స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో కోరారు. దీనిలో అసెంబ్లీ >>2

## మండలానికో జూ. కళాశాల

### చిత్తూరులో కొత్త విశ్వవిద్యాలయం

### చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం

### పరకామణి చోరీపై త్వరలో 'సిట్'

### నేడు ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ: అసెంబ్లీలో మంత్రి లోకేష్


బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధికి సంక్షేమానికి ఎవ్వరు అడ్డంకులు వేయలేరని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ నిలిపివేయించేందుకు వైఎస్సార్సీ నాయకులు అనేక రీతుల్లో ప్రయత్నించి భంగపడ్డారన్నారు. ఏ అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా లోకేష్ అనే అంశాలపై బదులిచ్చారు. డిఎస్సీ నియామకాలపై, వైఎస్సార్సీ ప్రభుత్వం అడ్డుకోవడం కోసం వందకు పైగా కేసులు వేసిందని, అయినప్పటికీ వాటిని అధిగమించి విజయవంతంగా డిఎస్సీ నిర్వహించామని లోకేష్ తెలిపారు. ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25న అమరావతి వెలగపూడిలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానిస్తూ, తమ నియోజకవర్గం పరిధిలో ఎంపికైన ఉపాధ్యాయులను అభినందించమని కోరారు. ఉపాధ్యాయ నియామకాలతో పాటు రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రావు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ కీలకవిషయాలనువెల్లడించారు. చిత్తూరులో కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు, జూనియర్ కళాశాలల అభివృద్ధి, చేనేత రంగ ప్రోత్సాహం, ఉపాధ్యాయ నియామకాలలో పారదర్శకత వంటి అంశాలపై మంత్రి నారా లోకేష్ సవివరంగా తెలిపారు. విద్య, చేనేత రంగాలకు కొత్త ఊపుని ఇస్తున్నాయి. చేనేతరంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వంకట్టుబడి ఉందని మంత్రి >>2

## రాష్ట్రంలో భూ ప్రకంపనలు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో భూమి కంపించినట్లు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం పేర్కొంది. రిక్టర్ స్కేలుపై 3.4 తీవ్రతతో కంపనాలు నమోదైనట్లు వెల్లడించింది. 10కిమీలలోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది. ఒంగోలులో స్వల్పంగా భూమి కంపించినట్లు తెలిపారు. గత రాత్రి 2 గంటలకు 2 సెకన్ల పాటు భూమి కంపించినట్లు స్థానికులు పేర్కొన్నారు. కృష్ణానది తీర ప్రాంత గ్రామాల్లోను, పులిచింతల, నందిగామ, జగ్గయ్యపేటలో ఇదే సమయంలో భూమి స్వల్పంగా ప్రకంపించినట్లు చెబుతున్నారు.

రష్యా విమానాలను కూల్చేయండి: ట్రంప్

5లో

## ఆక్వా, వార్డు సచివాలయ బిల్లులకు ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం రెండు బిల్లులకు ఆమోద ముద్ర పడింది. అక్వా డెవలప్‌మెంట్ అథారటీ సవరణ బిల్లుతోపాటు గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. బుధవారం అసెంబ్లీలో రెండు బిల్లులు.. అక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారటీ సవరణ బిల్లుతోపాటు గ్రామ, వార్డు సచివాలయం చట్ట సవరణ బిల్లులను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అలాగే ఆక్వా, సహకార శాఖలకు సంబంధించి చట్ట సవరణ బిల్లును వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. కూటమి ఎమ్మెల్యేల మద్దతుతో సదరు బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. మూడు బిల్లులతోపాటు ఒక తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం లభించిన విషయం విదితమే. ఎస్సీ వర్గీకరణ బిల్లు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, భారతీయ నాగరిక్ సురక్షా సవరణ >>2

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం



### ఉప్పాడ మత్స్యకారులకోసం ప్రత్యేక కమిటీ: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప్పాడ మత్స్యకారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశలో కీలక చర్యలు తీసుకుంటామని ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ మేరకు పవన్ కల్యాణ్ తన కార్యాలయం నుంచి నేడు ఓ ప్రకటన విడుదల చేశారు.ఇదే అంశంపై 'ఎక్స్' వేదికగా మత్స్యకారుల ఆందోళనపై డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేకపోతున్నట్లు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించినట్లు వివరించారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని ఆయన తెలిపారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ >>2

## తెలుగుభాష ఎంతో మధురం

### విజయవాడ ఉత్సవ్ మరో వందేళ్లు కొనసాగాలి: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

### ఉత్సవాలతో ఎందరో కళాకారులకు ఉపాధి: కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్



బుధవారం విజయవాడ ఉత్సవ్‌లో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష సౌందర్యం, సాహిత్యం, సంగీత వైభవాన్ని ప్రశంసిస్తూ తెలుగు భాష ఎంతో మధురమైనదని ప్రముఖ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి అన్న మాటలె అక్షర సత్యాలని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌అన్నారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ - 2025 లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా బుధవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రారంభంలో తెలుగులో అందరికీ నమస్కారం చెప్పి తనప్రసంగాన్ని కొనసాగించారు. విజయవాడ ఉత్సవ్ మరో వందేళ్లపాటు కొనసాగాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను గుర్తుచేస్తూ దేశవ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ఎంతో ప్రత్యేకమని, తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తితో పూజించే సంప్రదాయం ద్వారా మన భారతీయ సంస్కృతిలో మహిళలప్రాముఖ్యతను ఈఉత్సవాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళాశక్తిని గౌరవించడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి రెండూ లభిస్తాయి అని చెప్పారు. ఉత్సవంద్వారా ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై మాట్లాడుతూ విద్య, వైద్యరంగాల్లో రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. >>2


వరద నీటితో పోటెత్తున్న కృష్ణమ్మ

## ప్రకాశం బ్యారేజీకి మరోసారి వరద పోటు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి మరోసారి వరద పోటెత్తింది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి వరద నీరు దిగువకు విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజీ వరద ఉధృతి కొనసాగుతోంది. 4.11 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీ 69 >>2

25-09pg2exHMNWJQEBGOLTK.qxd:25-09pg2exHMNWJQEBGOLTK.qxd 1/1/02 7:30 AM Page 1





బుధవారం తిరుమలేశునికి సమర్పించే పట్టువస్త్రాలతో ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సిఎం చంద్రబాబు

# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,సెప్టెంబరు 24 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభసూచకంగా సిఎం చంద్రబాబునాయుడు దంపతులు బుధవారం రాత్రి తిరుమలేశునికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆనవాయితీ ప్రకారం బేడి ఆంజనేయస్వామి గుడివద్ద నుండి తలపై పట్టువస్త్రాలను తీసుకుని ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం కులదైవాన్ని దర్శించుకున్నారు. మంత్రులు ఆనగాని సత్యప్రసాద్, ఆనంరామనారాయణరెడ్డి, నారాలోకేష్‌లు సిఎం వెంట శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోపల 2026 నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. 12పేజీల పెద్దక్యాలండర్, పెద్దడైరీ, చిన్నడైరీ, టేబులేటాప్ క్యాలండర్, శ్రీవారి పెద్దక్యాలండర్, పద్మావతి వేంకటేశ్వరస్వామివారి క్యాలెండర్, పద్మావతి అమ్మవారి క్యాలండర్ ఉన్నాయి.



బుధవారం గన్నవరం విమానాశ్రయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, చిత్రంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు ఉన్నారు.

## మండలానికో జూ. కళాశాల

>> నారా లోకేష్ ప్రకటించారు. చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహానికి ప్రత్యేక బృందాన్ని ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు సరఫరా చేసే యూనిఫాంల తయారీ విషయంలో గతంలో చేనేత సంఘాలకు అవకాశం ఇవ్వాలనుకున్నా, వివిధ కారణాల వల్ల సాధ్యం కాలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం వేర్వేరు సంస్థల ద్వారా యూనిఫాం తయారీ జరుగుతున్నా, నాణ్యత, మన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల కొనుగోళ్లలో పారదర్శకత పెంచి, ఏటా 200 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నామని చెప్పారు. చేనేతలకు ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళగిరిలో వీవర్స్‌శాల ఏర్పాటు చేశామని, కొత్త డిజైన్లు, బ్రాండింగ్, ప్రమోషన్‌పై చర్యలు చేపడుతున్నామని వివరించారు. చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో ద్రవిడియన్ యూనివర్సిటీ, ప్రైవేటు రంగంలో అపోలో యూనివర్సిటీ మాత్రమే ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హామీ మేరకు జిల్లాకు ఒక ప్రభుత్వ లేదా ప్రైవేటు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ద్రవిడియన్ యూనివర్సిటీ ప్రధానంగా భాషాపరమైన విశ్వవిద్యాలయమే కావడంతో, చిత్తూరుకు ప్రత్యేకంగా వేరే యూనివర్సిటీ అవసరం ఉందని లోకేష్ చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తుని నియోజకవర్గం తొండంగి మండలంలోని రావికంపాడు హైస్కూలును జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య చేసిన విజ్ఞప్తిపై మంత్రి స్పందించారు. గత ప్రభుత్వ కాలంలో జూనియర్ కళాశాలల నిర్వీర్యం అయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని పునరుద్ధరించి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు 40 శాతం పెరిగాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు కాంప్రహెన్సివ్ మెటీరియల్ అందిస్తున్నామని వివరించారు. ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాల ఉండేలా నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ లక్ష్యాన్ని పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇక టిటిడి పరకామణిలో చోరీ వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరిపించేందుకు త్వరలో ప్రభుత్వం 'సిట్' వేయనున్నట్లు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పారిశ్రామిక వేత్తలను ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నామని అక్టోబరు నుంచి రాష్ట్రానికి వరుస పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. 20లక్షల ఉద్యోగా లకల్పన దిశగా నిర్విరామకృషి జరుగుతోందన్నారు.

## ఆక్వా, వార్డు సచివాలయ బిల్లులకు ఆమోదం

>> బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి సభలో ప్రవేశపెట్టారు. వీటికి ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, ఎంఎస్ రాజు, బి.రామాంజనేయులు మద్దతు తెలిపారు. ఈ బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇక స్థానిక సంస్థలకు నాలా ఫీజు ఇచ్చే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సభలో ప్రవేశపెట్టారు. దీనిని ఎమ్మెల్యే పార్థసారథి మద్దతు తెలిపారు. ఏపి వ్యవసాయ భూమి చట్టం 2006 రద్దు చేసేందుకు దీనికి అనుగుణంగా పంచాయతీరాజ్ చట్టానికి సవరణ చేస్తూ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు చేసినప్పుడు చెల్లించే నాలా ఫీజును ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ వసూలు చేస్తోంది. ఇకపై ఈ నాలా ఫీజు స్థానిక సంస్థలకు చెందనుంది. అదే విధంగా మాన్యువల్ స్కావెంజర్ల నియామకం, డ్రై మరుగుదొడ్ల నిర్మాణ నిషేధ చట్టాన్ని రద్దు చేయాలనే తీర్మానాన్ని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ప్రవేశపెట్టారు. దీనిని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తీర్మానించింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సవరణ బిల్లును న్యాయశాఖ మంత్రి ఫరూఖ్ సభలో ప్రవేశపెట్టారు.

# బనకచర్ల గోదావరి నీటిలో వాటా కోరుతున్న కర్ణాటక

### కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖరాసిన కర్ణాటక

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 423 టిఎంసిల గోదావరి జలాలు కృష్ణాబేసిన్‌కు తరలించుకోవడానికి ప్రీ ఫీజుబిలిటి రిపోర్టు రూపొందించడంతో కర్నాటక కృష్ణాజలాలలో అదనంగా 112 టిఎంసిలు నీరు కేటాయించాలని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం నుంచి 80టిఎంసిలు కృష్ణానది పరివాహక ప్రాంతంకు తరలించేందుకు ఆమోదం పొందడంతో కర్నాటక ఇప్పటికే కృష్ణాబేసిన్‌లో 21 టిఎంసిలు అదనంగా నీటి వాటా పొందేందుకు అనుమతి పొందడంతోపాటు నీటిని ఉపయోగించుకొంటున్నదని కర్నాట నీటి వనరుల శాఖ అదనపు చీఫ్ సెక్రటరీ గౌరవ్‌గుప్తా కేంద్రజలశక్తికి రాసిన లేఖలో తెలిపింది. 1978 ఆగస్టు 4నజరిగిన గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అంతరాష్ట్ర ఒప్పంద ప్రకారం ప్రస్తుతం పోలవరం నుంచి అదనంగా పొందుతున్న 100 టిఎంసి నీటి కృష్ణాబేసిన్‌కు పొందుతున్న దృష్టా26.25 టిఎంసిల కృష్ణానీటి వినియోగం ప్రారంభించబోతుందని లేఖలో గౌరవ్‌గుప్తా పేర్కొన్నారు.అంతే కాదు గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 115 రోజులలో రోజుకు రెండు టిఎంసిల చొప్పన గరిష్ఠంగా 243టిఎంసిలకు మించకుండా ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజ్‌బిలిటి రిపోర్టు నివేదించడంతో అదనంగా కృష్ణాకు 64.7టిఎంసి కృషాజలాలు వినియోగంకు కర్నాటకు ఎప్పుడు అనుమతి ఇస్తారో తేదిని తెలియజేయాలని కర్నాట అభ్యర్థించింది. 2000మే 31కి ముందు ఉన్న నిబంధనను కెడబ్ల్యుడిటి-2 సవరించని కారణంగా "కెడబ్ల్యుడిటి-1 అవార్డు క్లాజ్(14)(బి) ప్రకారం ఏదైనా ఇతర నదిజలాలు మళ్ళింపు కారణంగా పెరిగిన మొత్తంలో కొంత వాటా కృష్ణాబేసిన్‌లోని ఇతరరాష్ట్రాలకు ఆనీటిని దామాషా పద్ధతిలో పంచాల్సిన అవసరం ఉంటుంది. పోలవరం బనకచర్ల ప్రీ ఫీజిబులిటి రిపోర్టు ప్రకారం గోదావరి నీటిని 7.5కిమి కాలువతో ప్రకాశం బ్యారేజిలో తరలిస్తారు అక్కడ నుంచి అనేక వద్దతులతో వాటర్ లిఫ్ట్ చేసి బొల్లపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. బొల్లపల్లి రిజర్వాయర్ కీలకంగా ఉంటుంది.ఈ ప్రాజెక్టు కారణంగా కొత్తగా మూడులక్షల హెక్టార్లు ఆయకట్టుగా మారుతోంది.9.14హెక్టార్లు నీటి స్థిరీకరణ పొందుతుంది.20టిఎంసిలు 80లక్షలకు మందికి తాగునీటి వసతితోపాటు 20టిఎంసిలు పారిశ్రామిక అవసరాలు నీటిని ఉపయోగిస్తారు. కర్నాటక పోలవరం నుంచి గోదావరి నీటి తరలింపుపై తనకు అభ్యంతరం ఏమీ లేదని కానీ తన వాటాను తనకు కేటాయించాలని మాత్రం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను డిమాండ్ చేస్తోంది.

## వరదపోటు

>> గేట్లను పైకి ఎత్తి దిగువకు 4.11 లక్షల క్యూసెక్కులను సముద్రం లోకి విడుదల చేస్తున్నారు. అత్యవ సర సహాయక చర్యల కోసం విజయ వాడ ఘాట్లలో 5 ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను ఇక్కడ ఏర్పాటు చేసామని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ప్రఖర్ జైన్ తెలిపారు. దసరా ఉత్సవాలు సందర్భంగా అధికార యంత్రాంగానికి ప్రత్యేక సూచనలు చేసారు. నది ఘాట్ల వద్ద భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి భద్రతా చర్యలకు పోలీసు, నీటి పారుదల, మునిసిపల్ సిబ్బంది ఘాట్ల దగ్గర ఉండాలి. నది ప్రమాద స్థాయి తెలియజేసే బారికేడింగ్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల న్నారు. దసరా ఉత్సవాలు సంద ర్భంగా అధికార యంత్రాంగానికి ప్రత్యేక సూచనలు చేసారు. నది ఘాట్ల వద్ద భక్తుల కదలికలను నిరం తరం పర్యవేక్షించాలి. భద్రతా చర్య లకు పోలీసు, నీటిపారుదల, మునిసి పల్ సిబ్బంది ఘాట్ల దగ్గర ఉండాలి. నది ప్రమాద స్థాయి తెలియజేసే బారి కేడింగ్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ విష యంలో భక్తులు అధికారులకు సహక రించాలని కోరారు.

# 'ఓటు చోరీ'పై 5 కోట్ల సంతకాలతో నిరసన

### ఎన్నికల సంఘానికి నివేదించాలని సిడబ్ల్యుసి సమావేశంలో నిర్ణయం

### రాహుల్ త్వరలో హైడ్రోజన్ బాంబు పేల్చుతారు: జైరాం రమేష్

**పాట్నా,సెప్టెంబరు 24:** ఓట్ల ప్రత్యేక రివిజన్ అంటూ తలపెట్టిన సర్ కార్యాచరణ దేశంలోప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు తెచ్చిపెడుతుందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అభిప్రాయపడింది. బిజెపి, ఆర్ఎస్ఎస్ టూల్‌కిట్‌నుంచి వచ్చిన మరో కుట్రపూరిత ఉపాయమే 'సర్' అని వర్కింగ్‌కమిటీలోపెద్దలు అభిప్రాయపడ్డారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన వర్కింగ్‌కమిటీ సమావేశంలో రెండు తీర్మానాలను ఆమోదించారు. ఒకటి రాజకీయంగా మరింతగా ఇండియాకూటమి చైతన్యం కావడం, మరోటి బీహార్ ఓటర్లకు ఓట్‌చోరీని ప్రతిఘటించాలనిపిలుపునివ్వడం అని నేతలు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీమాజీ చీఫ్ రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్‌మాకెన్, ప్రధాన కార్యదర్శులు కెసివేణుగోపాల్, సచిన్‌పైలట్, జైరామ్‌రమేష్‌లతోపాటు బీహార్ చీఫ్ రాజేష్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. సమావేశం వివరాలను ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వానికికౌంట్‌డౌన్‌ప్రారంభం అయిందని, రెండునెలల్లో బీహార్‌లో మహాఘట్‌బంధన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. ఓట్‌చోరిని నిస్సిగ్గుగా అమలుచేసిన ఎన్డీయే కుట్రపూరిత కార్యాచరణను ధైర్యంగా ఎదుర్కొన్న రాహుల్‌గాంధీని సమావేశంలో నేతలందరూ అభినందించినట్లు చెప్పారు. ఓట్‌చోరీకి నిరసనగా వచ్చేనెల 15వ తేదీనాటికి ఐదుకోట్ల సంతకాలసేకరణ జరిపి కాంగ్రెస్ నిరసనను ఎన్నికల సంఘానికి తెలియజేస్తామని సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. దేశంమొత్తం కాంగ్రెస్‌కేడర్ రాహుల్‌కు సెల్యూట్‌చేయాలని ఆయన అన్నారు. బిజెపి ఎన్నికకోసం తయారుచేసేందుకు సంధిస్తున్న అస్త్రం 'సర్' అని ఆయన అన్నారు. మోసపూరితంగా ఓట్లతొలగింపు, లేదా తమవారిని చేర్పింపు వంటి వాటితో ఈ ప్రభుత్వానికి నైతిక, రాజకీయ చట్టబద్ధతలేదని సిడబ్ల్యుసి అభిప్రాయపడిందన్నారు. పేదలు, కార్మికులు, వెనుకబడిన తరగతులు,మైనార్టీలను బీహార్‌నుంచి తొలగించాలనిఎన్డీయేనిర్ణయించిందని, ఓటు హక్కు తొలగించడంవల్ల ఈవర్గాలుప్రభుత్వపరంగా వచ్చే ప్రయోజనాలు కూడా కోల్పోతారని గుర్తుంచుకోవాలని జైరామ్‌రమేష్ పిలుపునిచ్చారు. రానున్న కొద్దిరోజుల్లోనే రాహుల్‌గాంధీ మరికొన్ని డైనమైట్‌లాంటి ప్రకటనలు ఇస్తారని, హైడ్రోజెన్, మినీ హైడ్రోజెన్; యురేనిం, ఫ్లుటోనియం బాంబులు కూడా పేలుస్తారని జైరామ్‌రమేష్ పేర్కొన్నారు,ఓటుహక్కుకు ఉన్న శక్తిని తెలుసుకోవాలని, ఓటు చోరీకి వ్యతిరేకంగా సమిష్టిపోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు మహాత్మాగాంధీ చంపారన్‌లో నీలిమందు తయారీ మొక్కల పెంపకంపై ఎలా పోరాడారో ఇపుడు ఓట్‌చోరీపైనా అలాగే పోరాటం చేయాలని రాహుల్‌గాంధీ సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రధానిమోడీ అనుసరిస్తున్న విదేశాంగవిధానంతో భారత్‌ప్రతిష్ఠ మంటకలుస్తున్నదని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

## తెలంగాణకు వాయు'గండం'

### 30 దాకా భారీ వర్షసూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు24:** తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనాల ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 30 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. 25న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరొక్క అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది.

ఈ నెల 26 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తదుపరి ఈ వాయుగుండం దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర కోస్తా తీరం ప్రాంతంలో ఈ నెల 27న తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 26 నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. బుధ వారం మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ జయశంకర్ భూపాలపల్లి ములుగు నల్గొండ సూర్యాపేట మహబూబాబాద్ వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలకు భారీ వర్షాలు కురిశాయి. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.

## శ్రీవారి ఆలయాలు

>> ప్రాణదానం చేశారు. ఏరోజైతే బ్రహ్మోత్సవాల సమయంలోనో తనపై దాడిజరిగితే, తనకు స్వామివారు ప్రాణదానం చేశారని అన్నారు.ఆ రోజే ప్రాణదాన ట్రస్టుకు శ్రీకారం చుట్టినట్లు సిఎం చంద్రబాబు గుర్తుచేశారు.. స్వామివారి దేవాలయాల నిర్మాణంలో ఆసక్తి మైతే దాతల సహాయం తీసుకుని ముందుకు వెళ్తామని అన్నారు. ప్రాణదాన ట్రస్టుకు 709 కోట్లు ఉన్నాయని అందులో 21కోట్లు ఖర్చు పెట్టారు, 688 కోట్లు రూపాయలు ఉందని అన్నారు. రాయలసీమలో వైద్యసదుపాయాలు కల్పించే విధంగా ఈ కార్యక్రమం ముందుకు వెళ్తోందని వివరించారు. శ్రీవారి సేవకులలో 12 లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు శ్రీవారిసేవకులు ఉన్నారని వివరించారు. ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఈ అన్న వితరణకేంద్రం కూడా రేటింగ్ ఇచ్చి బట్టలు వచ్చే శ్రీవారి కార్యక్రమాలలో భాగస్వాములు అయ్యేలా చూడాలని చెప్పారు. పవిత్రంగా ఉంచే ఆలయాల నిర్వహణలో 80శాతంగా ఉండాలన్నారు. ప్రతి అంశాన్ని లాజికల్‌గా తీసుకో వాల్సిన అవసరంఉందని సిఎం నొక్కి చెప్పారు. పవిత్రతను కాపాడటానికి మనందరం ముందుకురావాలని ఆయన మరోసారి పిలుపు నిచ్చారు. అనంతరం ఉపరాష్ట్రపతి సిపి రాధా కృష్ణన్‌తో కలసి సిఎం చంద్రబాబునాయుడు దంపతులు, మంత్రి నారాలోకేశ్ దంపతులు పెద్దశేషవాహనసేవలో పాల్గొన్నారు.

## హైకోర్టులో విచారణ

>> సెక్రటరీ, స్పీకర్ కార్యాలయ కార్యదర్శి, న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శిలతో పాటు స్పీకర్ అయ్యన్న పాత్రుడు, శాసనవ్యవహా రాల మంత్రి పయ్యావుల కేశవ్‌లను ప్రతివాదు లుగా పేర్కొన్నారు. అసెంబ్లీలో సభా నాయకుడి తర్వాత ప్రతిపక్ష నేతతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించే సంప్రదానికి వీడ్కోలు పలికారని, సిఎం, మంత్రులు ప్రమాణం తర్వాత తనకు అవకాశం ఇచ్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌కు లేఖలు రాశాను. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## వారం - వర్జ్యం

25-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ ఉ.7.06
స్వాతి రా.7.09
వర్జ్యం : రా.1.27-3.15
దు.ఉ.10.00-10.48, 2)మ.2.50-3.38
శుభసమయం: ఉ.7.30-8.30, సా.6.45-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** విదేశములకు సంబంధించిన యత్నములకు ఇతరుల పరపతిని నమ్ము కోవడం కన్నా స్వయం కృషి చేయడం ఉత్తమము.

**వృషభం:** జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయంసాధిస్తారు.

**మిథునం:** కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ధనలాభం.

**సింహం:** నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు పరిష్కార మవుతాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** క్రీడారంగం యందు ఆసక్తిని చూపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాల కొనుగోలు చేస్తారు.

**మకరం:** మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**కుంభం:** పలుకుబడి ఉన్నవారితో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** దీర్ఘాలోచనల కన్న సమయ స్ఫూర్తితో వెనువెంటనే తీసుకునే నిర్ణయాల వల్ల లాభపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు

>> తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలకు ఉపరాష్ట్రపతి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తన పర్యటనలో భాగంగా ఆయన దుర్గగుడి చేరుకుని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి, ఆలయ పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ తదితరులు ఉపరాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేలా సదుపాయాలు కల్పించారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా రాధాకృష్ణన్ విజయవాడ కనదుర్గమ్మను దర్శించుకున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గానూ అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈసారి ఉపరాష్ట్రపతి తన భార్య సుమతి, కుటుంబ సభ్యులతో కలిసి జగన్మాత ఆలయానికి వచ్చి అన్నపూర్ణాదేవి అలంకరణలోని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు విశేష భోగ నివేదన అనంతరం ఉపరాష్ట్రపతి ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు

అమ్మవారి గర్భగుడిలోకి ప్రవేశించిన ఉపరాష్ట్రపతి గోడలపై అమ్మవారి అలంకరణ విశేషాలతో కూడిన ఫొటోలను, ధ్వజస్తంభాన్ని దర్శించుకుని నమస్కరించారు. అంతరాలయంలో మాతాన్నపూర్ణేశ్వరి ఎంతో సౌందర్యంగా భిక్షాందాహి అంటూ పరమేశ్వరుడు పాత్ర పట్టుకుని నిలుచున్న అలంకరణను ఉపరాష్ట్రపతి దంపతులు ఎంతో తన్మయత్వంతో తిలకించి పులకించారు. లలితాత్రిపురసుందరీదేవి నామాలు, ఖడ్గమాల అర్చనతో అమ్మలగన్న అమ్మకు పూజలు చేసిన పండితులు, ఉపరాష్ట్రపతి, ఇతర కుటుంబ సభ్యుల పేరిట అర్చన చేశారు. దుర్గాష్టకాన్ని ఉపరాష్ట్రపతి పఠించి, అమ్మ ఎదుట తన భక్తిని చాటుకున్నారు.

అనంతరం పండితులు వేద ఆశీర్వచనం పలికారు. మరింత ఉన్నత హోదా పొందాలని ఆకాంక్షించారు. విజయవాడ అమ్మవారి ఆలయ విశిష్టతగురించి పండితులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి ప్రసాదాన్ని పండితులు అందజేశారు. ఆలయం తరఫున అమ్మవారి చిత్రపటం, పట్టువస్త్రాలను కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనానాయక్ బహుకరించారు. అనంతరం ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పున్నమి ఘాట్ వద్ద నిర్వహించిన విజయవాడ ఉత్సవ్‌లోకూడా పాల్గొన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొనడం స్థానిక ప్రజలకు ఉత్సాహాన్ని కలిగించింది. ఆయన పర్యటనతో ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణ లభించింది.

**స్వాగతం పలికిన గవర్నర్, సిఎం**

విజయవాడ చేరుకునే ముందు గన్నవరం విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రెండ్రోజుల ఎపి పర్యటనలో భాగంగా ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విమానాశ్రయానికి చేరారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, పలువురు ఉన్నతాధికారులు, మంత్రులు, ఎంపీలు, కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి పోలీసులు గౌరవ వందనం చేశారు.ఉపరాష్ట్రపతి రోడ్డు మార్గంలో విజయవాడ చేరుకున్నారు. ఇంద్రకీలాద్రిపై శ్రీకనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం విజయవాడ ఉత్సవ్ 2025 కార్యక్రమం ముగించుకుని తిరుపతికి తిరుగు ప్రయాణమైన భారత ఉపరాష్ట్రపతి దంపతులు సీపీ రాధాకృష్ణన్ ఆర్ సుమతి లకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# తెలుగుభాష ఎంతో మధురం

>>వికసిత భారత్ అనేది ఒక కల కాదు, అది నిజం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తోందని అన్నారు. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య రంగాల్లో కూడా రాష్ట్రం విశేష పురోగతిని సాధిస్తోందని తెలిపారు. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా విజయవాడకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. కనకదుర్గ అమ్మ పేరులోనే అనుగ్రహం, ప్రేమ, అమృతం నిక్షిప్తమై ఉంది అని భావోద్వేగంగా తెలిపారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో మెరిసిపోతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముందడుగు వేస్తున్నారని.. సాంప్రదాయంతో సాంకేతికతను, సంస్కృతితో సృజనాత్మకతను, వారసత్వ సంపదతతో అభివృద్ధిని సమ్మిళితం చేసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో టూరిజం వేగంగా అభివృద్ధి చెందుతుందని, లోకల్ టూ గ్లోబల్ దిశగా అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఇటువంటి ఉత్సవాల నిర్వహణ ద్వారా ఎందరో హస్తకళాకారులు రూపొందించిన ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ లభిస్తుందన్నారు. ఎంతో మంది కళాకారులకు ఉత్సవాలు ఉపాధిని కల్పిస్తున్నాయని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలియజేశారు..

## మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

>> ఇచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందని ఆయన తెలిపారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందన్నారు. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుందని హామీ ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

## రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక

>> తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. అలాగే కేబినెట్ బీహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్‌తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది.

రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోడీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

>> ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు మృతిచెందగా... మరో సభ్యురాలు లొంగిపోయారు. పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విభేధాలతో సతమతమవుతున్న క్రమంలో మావోయిస్టు పార్టీకు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా దంతెవాడ జిల్లాలో 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ లొంగుబాటు వివరాలను బస్తర్ రేంజ్ ఐజి పి.సుందర్‌రాజ్ వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన లోన్‌వర్రాట్టు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్న 71 మంది లొంగిపోయారని, వీరిలో 21 మంద మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస విధానం ప్రకారం తక్షణ సహాయంగా రూ.50వేల నగదును అందజేస్తామని, నైపుణ్య, అభివృద్ధి శిక్షణ, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి అవకాశాలు వంటివి వీరికి లభిస్తాయని అన్నారు. నేటి వరకు ఈ కార్యక్రమం ద్వారా (లోన్‌వర్రాట్టు) ప్రచారం ద్వారా 1113మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 297 మందిపై రివార్డు కలిగి ఉన్నారని, దంతెవాడ జిల్లాలోనే గత 19 నెలల్లో 461 మంది నక్సలైట్లు లొంగిపోగా వీరిలో 129 మంది రివార్డు కలిగి ఉన్నారని అన్నారు. హింస, ఉగ్రవాదం వలన సాధించేది ఏమీ లేదని, అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మావోలందరూ తమ కుటుంబాలు, మరియు సమాజం కోసం హింసా మార్గాన్ని విడిచి శాంతి, అభివృద్ధి వైపు పయనించాలని అన్నారు. ఈ సమావేశంలో దంతెవాడ రేంజ్ డిఐజి కమలోచన్ కశ్యప్, సిఆర్‌పిఎఫ్ డిఐజి (ఆపరేషన్స్) రాకేష్‌చౌదరి, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్, సీఆర్పీఎఫ్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

खाद्य प्रसंस्करण उद्योग मंत्रालय
भारत सरकार

# భారతీయ ఆహార ఆర్థిక వ్యవస్థకు
## ఒక స్వాగత సింహ ద్వారం



4వ ఎడిషన్

**WORLD FOOD INDIA 2025** 25th to 28th September
प्रसंस्करण से समृद्धि

ప్రారంభోత్సవం

# శ్రీ నరేంద్ర మోదీ
భారత ప్రధానిచే

**25 సెప్టెంబర్, 2025 | 18.00 గం.లు ఆపై | భారత మండపం, న్యూఢిల్లీ**

## వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 ముఖ్యాంశాలు

**ప్రపంచంతో సారూప్యం, అపరిమిత అవకాశాలు**
1800+ ప్రదర్శకులు, 500+ అంతర్జాతీయ కొనుగోలుదారులు, 100+ దేశాలు.

**జీవ-పర్యావరణ సంరక్షణకు పురోగతి**
ప్రపంచ ఆహార నిబంధనల శిఖరాగ్ర సమావేశం 2025 మరియు ఇండియా అంతర్జాతీయ సముద్ర ఆహారోత్పత్తుల ప్రదర్శన, CEO రౌండ్ టేబుల్స్ స్టార్ట్-అప్ షోకేస్‌లు మరియు విషయ సంబంధిత సదస్సులు.

**సుమధురిమలు, భవిష్య సంభావాలు మరియు భాగస్వామ్యాలు**
లైవ్ ఫుడ్ జోన్స్, వినూత్న ఉత్సవ కేంద్రాలు మరియు క్రమ-విక్రయ సమావేశాలు.

**ప్రపంచం నుండి భారత్‌కు, ఒకే పైకప్పు నీడలో**
20+ దేశాల శిబిరాలు & 25+ రాష్ట్రాలు పాల్గొనటం.

## గత 11 సంవత్సరాలలో లక్ష్య సాధనలు

**విలువల చోదకత్వం, పురోగతి సాధికారిత**
ఫుడ్ ప్రాసెస్సింగ్ పరిశ్రమల నుండి గ్రాస్ వేల్యూయాడెడ్ (GVA) 2014-15లోని రూ.1.34 లక్షల కోట్ల నుండి 2023-24లో 2.24 లక్షల కోట్లకు పెరుగుదల.

**విశ్వ విశ్వాస, ఇండియా యొక్క అవకాశం**
ఇండియాలోని ఫుడ్ ప్రాసెస్సింగ్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 2014-15 మరియు 2024-25 మధ్యలో రూ.53 వేల కోట్లు పై బడింది.

**ప్రపంచ వేదికపై భారతీయ ఉత్పత్తుల చేరవేత**
ఇండియా నుండి ప్రోసెస్ట్ అయిన ఆహార ఎగుమతులు 2014-15లోని రూ.33 వేల కోట్లు నుండి 2024-25లో సుమారు రూ.86 వేల కోట్లుకు రెట్టింపు అయ్యాయి.

**ఒక దశాబ్ద కాలం యొక్క దృఢమైన, స్వయం పోషక పెరుగుదల**
ఈ రంగం అత్యంత ప్రశంసనీయ పెరుగుదల సాధించి మరియు 2023-24 ముగింపుగా గత తొమ్మిది సంవత్సరాలు పైగా 6.55% వార్షిక సగటు పెరుగుదల రేట్‌ను దాటింది.

DD న్యూస్‌పై ప్రత్యక్ష ప్రసారం

www.worldfoodindia.gov.in @worldfoodindia

WFI 2025 వీక్షించటానికి స్కాన్ చేయండి

వార్త


పుస్తకాలు మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో.

న-ఆస్కార్ వైల్డ్

# పనిగంటలు ఎన్ని?


దేశ కాల మాన పరిస్థితులను బట్టి శ్రామికశక్తి, ఉత్పాదకతల బేరీజులో మానవ వనరుల విని యోగానికి విలువకట్టే దిశగా ప్రభుత్వాలు ఆలో చిస్తున్నాయి. ఇప్పటికే కంప్యూటర్ సంస్థల్లో పని గంటల విషయమై చర్చ బయలుదేరింది. చికాగో నగ రంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన కార్మిక శ్రామిక వర్గం 8 గంటల పనికాలాన్ని సాధించుకోవడానికి ఎన్నో ఆపసోపాలు పడింది. కార్మికులు పని యంత్రాలు గా నిరంతరం పనిచేసే ప్రదేశాలకే అంకితమైపోవాలన్న భావన నుండి బయటపడి ఎన్నో వెసులుబాట్లు సాధించు కున్నాయన్న తరుణంలో పని గంటల పెంపు ఆలోచన సమయోచితం కాదేమో!కార్మికుల ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన రెండింటికీ ఒకదానికొకటి ముడిపడి ఉన్న తరు ణంలో కొత్త నిర్ణయాలు వారిని ఏవిధంగా ఇబ్బంది పెడతాయో కాలక్రమేణా తెలిసి రాగలవు. కొన్ని నెలల క్రితం వారానికి 90 పనిగంటలు అవసరమంటూ ఎల్ అండ్‌టి చైర్మన్ ఎన్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యల నంతరం ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందన వచ్చింది. ఆ పిమ్మటే పని గంటల విషయమై ముందడుగులు పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో దుకాణాలు, ఫ్యాక్టరీలు ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగాల పనివేళలకు సం బంధించి ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు ప్రతిపాదించి బిల్లు చేసింది. రోజువారీ పని గంటలను పెంచింది. మహిళలకు రాత్రిపూట పనిని నిర్దేశించింది. వారికి రాత్రి షిఫ్టులను అనుమతిస్తూ ఎపి దుకాణాల సంస్థల సవరణ బిల్లు-2025, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లులను శాసనసభ ఆమోదించింది కూడా. కొత్త నిబంధనల ప్రకారం దుకా ణాలు, ఇతరసంస్థలో రోజువారీ పనిగంటలను 8గంటల నుంచి 10 గంటలకు, ఫ్యాక్టరీల్లో 9 గంటల నుంచి 10 గంటలకు పని సమయాన్ని పెంచారు. కాగా వారానికి మొత్తం పని గంటల పరిమితిని యధాతథంగా 48 గంటలకే పరిమితం చేశారు. దాంతో గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్ టైమ్ పరిమితిని తాజా 144 గంటలకు మార్చారు. కొత్త సవరణలో భాగంగా మహిళలు రాత్రిపూట షిఫ్టులపైఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమకు సమ్మ తమైతే రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు షిఫ్ట్ టైమింగ్స్‌ను ఎంచుకోవచ్చు. ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగాలకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విరామంలో కలుపు కొని ఆ పని వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్నచిన్న వ్యాపార సము దాయాలకు కొన్ని నిబంధనల్లో మినహాయింపులున్నాయి. ఇన్ని సడలింపులు, మినహాయింపులు కల్పించే ప్రభుత్వా లు మహిళల విషయంలో పూర్తి భద్రతతోపాటు ఇంటి నుంచి కార్యాలయానికి, కార్యాలయం నుంచి ఇంటికిచేర్చే విషయంలో సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకే ఇస్తూ చట్టం చేసింది. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాల విషయంలో నిర్దిష్ట ప్రమాణాలు, జాగ్రత్తలు పాటించాలని లేకుంటే తీవ్రస్థాయిలో క్రమశిక్షణ చర్యలు పాటించాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఇంతవరకు ఎన్నో ఫ్యాక్టరీల్లో జరిగిన అనేకానేక ప్రమాదాల విషయం లో కనీసం భద్రత ప్రమాణాలు పాటించే విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించి ప్రజల నుంచి విమర్శల నెదుర్కొన్నాయి. రాత్రి షిఫ్టుల్లో పనిచేసే మహిళా సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు ఆఫీసు నుంచి ఇంటికి చేరే సమయంలో అగచాట్లకు గురైన సందర్భాలు నమోదై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీలు, తదితర సంస్థల నుంచి ఇంటికి వెళ్లే మహిళా ఉద్యోగుల భద్రతపై ప్రభుత్వ అజమాయిషీ కూడా ఉండాలి. పనిగంటలు పెరిగితే ఉత్పాదకత పెరుగు తుందన్న ఆలోచన సరికాదనే అభిప్రాయాలు వెల్లువెత్తు తున్నాయి. వారంలో మరో రోజుకి కాస్త ఉపశమనం లభిస్తే లభించవచ్చుగాక, కానీ ఒకేసారి నిరంతరాయంగా పదిగంటల పని అనగానే శారీరక బడలికతో అనారోగ్యం పాలయ్యే పరిస్థితి తలెత్తుతుంది. కార్మిక చట్టాలలో వికాస నినాదంతో తెచ్చిన ఇలాంటి మార్పులు శ్రామిక కార్మికులకు ఏవిధంగా అనువుగా ఉంటుయన్నది ప్రస్తుతా నికి మిలియన్ డాలర్ల ప్రశ్నే. అనుభవ పూర్వకంగా ఎలాంటి సమస్యలు, తలెత్తుతాయనే విశ్లేషణలో, అవి మేధో సమస్యలు కానీ, శారీరక ఆరోగ్య సమస్యలుకానీ ముందు ముందు కానీ తెలియదు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లోనే కాక బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ పని గంటల పెంపుసమయం కొనసాగుతూనే ఉంది. వారానికి 48గంటల పని సూచిస్తూనే రోజుకి 8గంటల పనిని 10 గంటలకు పెంచడం కార్మికలోకం ఏమంత సంతృప్తిగా లేదు. ఇలాంటి ప్రతిపాదనలు ఇప్పటికిప్పుడు పుట్టినవి కాకపోయినా శ్రామికలోకానికి ఏమాత్రం ఇబ్బంది కలిగిం చని రీతిలో ఉండడం అవసరం. పనిగంటలు పెరిగితేనే దేశాభివృద్ధి చెందుతున్న వాదన సంగతి ఏమోకానీ కార్మి కలోకం ఆగ్రహించింది. పనిదినాలు, సెలవులు, కార్మిక చట్టాలపై విస్తృత స్థాయిలో చర్చసాగాలి. హేతుబద్ధమైన కొత్త భాష్యాలు, వాటికనుగుణంగా ఆచరణయోగ్యమైన పనితీరు కనబరచే శ్రామికవర్గాన్ని తయారు చేసుకోవడం ప్రభుత్వ నిర్ణయాల మీదఆధారపడి ఉంది. కార్పొరేట్ రం గంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ల పనిగంటలు, పనితీరుపైకూడా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. కోవిడ్ తర్వాత మానవ వనరుల పనితీరు, ఆలోచనల్లో ఎంతో విభిన్నమైన వ్యత్యా సం కనబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక చట్టాలు శ్రామిక వర్గాలకు అనువుగా తీర్చిదిద్దడం అవసరం.

తోటి వారికి మీ వల్ల సాధ్యమైనంత హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్లు చూసుకోవడమే సరైన ప్రవర్తన.



హెచ్. లాంగ్‌ఫెలో

ఆలోచించినదంతా మాట్లాడకు. ఆలోచనలు మాత్రమే నీవి. అవి బయటకు వెళితే మాత్రం నీవి కావు.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### జీఎస్టీ తగ్గింపు రాష్ట్రానికి లాభమా? నష్టమా?

జీఎస్టీ రేట్లుతగ్గితే వినియోగదారులకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. వస్తువులు, సేవలు తక్కువ ధరలకు దొరకడం వల్ల వినియోగం పెరిగి వ్యాపారానికి ఊతం లభిస్తుంది. దీర్ఘకాలంలో ఇది రాష్ట్రానికి పరోక్ష లాభాలను అందించ గలదు. అయితే తక్షణ ఫలితాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ వంటి అభివృద్ధి దశలో ఉన్న రాష్ట్రానికి ఈ పరిస్థితి ఆర్థిక భారంగా మారవచ్చు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవలపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. ఇలాంటి సందర్భంలో అసలు ప్రశ్న ఏమిటంటే ఈ నష్టాన్ని ఎవరు భరించాలి? జీఎస్టీ ఒక జాతీయ పన్ను విధానం కావడంతో కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయాల్సిన బాధ్యత వహించాలి. ఇందుకోసం జీఎస్టీ పరిహార నిధి ఇప్పటికే ఏర్పాటు చేసినా, రాష్ట్రాలకు సమయానికి ఆ నిధి అందకపోవడం సమస్యగా మారుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### అహంకారం అంతరాలు చూస్తుంది

అహంకారం తలకెక్కితే అంతరాలు కనబడవు ఇందులో ఆరోగ్యకరమైన ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, తనను తాను గౌరవించుకునే భావన కూడా అహంకారం ఒక రూపమై వ్యక్తిగత లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుంది. కాని కొందరు తమ గుర్తింపు, విజయాలు లేదా సామర్థ్యా ల గురించి ఉన్నతమైన భావన కలిగి ఉండి దర్పంతో ఇతరుల పట్ల ధిక్కారంతో కూడిన ప్రవర్తన, వారిని తక్కు వగా చూసే స్వభావం. ఆత్మవిశ్వాసంతో పాటు మితిమీరి న ధైర్యం లేదా ముందుచూపు లేకుండా ప్రవర్తించడం, ఇది మొరటుగా లేదా అసంబద్ధంగా కనిపిస్తుంది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### అభివృద్ధి అంటే ఏమిటి?

అభివృద్ధి ఎలా ఉండాలి, అసలు అభివృద్ధి అంటే ఏమిటి అని ఆలోచనలు చర్చలు ప్రతి రోజు నడుస్తుంటాయి. అయితే ఒక భౌగోళిక ప్రాంతంలో ఉన్న సహజ వనరుల ను విధ్వంసం చేసి తద్వారా సృష్టించబడిన ఆస్తి ఆ ప్రాంత పౌరులకు ఏ విధంగా ఉపయోగపడకపోతే ఎం లాభం? ఉత్తరాఖండ్‌లోనదులపైనఎలివేటెడ్ హైవేలు తెలం

- భారత అవినాష్, జనగామ

### ప్రపంచ శాంతికి దోహదం చేయగలరా?

పాలస్తీనా ప్రభుత్వాన్ని బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, పోర్చు గీసు దేశాలు గుర్తించాయి. అలాగే ఫ్రాన్స్ తదితర దేశాలు కూడా అదే బాటలో తమ సమ్మతిని తెలియచేసాయని వార్త. ఏటాజరిగే ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీకి దాదాపు 140 దేశాధినేతలు అమెరికాలోని న్యూయార్క్ నగరానికి నిర్దేశించిన తేదికి చేరుకోనున్నారు. ఈ సమావేశ ముఖ్యోద్దేశం ఇజ్రాయెల్ పాలస్తీనాల మధ్యసయోధ్య కుదర్చడమేనని ఫ్రాన్స్ దేశాధ్యక్షు డు గట్టిగా విశ్వసిస్తున్నాడు. ప్రపంచంలోని సగం దేశాలు ఈ ఎజెండాను సమర్థించడం మిక్కిలి హర్షింపదగ్గదే. ఇజ్రాయిల్ అధ్యక్షుడు నేతన్యాహుఆయన అమెరికా మిత్రుడు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలస్తీనాలోని గాజా సీటిని, ప్రజలను, ఆస్తు లను ఏమన్నా ఇంకా మిగిలి ఉంటే వాటిని కాపాడే ప్రయత్నం చేయాలి. ఇప్పటికే తానుఏడుయుద్ధాలను ఆపానని తనంతతానే ఘనంగా చెప్పుకుంటూ నోబల్ శాంతి బహుమతికి అర్రులు చా స్తున్న శ్వేతసౌధాధిపతి ప్రపంచశాంతికి దోహదం చేయగలరా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అధికరేట్లకు అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి వెంకన్న దర్శనం కోసం ప్రతినిత్యం వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారు. కనీసం 70,80 వేలమంది వస్తుం టారు. పైన వెంకన్న నిలువు దోపిడీచేస్తే, కింద బస్టాండు షాపు లవారు ప్రతి వస్తువుమీద అసలు రేట్లకంటే ఎక్కువ ధరకు అమ్ముతు ప్రయాణికులు జేబులు ఖాళీచేస్తున్నారు. పర్యవేక్షణ లేదు. అందరూ ఫిర్యాదుచేయలేరు కదా! దాదాపు అన్నీ బస్టాం డులలో పరిస్థితి ఇలాగే ఉంటుంది. వాటర్ బాటిల్ మీద కనీ సం ఐదురూపాయలు ఎక్కువతీసుకుంటారు. కూల్డ్రింకుల మీద పదిరూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఆర్టీసి యజమా న్యంవారు ఈదోపిడిపైన దృష్టిపెట్టి తగుచర్యలు తీసుకోవాలి.

-నార్నెవెంకటసుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశం జిల్లా

### ఉపయోగం లేని గురుకుల వాషింగ్ మిషన్‌లు?

తెలంగాణ రాష్ట్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థ లలో లక్షలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన వాషింగ్ మిషన్‌లు నిరుపయోగంగా ఉండడం వలన ప్రభుత్వ ధనం వృధా అవు తుంది. అట్టిమిషన్ గదులలో చూడడానికి మాత్రమే ఉపయోగ పడుతుంది. అధికారులు ఆయా గురుకులంలో ఉన్న వాషింగ్ మిషన్ ఉపయోగంలోకి తెచ్చే విధంగా క్రీడల ఉపాధ్యాయిని పర్యవేక్షణలో వాషింగ్ మిషన్ ఉపయోగంలోకి తేవాలి.

- రాపాక రవీందర్, జనగాం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎత్తుకు పైఎత్తులతో నేతల ఎదురీత

**ఎన్డీయే, మహా గట్‌బంధన్ల మధ్యపోటీ నువ్వానేనా అన్నట్లున్నది.ఓట్ల తేడా ఒక్క శాతం గనుక ఇంకా నెలరోజులు పైగా వ్యవధి ఉన్నందున ,ప్రధాని మోడీ, నితీష్, రాహుల్, తేజస్విలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవి. వాగ్దాటిలో, ఎన్నికల మంత్ర, తంత్రాలలో ప్రధాని మోడీ మేటి గనుక, తన ప్రచార ధాటితో, మరిన్ని ఎన్నికల వాగ్దానాలతో ఎన్డీయేను ఆయన మళ్లీ విజయ పంథాన నడిపిస్తారని అధికార కూటమి అభిమా నులు విశ్వసిస్తున్నారు ఎన్నికల సర్వేక్షకుడు ప్రశాంత్ కిషోర్ కొత్తగా ప్రారంభించినరంభించిన జన సురాజ్ పార్టీ గెలిచేంత ప్రభావం చూపలేకపోయినా ఏమేరకు, ఎంత శాతం ఎన్డీయే ఓట్లు చీలుస్తుందనేది వేచి చూడాల్సిందే. తేజస్విపై యువత మొగ్గు ఉన్నా మరికొన్ని ఇతర సామాజిక వర్గాలను కూడగట్టడం, భాగస్వామ్య పక్షాల మధ్య సజావుగా సీట్ల సర్దుబాటు పైనే, గట్బంధన్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

యుపి తర్వాత 13.1కోట్ల జనాభాతో రెండో పెద్ద హిందీ రాష్ట్రంబీహార్ 18వ శాసనసభకు త్వరలో జరుగనున్న ఎన్నికలలో గెలవడానికి మోడీ, నితీష్ కుమార్‌ల నేతృత్వంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి, కాంగ్రెస్ అధినేత రాహుల్, మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ రెండో కుమారుడు ఆర్జెడి అధిపతి తేజస్వి యాదవ్‌ల నాయకత్వంలోని ప్రతిపక్ష కూటమి మహాగట్ బంధన్ నువ్వా..నేనా అనేరీతిలో తలపడుతున్నాయి. సామాజిక న్యాయం, కులఅస్తిత్వాల ప్రభావం అధికంగా ఉన్న బీహార్, తమిళనాడుల పరిస్థితిని గమనంలోకి తీసుకుని ఇన్నాళ్లు వ్యతిరేకిస్తూ వచ్చిన కులగణనకు ప్రధాని మోడీ ఆమోదం తెలపడం అధికార కూటమికి అనుకూలం కాగలదని భావిస్తున్నారు. సుపరిపాలనాదక్షుడిగా పేరు గాంచిన సోషలిస్టు నితీష్ కుమార్ 2సార్లు కూటములు మార్చినా, 10 నెలల పాటు మహా దళిత నేత జితన్ రామ్ మాంజికి సీఎం పదవి అప్పగించడం పోను గత20 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా కొనసాగుతూనే వున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే 6సార్లు బీహార్లో పర్యటించి నితీష్‌తో కలసి ఎన్నోఅభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రకటించి, కొన్నిప్రారంభించి బీహారీలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కాగా ఎన్నికల సంఘం అధికార కూటమికి లబ్ధి కలిగేలా ఓటర్ల జాబితా నుండిఅర్హులైన లక్షలాదిమందిని తొలగిస్తూ ఉందని ఆరోపిస్తూ తేజస్వి యాదవ్‌తో కలిసి రాహుల్ జరిపిన ఓటు చోరీ వ్యతిరేక యాత్రకు ప్రజలు తండోపతండాలుగా హాజరుకావడం విశేషం. అయితే కాంగ్రెస్ అక్రమ వలసదార్లను దేశంలో తిష్టవేసి మన వనరులు కబళించేలా ప్రోత్సహిస్తోందని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ధ్వజమెత్తుతుండగాగత11 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా అసమర్థ బిజెపి సర్కార్ అక్రమ వలసలు నిరోధించలేకపోయిందని కాంగ్రెస్, ఆర్జెడీ ఎదురు దాడిచేస్తున్నాయి. మహాగట్బంధన్ గెలిస్తే మళ్లీ లాలూ కాలం నాటి ఆటవిక పాలన వస్తుందని అధికార కూటమి హెచ్చరిస్తుండగా రెండింజన్‌ల పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, నిరుద్యోగం పెరిగి బిహారీల వలసలు, ద్రవ్యోల్బణంతో ధరలుపెరిగి శాంతిభద్రతలు క్షీణించి మహిళలు భీతిల్లున్నారని ప్రతిపక్ష కూటమి ఆరోపి స్తోంది. 2020 శాసనసభ ఎన్నికలు కూడా 2 కూటముల మధ్య హోరాహోరీగా జరిగి చెరి 37శాతం ఓట్లు సాధించా యి. మజ్లీస్ పార్టీ పోటీకి దిగి ఉత్తరబీహార్లో 5సీట్లు గెలవ డంతో మైనారిటీ ఓట్లు తగ్గి గట్బంధన్ అధికారానికి దూరం కావలసి వచ్చింది. రెండు కూటముల మధ్యఓట్ల తేడా11వేలే. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆర్జేడీ 144 స్థానాలకు పోటీ చేసి 75 స్థానాలు గెలవగా, బిజెపి 101 స్థానాలకు పోటీ చేసి74 సీట్లు గెలిచి రెండో పెద్దపార్టీగా నిలిచింది. కాంగ్రెస్ 70 సీట్లకు పోటీ చేసి కేవలం 19స్థానాలే గెలిచినందున ఈసారి 50 స్థానాలకే పరిమితం చేసికూటమిలో కొత్తగా చేరిన ముకేశ్ సహనీ నాయకత్వంలోని నిషదుల వికాస్ సీల్ ఇన్సాఫ్(విఐపి) పార్టీకి కనీసం డజన్ స్థానాలు కేటాయించాలని తేజస్వి యాదవ్ తలపోస్తున్నారు. గత ఎన్నికలలో 19 స్థానాలకు పోటీచేసిన మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ 12 స్థానాలు గెలవగా 6 స్థానాలకే పోటీ చేసిన సీపిఐ 4స్థానాలకు పోటీ చేసిన సిపిఎం చెరి 2 సీట్లు గెలిచాయి. 2020లో కూడా నితీష్ ప్రాభవాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రం పన్ని చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపిని ఎగదోసి 137 స్థానాలకు అదీ జేడీయు పోటీ చేస్తున్న చోట్ల పోటీ పెట్టడంతో జేడీయు




43 స్థానాల్లో మాత్రమే గెలిచినా బిజెపికి తగిన సారథి లేక మళ్లీ నితీశ్‌కే పట్టంకట్టక తప్పలేదు. ఈసారి కూడా అదే పన్నాగంలో భాగంగానే కమలనాథులు నితీష్ పేరుని ఎన్డీయే సీఎం అభ్యర్థిగా ప్రకటించడం లేదనే ఆరోపణలున్నాయి. అయితే నితీశ్ తప్ప మరొకరు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఝా స్పష్టం చేశారు. కమలనాథులు నోరుమెదపడం లేదు. అందుకే చిరాగ్ పాశ్వాన్ మొత్తం243 స్థానాలకు పోటీ చేస్తామని ప్రకటనలు ఇస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్డీయే 30సీట్లు గెలిచింది. పాశ్వాన్ ఎల్జేపి5 ,బిజెపి 12, జేడీయూ 12, మాంజీ హిందుస్తాన్ అవామీ ఒక్క ఎంపీ స్థానాలు గెలిచాయి. గత గట్‌బంధన్ 9ఎంపీ స్థానాలు గెలవగా అందులో ఆర్జేడి 4, సిపిఎంఎల్ 2కాంగ్రెస్ 3స్థానాలు దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్‌గా పప్పుయాదవ్ గెలిచారు. బీహార్‌సామాజిక స్వరూపాన్ని పరిశీలిస్తే దాదాపు20శాతం దళితులుకాగా వారిలో పాస్వాన్లు 5శాతం, ముసాహర్‌లు 3శాతం, ఇతర దళిత కులాలవారు 10శాతం, 1.8శాతం ఎస్టీలు ఉన్నారు. 15.5శాతం ఉన్న అగ్రవర్ణాలు ప్రధానంగా బిజెపికి స్థానిక నాయకత్వాలు బలంగా ఉన్న చోట్ల కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. బ్రాహ్మణులు 3శాతం, భూమిహారులు2.8 శాతం కాయస్థులు0.6 శాతం ఉన్నారు. వీరిలో అత్యధికులు మోడీ నితీశ్ మద్దతుదారులు. 27శాతం బిసిలలో యాదవులు 14శాతం కాగా ముస్లింలు17 శాతం ఉన్నారు. వీరు ప్రధానంగా ఆర్జేడి, కాంగ్రెస్ మద్దతుదారులు. దాదాపు3శాతం ఉన్న కూర్మిలు, 4శాతం ఉన్న కుస్వాహాలు బీహార్ ఉత్తర ప్రాంతంలో ఎన్డీఏకు, దక్షిణప్రాంతంలో మహాగట్ బంధన్ కు ఓటేయవచ్చని అంచనా. 7శాతం ఉన్న తెలి, కాను, బిసి బనియాలు ఎక్కువగా ఎన్డీఏ వైపు మొగ్గు చూపవచ్చు మైనారిటీలు ఎక్కువగాఉండే సీమంచల్ ప్రాంతంలో మజ్లీస్ పోటీచేస్తే గట్బంధన్ ఓట్లు చీలి ఎన్‌డియేకు లాభించవచ్చు. నితీష్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2006 నుండి పంచాయతీలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, బేటీ బచావ్..బేటీ పడావ్ కార్యక్రమం కింద 9వ తరగతి నుండి డిగ్రీవరకు రూ.94,100 ఒక్కోబాలిక ఖాతాల్లో జమచేస్తూ వచ్చారు. బాలికలకు 9వ తరగతి నుండి ఉచితసైకిళ్లు, ఆర్థిక సాయం అందిస్తూ మహిళల అక్షరాస్యత 20శాతం పెరిగేలా చేశారని మన్ననలు పొందారు. 2006లోనే నితీష్ ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలలో50శాతం రిజర్వేషన్లు కల్పించింది. 2005లో గెలిచాక గృహహింస చట్టాలు కఠినతరం చేయడంతో అవి తగ్గి మహిళలకు ఎంతో ఊరట నిచ్చాయి. మహిళలు సొంతవ్యాపారాలు చేసుకోవడానికి ఒక్కోమహిళకు రూ.10వేలు ఆర్థికసాయం పంపిణీచేస్తూ వారి ఇళ్లలోదసరా పండుగ సంబరాలు నింపుతున్నారు. అయినా బిహార్ అసెంబ్లీకి కేవలం 26మంది, అంటే 10శాతం మహిళలు మాత్రమే ఎన్నికయ్యారు. బీహార్ జనాభాలో సగం మంది 25ఏళ్ల యువత. జనాభా అధికంగా ఉండటంతో ఉద్యోగ ఉపాధి కోసం బయటిప్రాంతాలకు వలస వెళుతున్నందున ఓటింగ్‌లో మహిళలే అధికంగా పాల్గొంటున్నారు. ప్రతివెయ్యిమంది పురుషులకు 918 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. రాహుల్, తేజస్విల ఓట్ల చోరీ జరిగిందనే ప్రచారం సంచలనం కలిగించింది. అందులో ఎంత మాత్రంనిజంలేదని కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ ఖండిస్తున్నా అనుమానాలు తొలగిపోలేదు. ఇప్పటివర కు98శాతం పైగా అంటే 7,89,68,844 రిజిస్టర్డ్ ఓటర్ల తనిఖీ, డిజిట లై జేషన్ పూర్తయిందని, 20లక్షల మంది ఓటర్లు మరణించారని, 28 లక్షల మంది శాశ్వతంగా వలస వెళ్లారని, 4.7 లక్షలమంది 2చోట్ల ఓటర్లుగా నమో దయ్యారని, మొత్తం ఓటర్లు 7.9 కోట్లు కాగా వారిలో 4.5 శాతం వారి నివాసాలలో లేరని యెన్నికల సంఘం ధృవీకరించింది. ఎన్డీయే, మహా గట్ బంధన్ల మధ్యపోటీ నువ్వానేనా అన్నట్లున్నది. ఓట్ల తేడా ఒక్క శాతం గనుక ఇంకా నెలరోజులు పైగా వ్యవధి ఉన్నందున ,ప్రధాని మోడీ, నితీష్, రాహుల్, తేజస్విలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మక మైనవి. వాగ్దాటిలో, ఎన్నికల మంత్ర, తంత్రాలలో ప్రధాని మోడీ మేటి గనుక, తన ప్రచార ధాటితో, మరిన్ని ఎన్నికల వాగ్దానాలతో ఎన్డీయేను ఆయన మళ్లీ విజయ పంథాన నడిపిస్తారని అధికార కూటమి అభిమానులు విశ్వసిస్తున్నారు ఎన్నికల సర్వేక్షకుడు ప్రశాంత్ కిషోర్ కొత్తగా ప్రారంభించినరంభించిన జన సురాజ్ పార్టీ గెలిచేంత ప్రభావం చూపలేకపోయినా ఏమేరకు, ఎంత శాతం ఎన్డీయే ఓట్లు చీలుస్తుందనేది వేచి చూడాల్సిందే. తేజస్విపై యువత మొగ్గు ఉన్నా మరికొన్ని ఇతర సామాజిక వర్గాలను కూడగట్టడం, భాగస్వామ్య పక్షాల మధ్య సజావుగా సీట్ల సర్దుబాటు పైనే, గట్బంధన్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి. ప్రధాని మోడీకి ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకమే గనుక ఆయన విజయసాధనకు గట్టి ప్రయత్నాలే చేస్తారు. అక్టోబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్

# వైద్యుల, రోగులకు వారధులు ఫార్మసిస్టులే

రామ కిష్టయ్య సంగన భట్ల

ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతిఒక్కరూ నానాపాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా, వెంటనే మందులు తీసుకుంటున్నారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగుపరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స, ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. అందువల్ల, ఫార్మసిస్ట్‌ప్రాముఖ్యత, పాత్ర గురించి అవగాహ న పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్టులు మానవాళి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో, వైద్య ప్రపంచంలో ఫార్మాసి స్టుల పాత్రఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యం గా ఉంది. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడతాడు. రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి మందులు వాడే పద్ధతిని, ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన, సమర్థవంతమైన మం దులు అందించేందుకు అనుక్షణం ఫార్మాసిస్టులు కృషిసల్పు తారు. ఔషధాల వాడకాన్ని మెరుగుపరచి, రోగుల భద్రత ను నిర్ధారించే, పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్‌లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మాసిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం, నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగి స్తారు. ఏ ఒక్క రోగికి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచు కుని, పనిచేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అను కుంటారు. కానీ జ్ఞానం, అనుభవపరంగా వారు డాక్టర్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉం టుంది. ప్రధానంగా వైద్యులవద్దకు వెళ్లలేని, వైద్యం చేయిం చుకోలేని నిరుపేదలకు, ఔషధాలను అందించడంలోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకో వాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవ యవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఔషధ లోపం, వాటిని నివారించడంలో ఫార్మాసిస్టుల వల్ల కలిగే పరిణా మాలను చూసిన ఈరోజును ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటి కల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీఅండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో గుర్తించింది. కానీ అంతకుముందే 1912 సంవత్సరంలోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపుకోవ డానికి ఎంపిక చేయబడింది. అప్పటి నుండి ఫార్మాస్యూటి కల్ ఫెడరేషన్ ప్రారంభించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మా స్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్యకరమైన జీవనానికి సలహాఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగుపరచడం, సురక్షితమైన, సమర్థవంతమైన మందులు, వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడంద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచ

# దేశీయ బ్యాంకులపై విదేశీ పెత్తనమా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశంలో మిలిటరీ పోలీస్ వ్యవస్థలు తప్ప అన్నిరంగాలలో విద్యా వైద్య పారిశ్రామిక సేవల తదితర రంగాలు ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తున్నాయి. ఇప్పుడు బ్యాంకులపై విదేశీ పెట్టుబడి సంస్థల పెత్తనం ఉండే విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతీయ బ్యాంకుల యాజమాన్యంలో ప్రవాసులకు వాటా ఉండవచ్చు. అయితే ఆ వాటా 15శాతానికి మించకుండా ఉండాలని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిమితి విధించింది. అయితే ఆ పరిమితిని అప్పుడప్పుడు ఉల్లంఘిస్తున్నారు. దీనివలన మరలా మన బ్యాంకులు పెట్టుబడిదారుల చేతుల్లోకిపోయే ప్రమాదం ఉన్నది. ఒకప్పుడు బ్యాంకులంటే పెట్టుబడిదారులవే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండు దశాబ్దాలు గడిచినంక కొన్ని బ్యాంకులను జాతీయంచేసి ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా బ్యాంకులను నియంత్రించారు. 1980లో మరల ఆరు బ్యాంకులను ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చారు. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో రుణ సదుపాయాలు బ్యాంకుల నుంచి అంతంత మాత్రంగానే ఉండేవి. 1975లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించి ముఖ్యంగా సన్న చిన్నకారు రైతులకు గ్రామీణ చేతివృత్తుల వారికి రైతు కూలీలకు మాత్రమే ఈ గ్రామీణబ్యాంకులో రుణాలు అందించాలని నిర్దేశించిగ్రామీణ అభివృద్ధికి తోడ్పడినాయి. ఇలా భారత ప్రభుత్వంబ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించి ప్రజల ముంగిటతెచ్చారు. ఆనాడు గ్రామీణ బ్యాంకులలో ప్రజలందరూ ఎంతోకొంత రుణ సదుపాయం పొందారనడంలో సందేహంలేదు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్నంతకాలం 1990 దశకానికి ముందు కాలంలో భారతీయ ఆర్థికరంగంలో చేపట్టిన పురోగమి చర్యలు అన్నిటిని నేడు గణనీయంగా నయా ఉదారవాదం వలన తిరుగుముఖం పట్టింది. ఉదాహరణకు ప్రధానంగా రుణాలకు సంబంధించి పాటించవలసిన ప్రమాణాలు అసలు ప్రాధాన్యతలు ఏమిటన్న నిర్వచనాన్ని మార్చివేశారు. అంతకుముందు రైతులు చిన్న ఉత్పత్తిదారులు చిన్న వ్యాపారులు బలహీన వర్గాల వారు ప్రధాన రంగంగా పరిగణించబడ్డాయి. ఇప్పుడు అటువంటి దిగువ తరగతుల ప్రజలకు బ్యాంకు రుణాలు



లభించడం దాదాపు అసాధ్యమయ్యే విధంగా విధానాలను మార్చివేశారు. ఇటీవల ఐద్వా చేసిన అధ్యయనం ప్రకారం ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు మైక్రోఫైనాన్స్ కంపెనీలకు బ్యాంకులు 10కన్నా తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. ఆ ఫైనాన్స్ కంపెనీలు పేద మహిళలకు 26శాతం వడ్డీకి రుణాలను ఇస్తున్నాయి. బ్రిటీష్ వారి కాలంలో గ్రామాల్లో వడ్డీ వ్యాపారి పేదలను ఏ విధంగా కొల్లగొట్టేవాడు అదే మాదిరిగా ఇప్పుడు జరుగుతున్నది. అంతేకాదు ఈ ఫైనాన్స్ సంస్థలకు బ్యాంకులు ఇచ్చే రుణాలను ప్రాధాన్యత రంగంగా పరిగణిస్తున్నారు. గతంలో బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ప్రకటించిన లక్ష్యాలలో వ్యవసాయానికి చిన్న వ్యాపారులకు చిన్నతరహా పరిశ్రమలకు తేలికగా మధ్య దళారీలు లేకుండా రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యం ఒకటిగా ఉండేది. ఇప్పుడు ఆ లక్ష్యమే దెబ్బతి నింది. మరోపక్క బ్యాంకింగ్ రంగం యావత్తు ప్రభుత్వ రంగ బ్యాంకులతోసహా బడా పెట్టుబడిదారుల కనుసన ల్లోకిపోయింది. ఆ బడా పెట్టుబడిదారులు బ్యాంక్ రుణా లను అత్యధికంగా పొందడం వాటిని తిరిగి చెల్లించకుండా ఉండడం వంటివి చేయకుండా వారి ఆటలు కట్టించడం కోసం గతంలో బ్యాంకులను జాతీయం చేసినారు. ఇప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాక్రమంగా తగ్గి పోతే, విదేశీ సంస్థల వాటా పెరిగితే బ్యాంకుల జాతీయ కరణ గ్రామీణ బ్యాంకుల స్థాపన ఉద్దేశాలు కనుమరుగవు తాయి. ఇప్పుడు దీనికితోడు బ్యాంకులల్లో విదేశీ సంస్థల వాటా 15శాతానికి మించితే అప్పుడు విదేశీసంస్థల గుత్తాధి పత్యంతో పేదలు మధ్యతరగతి వారికి బ్యాంకు రుణాలు మరింత దూరం అవుతాయి. బ్యాంకుల్లో దాచుకున్న ధనం మరింతగా స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు ఈ పెట్టుబడిదారు లు మళ్లిస్తారు. అందుకే ప్రస్తుతం ఉన్న 15శాతం పరిమితిని తొలగించాలని విదేశీ పెట్టుబడిదారులు ఒత్తిడి చేస్తున్నారు. అంతేగాక భారత ఆర్థికవ్యవస్థ మీద తన పట్టు పెరగాలంటే భారతీయ బ్యాంకుల మీద పెత్తనం సాధించడం సామ్రాజ్య వాదానికి కీలకమైన అంశంగా ఉంటుంది. నయా ఉదారవాదం అంటే సామ్రాజ్యవాదపు వ్యూహం అని మనం గమనించాలి. విదేశీ యాజమాన్యానికి విదేశీ ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభిస్తుంది. అదే మాదిరి సహకారం భారతీయ యాజమానికి మన ప్రభుత్వం నుండి లభించదు. ఇలా నయా సామ్రాజ్యవాద విధానం వైపుగా మన బ్యాంకింగ్ వ్యవస్థను మన బ్యాంకులపై విదేశీ పెత్తనాలను అనుమతిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై పేద మధ్యతరగతి వాళ్లకి

25-9Pg5exH.qxd:25-9Pg5exH.qxd 1/1/02 6:11 AM Page 1



# బల్వంత్‌ను ఇంకా ఎందుకు ఉరితీయలేదు?

## పంజాబ్ మాజీ సిఎం హత్యకేసు విచారణలో ప్రశ్నించిన సుప్రీం

### తన మరణశిక్షను జీవితఖైదుగా మార్చాలన్న బబ్బర్ ఖల్సా ఉగ్రవాది



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** పంజాబ్‌ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్ హత్యకేసులో నిందితుడిగా ఉన్న బబ్బర్‌ఖల్సా ఉగ్రవాది బల్వంత్‌సింగ్ రాజోనాపై ఉన్న మరణశిక్షను ఇప్పటివరకూ ఎందుకు అమలుచేయలేదని కారణాలను ప్రశ్నించింది. రాజోనా దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణకు స్వీకరించింది. ఆయనపైఉన్న మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌ను బుధవారం విచారణకు స్వీకరించింది. తన క్షమాబిక్ష పిటిషన్ రాష్ట్రపతి వద్ద 2012 నుంచి ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని అందువల్ల తన మరణశిక్షను రద్దుచేయాలంటూ అభ్యర్థించారు. పంజాబ్ పోలీస్ అధికారి అయిన బల్వంత్‌సింగ్ రాజోనా 2007లో ఆయనకు మరణశిక్ష విధించింది.

ఆయనపై ఐపిసి 120బి, 302, 307, 1860 ఐపిసిపరిధిలోను, ఆయుధ చట్టం 1908లోని సెక్షన్స్ 3(బి), 4(బి) 5(బి) రెడ్‌విత్ 6సెక్షన్లకింద కేసులు నమోదు చేసారు. చండీఘర్ సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో 1995 ఆగస్టు 31వ తేదీ ఆత్మాహుతి బాంబు దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలోనేనాటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తోపాటు మరో 16 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. ఈకేసులో బుధవారం సింగ్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తన వాదనలు వినిపించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్; జస్టిస్ సందీప్‌మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారి యాల బెంచ్‌పై రాజోనా పిటిషన్‌ను విచారిం చారు. రాజోనాను ఇప్పటికే 29 ఏళ్లకుపైబడి జైలులో ఉంచారని, 15 ఏళ్లుగా ఆయ ఇప్పటికీ మరణశిక్ష ఖైదీగానే ఉన్నారని, ఆయన తరపున సిక్ గురుద్వారా కమిటీ పిటిషన్ దాఖలుచేసిందని అన్నారు. ఇప్పటికే చాలా ఆలశ్యం అయిందని, సత్వరమే ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సుప్రీం కోర్టులోనే రెండున్నరేళ్లక్రితం న్యాయ మూర్తులు చెప్పిన అంశాన్ని గుర్తుచేసారు.

తన పిటిషన్ ముందుకు సాగకపోవడంపై 2024లో మరో పిటిషన్ దాఖలుచేసారని చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన బెంచ్ కేంద్రానికి ఒక చిట్టచివరి అవకాశం ఇచ్చి క్షమా బిక్ష పిటిషన్‌ను సత్వరమే పరిశీలించాలని ఆదే శించింది. ఇప్పటికీ కూడా కేంద్రం స్పందించలే దని, అందువల్ల కోర్టు మాత్రమే ఈ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం తరపున హాజరయిన అదనపు సొలి సిటర్ జనరల్ కెఎం నటరాజ్ కేంద్రం తరపున పిటిషన్ దాఖలుచేసేందుకు కొంత వ్యవధి కావా లనికోరారు. ప్రస్తుత స్థితినివేదికను తెలియ జేస్తా మని కోరగా రోహత్గి మాట్లాడుతూ ఇప్పటికే ఎనిమిదినెలలు గడిచిందని ఏంజరుగుతుందో కూడా ఎవరికి తెలియడంలేదని అన్నారు.

గతంలో భుల్లార్‌పై నమోదయినకేసులో విధించిన మరణ శిక్షను సుప్రీంకోర్టు జీవిత ఖైదుగా మారిందని, ప్రస్తుత పిటిషనర్‌గడచిన 30ఏళ్లుగా జైలు లోనే ఉన్నారని వాదించారు. ఈ పిటిషన్ విచారణ లోనే జస్టిస్ మెహతా మాట్లాడుతూ ఆయన మరణశిక్షను ఇప్పటివరకూ ఎందుకు అమలుచేయ లేదని, ఎవరిని ఇందుకు బాధ్యులను చేయాలని ప్రశ్నించారు. కనీసం సుప్రీం కోర్టుకూడా బల్వంత్ సింగ్ మరణశిక్షను వాయిదా వేయలేదని గుర్తు చేసారు. పిటిషన్‌పై తదుపరి విచారణ వచ్చేనెల 15నజరుగుతుందని ఆలోపు కేంద్రం వివరణ ఇవ్వాలని న్యాయ మూర్తులు ఆదేశించారు.



# భారత్ మావైపే నిలుస్తోంది!

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**క్యీవ్,సెప్టెంబరు 24:** ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న దాడికి భారత్ నిధులు సమకూరుస్తోందంటూ అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమవైపే ఉందని తాజాగా మీడియా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునే అంశంలో మోడీ ప్రభుత్వం మనసు మార్చుకుం టుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. రష్యాతో భారత్ చేసుకున్న ఒప్పందం మాకు సమస్యగా మారింది. కానీ, దీనిని ట్రంప్ పరిష్కరించ గలరని అనుకుంటున్నా. భారత్ తరహాలో చైనా మాకు మద్దతిస్తుందని నేను అనుకోను. ఎందు కంటే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ఆపె య్యడం వల్ల తమకు కలిగే ప్రయోజనం ఏదీ లేదని చైనా అనుకుంటోంది. అయినప్పటికీ ట్రంప్ తలచుకుంటే జిన్‌పింగ్ వైఖరిని కూడా మార్చగలరని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఆదాయం సమకూరుస్తున్న దేశాలపై సుంకాలు విధించడం సరైన నిర్ణయమేనని గతంలో జెలెన్‌స్కీ వ్యాఖ్యా నించారు. తాజాగా భారత్ విషయంలో ఆయన తన వైఖరిని మార్చుకున్నట్టు అర్థమవుతోంది. అయితే తాజాగా న్యూయార్క్‌లో జరిగిన ఐక్య రాజ్యసమితి ప్రతినిధుల సమావేశంలో ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలు ఉక్రెయిన్ యుద్ధానికి మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. అలాగే నాటో దేశాలుకూడా రష్యానుంచి చమురు కొనడాన్ని తగ్గించడం లేదని విమ ర్శించారు.

# లడఖ్‌లో వాంగ్‌ఛుక్ దీక్ష విరమణ

### శాంతియుత ఆందోళన ఒక్కటే మార్గమని యువతకు పిలుపు

**లేహ్, సెప్టెంబరు 24:** లడఖ్‌కు రాష్ట్రహోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కేంద్రాన్ని డిమాండ్‌చేస్తూ గడచిన 15 రోజులుగా నిరవధిక దీక్ష చేపట్టిన పర్యావరణ హక్కుల పరిరక్షణ నేత సోనమ్‌వాంగ్‌చుక్ తన దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. లడఖ్ రాజధానిలో ఉవ్వెత్తున ఎగిసిన హింసాకాండతో ఆయన తీవ్రమనస్తాపం చెంది దీక్షను విరమిస్తూ విడియో సందేశం విడుదలచేసారు. లడఖ్ యువత శాంతి సంయమనం పాటించాలని పిలుపు నిచ్చారు. వందలాదిమంది యువకులు వీధుల్లోకి వచ్చి రాళ్లురువ్వడం, వాహనాలు దగ్ధంచేయడంతోపాటు స్థానిక బిజెపి, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పుపెట్టడంతో ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. హింసతో మన సమ స్యలు పరిష్కారం కావని యువత ప్రత్యేకించి నిరసనకారులు సంయమనం పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి ఆందోళనలు పరిస్థితిని మరింత దిగజారుస్తాయని, లడక్‌లో అయినా దేశంలో అయినా మనం అస్థిరతను కోరుకోవడంలేదని వాంగ్‌ఛుక్ తెలిపారు.

# లడఖ్ కోసం ఎగసిపడిన నిరసనలు





### బిజెపి కార్యాలయం దగ్ధం, పోలీస్ వాహనానికి నిప్పు

### రాళ్లురువ్విన ఆందోళనకారులు, జన్‌జెడ్ ఉద్యమం అంటున్న యువత

**లేహ్, సెప్టెంబరు 24:** కేంద్ర పాలితప్రాంతంగా ఉన్న లడఖ్‌కు రాష్ట్రహోదా ఇవ్వాలని, అంతేకాకుండా తమ ప్రాంతాన్ని రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కోరుతూ నిర్వహిస్తున్న లడఖ్ వాసుల ఆందోళనలు తీవ్రతరం చేసారు. ఆందోళనకారులు లడఖ్ రాజధాని లేహ్‌ను స్తంభింపచేసారు. బుధవారం తమ నిరసనలతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బిజెపి కార్యాలయాన్ని తగులబెట్టారు. పోలీస్ వాన్‌ను కూడా దగ్ధంచేసారు. దీనితో పోలీసులు ఆందోళన కారులను కట్టడిచేసేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించారు.అయినా ఆందోళనకారులు ముందుకురావ డంతో లాఠీఛార్జిచేసారు. ఆందోళన ఉధృతిని చూస్తుంటే నేపాల్ తరహా జెన్‌జడ్ ఉద్యమంగా మారుతున్నట్లు లడఖ్ యంత్రాంగం భావిస్తోంది. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రప్రభుత్వం వెంటనే తమతో చర్చలు జరపాలని వారుడిమాండ్‌చేస్తున్నారు. కొందరు యువత పోలీసు సిబ్బందితో ఘర్షణ పడి వారిపైరాళ్లురువ్వారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు వాహనాల పైనా రాళ్లు రువ్వడంతో అదనపు సిబ్బందిని మొహరించారు. సెక్షన్ 163 నిషేదపుటుత్తర్వులను లడఖ్ ప్రాంతంలో జారీచేసారు. ఐదుగురికంటే ఎక్కువమంది గుమికూడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. లడఖ్ అపెక్స్ బాడీ(ల్యాబ్) యువజనవిభాగం ఈ నిరసనకు పిలుపునిచ్చింది. 35రోజుల నుంచి అంటే ఈనెల 10వ తేదీనుంచి 15 మంది నిరవధిక దీక్షల్లో ఉన్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమించడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆధ్వర్యంలో ఈనిరవధిక రిలే దీక్షలు, సమ్మె కొనసాగుతోంది. ఆందోళన కారులు శాంతియుతంగా ఉండా లని శాంతియుత నిరసన ప్రదర్శనలకే పరిమితం కావాలంటూ పిలుపు నిచ్చారు. యువత భావోద్వేగాలకు లోనుకావద్దని చెప్పిన వాంగ్‌చుక్ వారికి ఉద్యోగాలు నష్టపోతున్నామని, ప్రజాస్వామ్యయుతంగా వచ్చే హక్కులు కోల్పోతున్నామన్న భావన ఉందని వాంగ్‌చుక్ అన్నారు.

కేంద్రం వెంటనే చర్చలను ముందుకు జరిపి సంప్రదింపులు చేయాలని అక్టోబరు ఆరునుంచి ఈనెలాఖరుకు మార్చాలని కోరారు. కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ బుధవారం కార్గిల్‌జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది. రాష్ట్ర హోదా, ఆరోషెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్లతో ఈ కూటమి బంద్ పిలుపు ఇచ్చింది. నిరవధిక దీక్షలుచేస్తున్న వాంగ్‌చుక్ ఇతరులకు కూడా మా మద్దతు ఉంటుందని కెడిఎ కోకన్వీనర్ అస్గర్ కర్బాలాయ్ అన్నారు. నాలుగు రోజులపాటు లడక్‌లో నిర్వహించే వార్షిక వేడుకలను నిరసనల కారణంగా రద్దుచేసారు. లడఖ్ పాలనాయంత్రంగా ఈ వేడుకలు రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది.

# ప్రముఖ కన్నడ రచయిత బైరప్ప కన్నుమూత

## గుండెపోటుతో మృతి, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి, సంతాపం

**బెంగళూరు, సెప్టెంబరు 24:** ప్రముఖ కన్నడ నవలా రచయిత ఎస్‌ఎల్ బైరప్ప (94) కన్ను మూశారు. బుధవారంనాడు ఓప్రైవేటు ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. 'ప్రముఖ భారత నవలా రచ యిత, తత్వవేత్త, పద్మశ్రీ, పద్మభూషణ, సర స్వతి సమ్మాన్ పురస్కార గ్రహీత ఎస్‌ఎల్ బైరప్ప మధ్యాహ్నాం గుండెపోటుకు గుర య్యాడు. హుటాహుటిన ఆస్పత్రి తీసుకువచ్చిన ప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, అప్పటికే ఆయన ప్రాణాలు విడిచారు' అని ఆస్పత్రి విడు దల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బైరప్ప రాసిన వంశవృక్షం, దాతు, పర్వ, మందార తది తర నవలలతో పేరుగాంచారు. కన్నడ నుంచి ఇంగ్లీషు, ఇతర భాషలలోకి అనువదించారు. పద్మ భూషణ్, పద్మశ్రీ, సరస్వతి సమ్మాన్, సాహిత్య అకాడమీ తదితరఅవార్డులు అందుకు న్నారు. 'నాయి–నీరలు', 'మాతదానా', 'వంశ వృక్షం', 'తబ్బలియు నీనాడే మగను', తదితర నవలలు సినిమాలుగా వచ్చాయి. 'గృహ భంగే', 'దాతు' నవలల ఆధారంగా టీవీ సీరి యల్స్ ప్రసారమయ్యాయి. పద్మవిభూషణ్ బైరప్ప మృతిపట్ల ప్రధానిమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తన ఆలోచనాత్మక రచ నలతో కన్నడ సాహిత్యాన్ని ఎంతోసుసంపన్నం చేశారు. ఆయన రచనలు తరతరాలుగా సమాజానికి ప్రేరణనిస్తాయని అభిప్రాయపడ్డారు. "మన చరిత్ర, సంస్కృతిపట్ల ఆయనకున్న అచంచల మైన మక్కువ భవిష్యత్‌లో మనస్సులను ప్రేరేపి స్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబం, అభిమానులతో ఉన్నాయి'అని ప్రధాని పేర్కొన్నారు. ఆయన మృతికిసంతాపం చెబుతూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# నేషనల్ మాల్‌లో ట్రంప్-ఎప్‌స్టీన్‌ల విగ్రహాలు

**వాషింగ్టన్‌డిసి, సెప్టెంబరు 24:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటూ జైలులోనే అనుమానాస్పది స్థితిలోమరణించిన జెఫ్రీఎప్‌స్టీన్‌తో ట్రంప్ హుషారుగా కరచాలనం చేసుకుంటున్నట్లు ఉన్న విగ్రహం ఇపుడు వాషింగ్టన్ వాసుల్లో ఆసక్తిని రేకెత్తించింది. నేషనల్ మాల్‌లో తూర్పువైపున అద్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జెఫ్రీ ఎప్‌స్టీన్‌లు హుషారుగా కరచాలనంచేసుకుంటున్న విగ్రహాన్ని రూపొందించి అక్కడ ఏర్పాటుచేసారు.పైగా ఈ శిలాఫలకంపై అద్యక్షుడు ట్రంప్, ఆయన అనుంగుమిత్రుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌లమధ్య ఉన్న స్నేహ బంధాన్ని వేడుకచేసుకుంటున్నాం అని రాసి పెట్టారు. నేషనల్‌పార్క్ సర్వీస్ అధికారులు ఈ పెయింట్ వేసిన ఈ రజత విగ్రహాన్ని ఏర్పాటుచేసేందు అనుమతించారని తెలుస్తోంది. అయితే ఈ విగ్రహం ఎవరు తయారు చేసారు. రాజకీయంగా అప్రదిష్టపాలుచేసేందుకేనా అన్న ఊహాగానాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈవిగ్రహం ఏర్పాటులోఆంతర్యం బయటికి తెలియ లేదు. అలాగే విగ్రహంతయారుచేసిందెవరన్నది కూడా తెలియకపోయినా గతంలో ఇలాంటి విగ్రహాలే మరికొన్ని ట్రంప్‌పై రూపొందించారు. జనవరి 6వ తేదీ నిరసనలకు గౌరవంగా అని పేర్కొంటూ ట్రంప్ విగ్రహం కూడా రూపొందించారు. నియంత ఆమోదించారు అన్న నినాదంతో మరో విగ్రహాన్ని కూడా గతంలో రూపొందించినట్లు తెలుస్తోంది. అలాగేమరికొన్ని కొటేషన్లు ట్రంప్‌చెప్పినవి ఉదహరిస్తూ ఈ విగ్రహాలురూపొందించారు. వ్లాదిమిర్‌పుతిన్, జైర్ బోల్సనారో, కిమ్‌జాంగ్ ఉన్, విక్టర్ ఆర్బాన్ తదితరు లతో ట్రంప్‌పరిచయాలను కూడా ఈసందర్భంగా ప్రస్తావించారు.

# సంక్షిప్తంగా..

## డాక్టర్ కోర్సు ఇష్టంలేదని అడ్మిషన్ రోజే ఆత్మహత్య

**ముంబయి, సెప్టెంబరు 24:** నీట్‌పరీక్షలో అత్యధిక మార్కులు సాధించినా తనకు డాక్టర్ చదవడం ఇష్టంలేదని ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా, సందేవాహి తాలూకాలోని నవర్గావ్ గ్రామానికి చెందిన అనురాగ్ అనిల్ బోర్కర్ (19 ఏళ్లు) నీట్ యూజీ 2025 పరీక్షలో 99.99 శాతం పర్సంటైల్ సాధించాడు. ఒబిసి కేటగిరీలో ఆల్ ఇండియా లెవల్‌లో 1475వ ర్యాంక్ సాధించాడు. అతని ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఉన్న వైద్య కళాశాలలో సీటు కూడా లభించింది. అయితే వైద్య కళాశాలలో అడ్మిషన్ కోసం బయలుదేరాల్సి న రోజునే అతను తన ఇంట్లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విద్యార్థి బలవన్మరణానికి పాల్పడడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. వారికి ఒక సూసైడ్‌నోట్ దొరికింది. అయితే అందులోని పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించలేదు. కానీ ఆ నోట్‌లో తనకు డాక్టర్ కావడం ఇష్టం లేదంటూ ఆ యువకుడు రాసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నవర్గావ్ పోలీసులు పేర్కొన్నారు.



# విద్యార్థినులపై స్వామీజీ లైంగిక వేధింపులు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఢిల్లీలోని విలాసవంతమైన వసంత్ కుంజ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆశ్రమం లోని స్వామీజీపై లైంగిక వేధింపుల ఆరోప ణలు వచ్చాయి. దాదాపు డజన్ మంది కన్నా ఎక్కువ మంది మహిళలు ఆ స్వామీజీపై ఫిర్యాదుచేసినట్లు పోలీసులు చెప్పారు. శ్రీ శారద ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న స్వామి చైతన్యానంద సరస్వతి అలియాస్ పార్థసారధి అనే స్వామీజీపై కేసు నమోదు చేశారు. బలహీన వర్గాల కేటగిరీలో పిజి మేనేజ్మెంట్ డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థి నులు ఆ ఫిర్యాదు చేశారు. ఆ ఆశ్రమంలోని 32 మంది విద్యార్థినులను పోలీసులు విచారించారు. దీంట్లో సుమారు 17 మంది అమ్మాయిలు స్వామీ చైతన్యానందపై ఆరోపణలు చేశారు. ద్వేషపూరిత భాషను వాడుతున్నారని, శృంగారభరిత టెక్స్ మెసేజ్‌లు చేస్తున్నారని, భౌతికంగా తాకేందుకు ప్రయత్నిస్తున్నారని మహిళలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. డైరెక్టర్‌కు లొంగిపోవాలని ఆ ఆశ్రమంలోని మహిళా సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కూడా వత్తిడి చేస్తున్నట్లు విద్యార్థినులు ఆరోపించారు. ఆశ్రమంలో పనిచే స్తున్న వార్డెన్లు.. నిందితుడికి తమను పరిచయం చేసినట్లు విద్యార్థినులు పేర్కొన్నారు. స్టూడెంట్స్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా స్వామీ చైతన్యా నందపై లైంగిక వేధింపుల కేసు బుక్ చేసినట్లు డిసిపి అమిత్ గోయల్ తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుడి అడ్రస్‌లో తనిఖీలు చేశారు.ఆ స్వామీజీ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఆగ్రా వద్ద ఆయన ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడ గాలింపు చేపట్టారు. దర్యాప్తు సమయంలో ఇన్స్‌టిట్యూట్ బేస్మెంట్‌లో ఉన్న వోల్వో కారును పోలీసులు స్వాధీనం చేస్తుకున్నారు. ఆ వాహనాన్ని స్వామీ చైతన్యానంద వాడినట్లు గుర్తించారు. అయితే ఆ కారుకు నకిలీ డిప్లమాటిక్ నెంబర్ ప్లేట్ (39యూఎన్ 1) ఉండటంతో ఆ కారును సీజ్ చేశారు. నిందారోపణలు రావడంతో ఆశ్రమ అడ్మినిస్ట్రేషన్ ఆ స్వామీజీని తొలగించింది. శృంగేరిలోని దక్షిణామ్నాయ శ్రీశారదా పీఠం ఢిల్లీలో ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రస్తుత ఘటన నేప థ్యంలో ఆ పీఠం ఓ ప్రకటన జారీచేసింది. స్వామీ చైతన్యా నంద ప్రవర్తన, కార్యకలాపాలు అక్రమంగా, అసహజంగా, పీఠానికి వ్యతిరేకంగా ఉన్నట్లు పేర్కొన్నది. నిందిత స్వామీజీతో అన్ని సంబంధాలను తెంచుకున్నట్లు ఆ పీఠం పేర్కొన్నది.

## బీహార్‌లో ఎంఐఎం ఒంటరిగానే బరిలోకి



**పాట్నా, సెప్టెంబర్ 24:** బీహార్‌లో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగానే పోటీ చేయనుంది. అధికార బిజెపి- జెడియూ ఎన్డీయే కూటమిని ఓడించడానికి మహాఘట్ బంధన్ చేరాలని ప్రయత్నించినప్పటికీ ఆశించిన స్పందన రాలేదని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ వాపోయారు. ఆర్జేడీకి మూడుసార్లు లేఖలు రాసినా ప్రతిస్పందన లేదని, అందుకే ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఒవైసీ ఇప్పటికే సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 2020 ఎన్నికల్లో 19 స్థానాల్లో పోటీ ఐదు సీట్లు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. సీమాంచల్ రీజియన్‌లోని పుర్నియా, కటిహార్, కిషన్‌గంజ్, అరారియా జిల్లాలో ముస్లింల జనాభా గణనీయంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో 15 స్థానాల్లో పోటీ చేయగా, ఏ ఒక్క స్థానంలోనూ విజయం సాధించలేకపోయింది. ఎంఐఎం అధినేత ఒవైసీ సెప్టెంబర్ 27 నుంచి సీమాంచల్ న్యాయ్ యాత్ర పేరుతో కిషన్ గంజ్ నుంచి ప్రచారం ప్రారంభించనున్నారు.

### కుటుంబంలో నలుగురిని హత్యచేసిన టీనేజర్‌కు

# 100 యేళ్ల జైలు

### 40 లక్షల పాక్ రూపీ జరిమానా

### లాహోర్ సెషన్స్‌కోర్టు సంచలన తీర్పు

**లాహోర్,సెప్టెంబరు 24:** కుటుంబంలో తల్లి, సోదరి, ఇద్దరు సోదరులను హత్యచేసినందుకు గాను పాకిస్తాన్‌కు చెందిన ఒక టీనేజర్‌కు కోర్టు 100యేళ్లపాటు కారాగారశిక్ష విధించింది. ఆన్‌లైన్‌గేమింగ్ పబ్‌జి ఆడేందుకు అడ్డుకున్నం దుకుగాను ఘర్షణపెరిగి కోపోద్రిక్తుడైన టీనేజర్ ఇంట్లో అందరినీ చంపినట్లు కోర్టు అభిప్రాయ పడింది. 2022లో ఈ సంఘటన చోటుచేసు కుంది. లాహోర్ అదనపు జడ్జి రియాజ్ అహ్మద్ నిందితుడికి 100ఏళ్ల కఠిన కారాగారశిక్ష విధిం చారు. నిందితుడు 17 ఏళ్ల జైన్ ఆలీ ఘోరమైన అకృత్యానికి పాల్పడినట్లు జడ్జి అభిప్రాయప డ్డారు. అంతేకాకుండా 40 లక్షల పాకిస్తాన్ రూపాయల జరిమానాకూడా విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ ఆధారాలతో సహా నిరూపితంచేసిందని, సాక్ష్యాలు నిందితుడు ఈ ఘోరానికి పాల్పడినట్లు రుజువుచేస్తున్నాయని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఆతని వయసు దృష్ట్యా నిందితుడికి నాలుగు జైలు శిక్షలుఅంటే ఒక్కొకక్కటి 25 ఏళ్లపాటు జైలు జీవితం అనుభవించాలని తీర్పుచెప్పారు. లాహోర్‌లోని అత్యంత జనసాంద్రత కలిగిన కహ్నా ప్రాంతంలో జైన్‌ఆలీ 14 ఏళ్ల యువ కుడు అంతేకాకుండా పబ్జీ గేమ్ ఆడాలని తహ తహ ఎక్కువఉండేది. తరచూ ఆతడి తల్లి నహీద్ ముబారక్ మందలించేది. గేమ్‌లో ఇచ్చిన టార్గెట్లు సాధించలేకపోవడంతో ఒక్కసారిగా జైన్ ఆలీలో అసహనం పెరిగిపోయింది. వెంటనే అక్కడే ఉన్న టీనేజర్ తన తల్లి భద్రపరుచు కున్న పిస్టల్ తీసుకునని ఆమెగదిలోకి వెళ్లి ఆమె నిద్రిస్తున్న సమయంలో కాల్చి చంపేసాడు.

# రష్యా విమానాలను కూల్చేయండి




## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ప్రపంచంలోని రెండు భారీ శక్తుల మధ్య వివాదం ముదురుతోంది. నాటో కూటమి దేశాల గగనతల సరిహద్దులను ఉల్లంఘించి రష్యా ఫైటర్ జెట్లు దూసుకురావడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే రష్యా విమానాలను కూల్చేస్తామన్నారు. ఆయన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఆ తర్వాత మాట్లాడుతూ అలాంటి పరిస్థితుల్లో నాటో సభ్యదేశాలు రష్యా విమానాలను కూల్చేయాలా? అని ప్రశ్నించారు. అందుకు ట్రంప్ అవును కూల్చేస్తాం అని బదులిచ్చారు. ఇటీవల కాలంలో నాటో దేశాలైన పోలాండ్, ఎస్తోనియా సహా పలు నాటో సరిహద్దుల్లోకి రష్యా ఫైటర్ జెట్లు చొరబడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రంప్ రష్యా, ఉక్రెయిన్‌పై ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. ఉక్రెయిన్2014 నుంచి కోల్పోయిన తన భూభాగం మొత్తం తిరిగి పొందగలదని తాను అభిప్రాయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ యుద్ధం రష్యాకు ఓ పేపర్ టైగర్‌గా మార్చేసింది. ఈ యుద్ధం వల్ల దానికి భారీగా డబ్బు ఖర్చవుతోంది. పెట్రోలియం విక్రయాలతో నిధుల సంపాదన కష్టంగా మారిందన్నారు. సమయం, ఓపిక, ఐరోపా సమాఖ్య, ముఖ్యంగా నాటో మద్దతుతో ఉక్రెయిన్ తన భూభాగం తిరిగి పొందడం ఎందుకు సాధ్యం కాదు. అంతకుమించి చేతలకు సమయం ఆసన్నమైంది అని ఈ పోస్టులో హెచ్చరించారు. ట్రంప్ పోస్టు భారీ మార్పుకు చిహ్నమని ఉక్రెయిన్ అధ్య క్షుడు జెలెన్‌స్కీ అన్నారు. అమెరికా నాయకుడు ఓ గేమ్ ఛేంజర్‌అని అభి వర్ణించాడు. ట్రంప్‌తో భేటీ సమయంలో యుద్ధక్షేత్రంలో ఏం జరుగుతోందో తాను వివరించినట్లు చెప్పారు. ఆయనకు మరిన్ని విషయాలు కూడా తెలుసని చెప్పారు. ట్రంప్ పోస్టు చేసిన కొద్దిసేపటికి అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో మాత్రం దీనికి భిన్నంగా స్పందించారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని సైనిక చర్యలతో ముగించలేమన్నారు. కేవలం చర్చల ద్వారానే ఇది సాధ్యమని తెలిపారు. ఈ విషయాన్ని ఆయన ఐక్యకరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పేర్కొన్నారు. ఈ ప్రమాదకర సంక్షోభానికి శాంతియుత పరిష్కారం తీసుకొచ్చేందుకు అమెరికా అన్నా ప్రయత్నాలు చేస్తోందన్నారు.

## 5 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఎన్నికలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఇసి షెడ్యూల్ విడుదల చేసింది. జమ్మూకాశ్మీర్‌కు సంబంధించి పెద్దల సభలో 2021 ఫిబ్రవరి నుంచి ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అక్టోబర్ 24న ఎన్నికలు జరుగనున్నాయి. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున కొత్తగా ఎన్నికైన సభ్యుల పదవీకాలం అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుపై ఆధారపడి ఉంటుందని ఇసి వివరించింది. ఇసి కథనం ప్రకారం, నాలుగు ఖాళీలు ఆయా వార్షిక కాలపరిమితిలో ఉండేవి, ఇద్దరు సభ్యులు ఫిబ్రవరి 15, 2021న పదవీ విరమణ చేయగా, మరో ఇద్దరు ఫిబ్రవరి 10, 2021కి ముందే పదవీ విరమణ చేశారు. ఏకే వాలియా వర్సెస్ కేంద్ర ప్రభుత్వం (1994) కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈసీ ప్రస్తా వించింది. వీటితోపాటు పంజాబ్‌లో ఒకస్థానానికి ఎన్నికలకమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది.

## మిగ్-21కు ఇక వీడ్కోలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** భారత వాయుసేనకు కొన్ని దశాబ్దాలుగా వెన్నెముక వలె ఉండి ఎన్నో యుద్ధాల్లో విజ యాన్ని అందించిన మిగ్ – 21కు వాయుసేన చీఫ్ ఎపి సింగ్ వీడ్కోలు పలకనున్నారు. చండీగఢ్‌లో యువసేన కేంద్రం వేదికగా ఈ కార్యక్రమం జరగనుంది. ఐఎఎఫ్ చీఫ్ స్వయంగా మిగ్ –21 బైసన్‌పై చివరి సార్టికివెళ్లనున్నారు. ఈ రకం విమానం భారత్‌లో తొలిసారి అడుగుపెట్టింది కూడా ఈ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లోనే కావడం విశేషం. నాడు ఫస్ట్‌సూపర్ సోనిక్స్‌గా వ్యవహరించే 28వ స్క్వాడ్రన్‌కు వీటిని మొదటిసారి అప్పగించారు. వింగ్ కమాండర్ దిల్బాగ్ సింగ్ దీనికి నాయకత్వం వహించారు. ఆ తర్వాత ఆయన ఎయిర్ చీఫ్ మార్షల్ స్థాయికి ఎదిగారు. ఇక మిగ్ –21లు కూడా దాదాపు 60 ఏళ్లకు పైగా వాయుసేనకు సేవలు అందించాయి.

25-9Pg6exHMNWJQE-final.qxd:25-9Pg6exHMNWJQE-final.qxd 1/1/02 6:12 AM Page 1



## జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ సుభాష్ సస్పెన్షన్!



**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) అసిస్టెంట్ కమిషనర్ సుభాష్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి..మునిగిపోయింది అని పేర్కొంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన కొన్ని ఫోటోలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోంది.. సోషల్ మీడియాలో సుభాష్ పోస్టులకు సంబంధించి ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు రావడంతో ఆయనను వివరణ కోరగా..ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని సుభాష్ బదులు ఇచ్చారు. ఆయన వివరణ సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## అదనంగా మరో ఐదువేలమందికి వసతి

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు అదనంగా మరో ఐదువేలమందికి వసతి కల్పించేందుకు పిఎసి 5(యాత్రికుల వసతి సముదాయం) వేంకటాద్రి నిలయం సిద్ధమైంది. సముదాయం భవనంలో విశాలమైన హాళ్ళు, చంటి పిల్లలకు పాలు తాగించే ప్రత్యేక గదులు, అన్నప్రసాద వితరణ కేంద్రం ఉన్నాయి. 102కోట్ల రూపాయల వ్యయంతో ఐదు అంతస్థులు ఉచిత సముదాయాన్ని నిర్మించారు. విశాలమైన హాళ్ళు, డార్మిటరీలు, లాకర్లు ఉన్నాయి. 216 మరుగుదోడ్లు, 216 స్నానపు గదులు, రెండు కల్యాణకట్టలు, జలప్రసాదాలు, ప్రథమచికిత్సా కేంద్రాలు, అన్నప్రసాద భవనం సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించారు. నేడు సిఎం చంద్రబాబు ప్రారంభానికి ముందు బుధవారం మధ్యాహ్నం టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ ,డిప్యూటీ ఈఓ రాజేంద్రతో కలసి గదులు, లాకర్లను, కల్యాణకట్టలను పరిశీలించారు.

## దేశంలోనే తొలి ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్



### - వైకుంఠం 1 కాంప్లెక్స్‌లో ఏర్పాటు

**తిరుమల,సెప్టెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వేలాదిమంది భక్తుల సమస్యలకు చెక్‌పెట్టేందుకు కృత్రిమమేధస్సు(ఏఐ)ను వినియోగించుకోవాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు కార్యాచరణలోకి తీసుకువచ్చారు. ఎన్ఆర్ఐల దాతృత్వంతో దేశంలోనే తొలిసారిగా తిరుమలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాంట్ కంట్రోల్ సెంటర్(ఐసిసిసి)ను టిటిడి అందుబాటులోకి తీసుకువస్తోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1లోని 25వ నంబర్ కంపార్టుమెంట్‌లో ఈవ్యవస్థను ఏర్పాటుచేశారు.దీనిద్వారా భక్తుల రద్దీ నియంత్రణ, వసతి, భద్రత పెంపొందించడం వంటి చర్యలు చేపట్టనుంది. ఈ కేంద్రాన్ని నేడు(గురువారం)ఉదయం సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అందుబాటులోకి వస్తే పెద్ద డిజిటల్ స్క్రీన్, అన్ని విభాగాలకు చెందిన సిసిపుటేజీలు కనిపిస్తాయి. వీటిని 25మందికిపైగా సాంకేతిక సిబ్బంది పర్యవేక్షిస్తూ అధికారులకు వాస్తవ పరిస్థితులను తెలియజేస్తారు. ప్రస్తుతం ఉన్నవాటితోబాటు కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో అలిపిరి వద్ద నుండే భక్తుల రద్దీని ఏఐ అంచనా వేస్తుంది. క్యూలైన్లలో ఎంతమంది భక్తులు ఉన్నారు,ఎంత సమయం వారు నిరీక్షిస్తున్నారు, సర్వదర్శనం పరిస్థితి తదితర అంశాలను ఏఐ ట్రాక్‌చేస్తుంది. ముఖగుర్తింపు పరికరంద్వారా భక్తులను గుర్తిస్తుంది. చోరీలు,ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా కనిపెడుతుంది. తప్పిపోయిన వాళ్ళు ఎక్కడ ఉన్నా గుర్తించి సమాచారం అందిస్తుంది. భక్తుల ముఖకదలికలు(హావభావాలు)ఆధారంగా వారి ఇబ్బందులు తెలుసుకుంటుంది. క్యూలైన్లు, వసతి ఇతర సౌకర్యాలను వాస్తవ పరిస్థితులలతో 3డి మ్యాపు, చిత్రాలతో చూపుతుంది. కొండపై రద్దీ ఉన్న ప్రాంతాల్ని రెడ్‌స్పాట్‌లుగా చూపడంతోబాటు చర్యలకు సంకేతాల్నిస్తుంది. ఆన్‌లైన్‌లో నిరంతరం పర్యవేక్షిస్తూ సైబర్‌దాడులు, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే సామాజిక మాధ్యమాల్లో పెట్టే అనుచిత పోస్టులు, ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారాలను అడ్డుకుంటుంది. ఎప్పటికప్పుడు భక్తుల అనుభవాలను తెలుసుకుని శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యవంతం చేసేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. అలాగే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, క్యూలైన్లలో అత్యవసర పరిస్థితుల్లో భక్తులను బయటకు తీసుకువచ్చే సమీప మార్గాలను చూపుతుంది. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను బుధవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డుసభ్యులు శాంతారాం,నరేశ్, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, విఎస్ఓ వింగ్ ఎస్టీవిరామ్‌కుమార్ పరిశీలించారు.

## తిరుమల క్షేత్రంలో తొలిపూజ ఆది వరాహునికే



విద్యుద్దీపకాంతులతో తేజోమయమైన కలియుగవైకుంఠం

**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** తిరుమలదివ్యక్షేత్రంలో భక్తులు తొలి దర్శనం, తొలిపూజ,తొలి నైవేద్యం ఆదివరాహస్వామికే సమర్పిస్తారని నియమంతో శ్రీవేంకటేశ్వరస్వామి ఒప్పందం దానపత్రం రాసిచ్చాడు. వరాహస్వామిని తొలుత దర్శిస్తేనే శ్రీవేంకటేశ్వరుడు సంతోషిస్తాడు.క్షేత్ర సాంప్రదాయం ప్రకారం శ్రీవరాహస్వామిని దర్శించుకున్న తరువాతనే శ్రీనివాసుని దర్శించుకోవడం సంప్రదాయం. శ్రీమహావిష్ణువు వైకుంఠం వదలి కలియుగంలో వేంకటాచలంపై శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించిన సమయంలో శేషాచలంకొండల్లోని సప్తగిరులపై తన నివాసముంటే అన్నింటా శుభకరమని భావించాడు. తిరుమల గిరులు ఏడుకొండలకు ప్రతీతి. ఈ కొండలకు గరుడపురాణంలో ఒక్కోకొండకు ఒక్కో ప్రత్యేకత ఉంది. అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తులు ఎంతో పవిత్రంగా, భక్తిభావంతో కొండలెక్కి వస్తారు. వృషాద్రి, వృషభాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, శేషాద్రి, వేంకటాద్రి, నారయణాద్రి.ఏడు చక్రాలు దాటితే ఆనందానుభూతి కలుగుతుంది. శక్తిస్థానాలుగా ఉన్న ఏడుకొండలు ఎక్కడం కూడా ఒకరహస్యం . శ్రీమహావిష్ణువు కొలువుండే వైకుంఠానికి ఏ విధంగా జయవిజయులు కాపలాగా ఉంటారో ,అలాగే కలియుగవైకుంఠం తిరుమలలో ఆనందనిలయంలో బంగారువాకిలికి దక్షిణాన జయుడు, ఉత్తరాన విజయుడు శంఖుచక్ర గధాదారులై సాక్షాత్తు విష్ణుమూర్తి ప్రతిరూపంలా దర్శనమిస్తుంటారు. వీరిని'చండప్రచండులు"అని కూడా వ్యవహరిస్తారు. పది అడుగుల ఎత్తుతో గంభీరంగా ఉండే ఈ పంచలోహ విగ్రహాలు తర్జనితో భక్తులను ఎల్లవేళలా హెచ్చరిస్తుంటాయి. స్వామివారి పుష్కరిణిలో పవిత్ర స్నాన మాచరించి, శుచిగా ఆలయంలోనికి ప్రవేశించి ఆలయ నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణతో మెలగుతూ తోటి భక్తులకు ఇబ్బంది కలగకుండా స్వామివారి దర్శనం చేసుకోవాలి.

## ఉద్యోగస్తుల అవసరాలు తీర్చడం ప్రభుత్వ బాధ్యత

### - జెఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**తిరుచానూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యలను నెరవేర్చడం ప్రభుత్వ కనీస బాధ్యత అని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఏపీ జెఏసి అమరావతి బుధవారం తిరుపతి కేంద్రంగా తిరుచానూరు రోడ్డులోని ప్రైవేట్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ శాఖలకు సంబంధించి దాదాపు 63 అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఏసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా ఐఆర్ వెంటనే ప్రకటించాలి అని అన్నారు. అనంతరం 12 పిఆర్సిని వెంటనే ప్రకటించాలని కోరారు. డిఏ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయ కార్యక్రమాలు వెంటనే నెరవేర్చాలని కనీసం దసరా కన్నా ప్రభుత్వ శుభవార్త చెప్తారని ఆశిస్తున్నామన్నారు. లేని యెడల జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం రెవిన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత సేవ చేయకలిగిన గలిగిన శాఖ రెవెన్యూ శాఖ అని అటువంటి రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత వలన పూర్తిస్థాయిలో ప్రజలకు కావలసిన కార్యక్రమాలు చేయలేకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతనంగా విధులలో చేరే ఉద్యోగస్తులలో నైపుణ్యం, మెలకువలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధ్యక్షులు శివప్రసాద, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఇతర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల కుమార్తె శ్రీజ, పవన్‌ల వివాహ వేడుక

### వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి దంపతులు, తనయుడు లోకేష్



**పాలకొల్లు ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వరుడు పవన్ వివాహ వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, వారి కుమారుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్వయంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి వధూవరులకు నూతన ఆశీర్వదించారు.

## సిఎం చంద్రబాబుకు సిఐ శంకరయ్య లీగల్ నోటీసులు

### వివేకా హత్య కేసులో తన ప్రతిష్టకు భంగం కల్గించారని ఆరోపణ

### - అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలని డిమాండ్

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభా వార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సిఐగా ఉన్న జె.శంకరయ్య ఏకంగా సిఎం చంద్రబాబుకే లీగల్ నోటీసులు పంపించారు. వివేకా హత్య కేసులో తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కల్గించేలా దురుద్దేశపూరితంగా చంద్రబాబు పలుమార్లు తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ న్యాయవాది జి.ధరణేశ్వరరెడ్డి ద్వారా ఈ నెల 18న నోటీసులు పంపారు. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. దగ్గదగ్గర ఏడేళ్ళగా మాజీ మంత్రి వివేకానంద హత్యకేసులో ఎప్పటికప్పుడు కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.ఈ క్రమంలో ఓ సాధారణ పోలీసు అధికారి అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్య నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు లీగల్ నోటీసు పంపడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. సీఐ స్థాయి అధికారి సీఎంకే నోటీసు పంపడం అరుదైన పరిణామంగా నిలిచింది. 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. ఆ సమయంలో పులివెందుల సీఐగా శంకరయ్య విధులు నిర్వహించారు. హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలోనే సాక్ష్యాధారాలు చెరిపివేస్తున్నా సీఐ శంకరయ్య వాటిని ఆపలేదని, అడ్డుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేకసార్లు బహిరంగ వేదికలపై వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలు, కలెక్టర్లు, ఎస్పీల సదస్సు, ఇతర పబ్లిక్ మీటింగ్స్‌లో కూడా ఇదే విషయాన్ని చంద్రబాబు పదేపదే ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలే తన ప్రతిష్టకు భంగం కలిగించాయని సీఐ శంకరయ్య భావిస్తున్నారు. తన తరఫున న్యాయవాది ధరణేశ్వర్ రెడ్డి సెప్టెంబర్ 18న సీఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపించారు. మొత్తంగా పలు సందర్భాల్లో సీఎం చేసిన వ్యాఖ్యలను నోటీసుల్లో పేర్కొన్నారు. 2019 మార్చి 15వ తేదీన హత్య జరిగిన రోజు సాక్ష్యాలను అడ్డుకోలేదని సీఎం ఆరోపణ. 2023 ఆగస్టు 5 నెల్లూరు పర్యటనలో కూడా ఇదే ఆరోపణను పునరావృతం. 2024 జులై 25 అసెంబ్లీలో సీఐ సమక్షంలో గుండెపోటుగా ప్రచారం జరిగిందని వ్యాఖ్య. 2024 నవంబర్ 21 వివేకా మృతదేహం వద్ద రక్తపు మరకలు తుడిచినా వారించలేదని ఆరోపణ. 2025 మార్చి 26 నిందితులు సాక్ష్యాలు చెరిపేస్తుంటే సీఐ మోనంగా ఉన్నారని ఆరోపణ. 2025 సెప్టెంబర్ 16 కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో కూడా ఇదే అంశం ప్రస్తావన.

## సభకు రాకుండా సంతకాలు చేసి సర్దుకోవడమా?

### ప్రశ్నించిన ఎథిక్స్ కమిటీ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:**ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు శాసనసభకు హాజరుకాకుండా కేవలం సంతకాలు చేసి సర్దుకోవడం ఏం సభ్యత,సంస్కారం అని నైతిక విలువల(ఎథిక్స్) కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్యానించారు.

అసెంబ్లీ కమిటీ హాలులో సమావేశమైన మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన శాసనసభ నైతిక విలువల కమిటీ సభ్యులు వివిధ అంశాలను కీలకంగా చర్చించారు. జీతభత్యాలతో పాటు ప్రోటోకాల్ మర్యాదలు పొందుతూ అసెంబ్లీకి రాకపోవడాన్ని ఎలా చూడాలని ప్రశ్నించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను విస్మరించడంపై చర్చ జరగాలని నిర్ణయించింది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు సభకు వచ్చి చట్టాల నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందేనని శాసనసభ నైతిక విలువల కమిటీ స్పష్టం చేసింది. ఎన్నికైన ప్రజాప్రతినిధుల నైతిక ప్రవర్తన ప్రాధాన్యతను పెంచడంలో ఎథిక్స్ కమిటీ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని కమిటీ ఛైర్మన్ మండలి బుద్ధప్రసాద్ వెల్లడించారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రాకపోవడం నైతికత ఎలా అవుతుందనే అంశాన్ని కమిటీ సభ్యులు లేవనెత్తారు.తమను ఎన్నుకున్న ప్రజలు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంత సమస్యలను శాసనసభా వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి పాటుపడాలని హితవు పలికారు. సభకు రాకుండా ఈ బాధ్యతను విస్మరించడం అనైతికమే అవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సభకు రాకపోవడం అనైతికమే, తమ బాధ్యతను గుర్తించి వ్యవహరించాలని కమిటీ తరపున విజ్ఞప్తి చేద్దామనే అభిప్రాయాన్ని కొందరు సభ్యులు వ్యక్తం చేశారు. ఎవరెవరు జీతభత్యాలు తీసుకుంటున్నారు, ఎవరెవరు సభకు రాకుండా బయట రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళుతున్నారనేది రికార్డులను పరిశీలించి అప్పుడు ఒక నిర్ణయానికి వస్తే బాగుంటుందని ఇతర సభ్యులు అభిప్రాయపడ్డారు. దీంతో వచ్చే సమావేశం నాటికి ఈ రికార్డులను కమిటీ ముందుంచాలని ఛైర్మన్ బుద్ధప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు.

## మామిడి రైతులకు రూ.480 కోట్లు బకాయిపడ్డ పల్ప్ ఫ్యాక్టరీలు

### - ఆలస్యమైతే మరో ఉద్యమం

**చిత్తూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** మామిడి రైతులు పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసి మూడు నెలలు కావస్తుంది. అయితే పల్ప్ ఫ్యాక్టరీల నుండి మామిడి రైతుకు ఇప్పటి వరకు చిల్లిగవ్వ రాలేదు. మామిడి సీజన్‌లో ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసిన రైతులు ఫ్యాక్టరీలు చెల్లించే డబ్బులపై ఆశగా ఎదురు చూస్తున్నప్పటికీ జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలు మాత్రం మామిడి రైతును కనికరించడం లేదు. ఈ మేరకు జిల్లాలో మామిడి రైతులు ఫ్యాక్టరీల నుండి తమకు రావాల్సిన బకాయిలు వసూలు చేయడానికి మరోసారి ఉద్యమం చేయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లాలో మామిడి సీజన్‌లో మే, జూన్, జులై నెలల్లో 35 వేల మంది మామిడి రైతులు 4 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని పల్ప్ ఫ్యాక్టరీలకు తరలించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ సీజన్‌లో మామిడికి గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకుంది. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రభుత్వంతో చర్చించి మామిడి రైతుకు ఒక కేజీపై రూ.4 ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే విధంగా, పల్ప్ ఫ్యాక్టరీలు ఒక కేజీ మామిడిపై రైతుకు రూ.8 చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. అంటే ఈ సీజన్‌లో మామిడి రైతుకు ఒక కేజీపై రూ.12 లభిస్తుందని అధికారులు స్పష్టత ఇచ్చారు. ఈ మొత్తం ఆశించిన మేరకు రైతుకు గిట్టుబాటు కాకపోయినప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు అంగీకరించాల్సి వచ్చింది. ఈ మేరకు పల్ప్ ఫ్యాక్టరీలు, ర్యాంపులకు మామిడి రైతులు సీజన్‌లో 3 నెలల పాటు 4 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు తోతాపురి మామిడిని సరఫరా చేశారు. అయితే ప్రభుత్వం రైతుకు కేజీ తోతాపురి మామిడిపై చెల్లిస్తామని చెప్పిన రూ.4 ఇప్పటి వరకు చెల్లించలేదు. అలాగే పల్ప్ ఫ్యాక్టరీలు సీజన్‌లో కేజీ తోతాపురిపై రూ.8 చెల్లిస్తామని చెప్పినప్పటికీ అత్యధిక పల్ప్ ఫ్యాక్టరీలు రైతుకు ఒక కేజీ తోతాపురి మామిడిపై రూ.4 నుండి రూ.5 వరకు మాత్రమే చెల్లించడానికి సుముఖంగా వున్నాయి. మిగిలిన మొత్తం చెల్లించడానికి తాము సిద్ధంగా లేమని ఇప్పటికే పలు పల్ప్ ఫ్యాక్టరీలు మామిడి రైతులకు స్పష్టం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఫ్యాక్టరీలకు మామిడి కాయలు సరఫరా చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఫ్యాక్టరీల నుండి ఒక్క పైసా చెల్లింపులు జరుగపోవడంపై మామిడి రైతులు ఆగ్రహంతో ఉన్నారు.

## జిఎస్టీ ప్రభావంతో జోరందుకున్న వాహనాల అమ్మకాలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 24:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చే విధంగా జిఎస్టి సవరణ చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.. రాష్ట్రంలో నూతనంగా అమలైన జీఎస్టీ విధానం వాహనాల అమ్మకాలకు ఊతమిచ్చిందని, పన్ను భారం తగ్గడంతో ప్రజలు కొత్త వాహనాల కొనుగోలుకు ముందుకు వస్తున్నారన్నారు. సోమవారం ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 2,991 వాహనాలు తాత్కాలిక రిజిస్ట్రేషన్ పొందాయని తెలిపారు. వీటిలో మోటార్ సైకిళ్ల 2,352, కార్లు/క్యాబ్‌లు 241, ట్రాక్టర్లు 60, ఆటోలు 227, గూడ్స్ వాహనాలు 47, ఆటో గూడ్స్ వాహనాలు 50, ఇతర వాహనాలు 12 ఉన్నాయన్నారు ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ వేగం పెరుగుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## పెద్దశేషుని ఆశీస్సులందుకున్న సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు దేవలోకంలో వైకుంఠంలో ఆదిశేషుని శేషతల్పంపై కొలువుదీరిన వైనాన్ని గుర్తుచేస్తూ కలియుగవైకుంఠం తిరుమలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అలంకారంలో శ్రీమన్నారాయణుడు ఏడుతలల పెద్దశేషునిపై భక్తులను కటాక్షించాడు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం రాత్రి స్వామివారు ఏడుతలల స్వర్ణ శేషవాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. వాహనసేవలో సిఎం చంద్రబాబునాయుడు దంపతులు పాల్గొని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ ,అదనపు ఈఓ వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టువస్త్రాల సమర్పణకు సిఎం చంద్రబాబుకు సాదర స్వాగతం



**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కులదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు బుధవారం సాయంత్రం సిఎం చంద్రబాబునాయుడు దంపతులు తిరుమలకు వచ్చారు. ఇక్కడ గాయత్రి అతిదిగృహం వద్ద రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, వసతి కల్పన అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ఆయన బేడి ఆంజనేయస్వామి గుడి వద్దకు చేరుకున్నారు.

## శ్రీవారికి బంగారు యజ్ఞోపవీతం విరాళం



**తిరుమల, సెప్టెంబర్ 24 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలేశునికి 3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతంను బుధవారం సాయంత్రం దాత అందజేశారు. విశాఖపట్నంకు చెందిన హిందుస్థాన్ ఎంటర్ప్రైజ్ ఎండి పువ్వాడ మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు 3.860 కిలోల బరువు గల వజ్రాలు పొదిగిన స్వర్ణ యజ్ఞోపవీతాన్ని...రంగనాయకుల మండపంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కు అందజేశారు. దాతలను అభినందించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేసిన ఛైర్మన్ బిఆర్‌నాయుడు.

## వైభవంగా ధ్వజారోహణం - గరుడధ్వజపటం ఊరేగింపు



**తిరుమల,సెప్టెంబర్24ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై వేంచేసిన కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సకలదేవతలను ఆహ్వానిస్తూ బుధవారం సాయంత్రం మాఢవీధుల్లో గరుడుడు ఊరేగాడు.శ్రీవారి వాహనమైన గరుడుని చిత్రాన్ని కొత్తవస్త్రంమీద చిత్రీకరించి దీన్ని"గరుఢధ్వజపటం"అంటారు. దీన్ని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులైన శ్రీమలయప్పస్వామి, శ్రీదేవిభూదేవుల సమక్షంలో గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి నూతనకేతనాన్ని వేదపండితులు వేదమంత్రాలతో, మంగళవాద్యాలతో సాయంత్రం 5.43గంటల నుండి 6.15గంటల మధ్య బంగారు ధ్వజస్తంభంపై ఎగురవేశారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు శ్రీకారంపడింది. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం(పెసరపులగం)నివేదించారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం.ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారిని ఆలయంనుండి వెలుపలకు తీసుకువచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, సివిఎస్ఓ మురళీకృష్ణ, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, ఎంఎస్‌రాజు, శాంతారామ్, జంగా కృష్ణమూర్తి, జానకీదేవి,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి,ఆలయ అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## వైకుంఠం నుండి వేంకటాద్రిపైకి విమాన వేంకటేశ్వరుడు

### - సాలకట్ల బ్రహ్మోత్సవాల్లోప్రత్యేక ఆకర్షణ



**తిరుమల,సెప్టెంబర్ 24 ప్రభాత వార్తప్రతినిధి:** సప్తగిరుల్లోని తిరుమలలో అంగరంగవైభవంగా మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైకుంఠం నుండి విమాన వేంకటేశ్వరుడ్ని గరుత్మంతుడు తీసుకువచ్చే సైకతశిల్పం ప్రత్యేక ఆకర్షణ. దేవదేవుని బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వస్తున్న అశేషసంఖ్య భక్తుల కల్యాణవేదిక సమీపంలోని ఉద్యానవనంలో ఏర్పాటుచేసిన పలు రకాల ఫల,పుష్ప,సైకత ప్రదర్శనల్లో గరుత్మంతుడు విమానవేంకటేశ్వరుడ్ని తీసుకువచ్చే ప్రదర్శన సైకతశిల్పం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని కల్యాణవేదిక వద్ద ఈ సైకత శిల్పం భక్తిభావాన్ని పంచుతోంది. బెంగళూరుకు చెందిన కళాకారులు దీన్ని రూపొందించారు. గౌరి,నీలాంబరి ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. బుధవారం ఉదయం ఈ మహాప్రదర్శనను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి ప్రారంభించారు.

## బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పండి

### మీడియా సెంటర్ ప్రారంభంలో ఛైర్మన్ నాయుడు



**తిరుమల,సెప్టెంబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా మీడియా పనిచేస్తుందని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆశించారు. ఉత్సవాలు విజయవంతానికి మీడియా సహకారం అవసరమని అన్నారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన సకలసమాచారాన్ని అందించడంలో మీడియాపాత్ర కీలకమని, మీడియాసిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలోని రాంభగీచా అతిధిగృహం-2లో ఏర్పాటుచేసిన మీడియాసెంటర్‌ను బుధవారం ఉదయం ఛైర్మన్ బిఆర్‌నాయుడు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు,హిందూ భక్తులకు స్వామివారి వైశిష్ట్యాన్ని చాటిచెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యులు పనబాకలక్ష్మి, శాంతారాం,ఎంఎస్‌రాజు,టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమా పాల్గొన్నారు.



# పదేళ్లు నిండకుండానే ఎన్నో రికార్డులు

జెన్ ఆల్ఫా తరం వారు టెక్నాలజీని ఉపయోగించడంలోనే కాదు.. రికార్డులు సృష్టించడంలోనూ ముందుంటున్నారు. పట్టుమని పదేళ్లు నిండకుండానే చాలామంది పలు రంగాల్లో రికార్డులు సృష్టిస్తున్నారు. భారత సంతతికి చెందిన యుకె చిన్నారి **బోధనా శివానందన్** ఈ కోవకే చెందుతుంది. చదరంగంలో అద్భుతాలు సృష్టిస్తోన్న ఈ చిన్నారి పదేళ్ల వయసులోనే ఓ గ్రాండ్‌మాస్టస్ ఓడించింది. తద్వారా చిన్న వయసులోనే గ్రాండ్ మాస్టర్‌ని ఓడించి ఘనత దక్కించుకుంది. ఈ నేపథ్యంలో బోధన గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

ఆసక్తిగా గమనించడంతో.. బోధన తండ్రి శివానందని తమిళనాడులోని తిరుచ్చి. ఉద్యోగరీత్యా లండన్ వెళ్లిన ఆయన.. అక్కడే ఉంటున్నారు. ఓ రోజు తన స్నేహితుడు ఇండియాకు తిరిగి వస్తుండడంతో అతని వస్తువులు శివానందన్‌కు ఇచ్చారట. అందులో చెస్‌బోర్డ్ కూడా ఉంది. ఆ చెస్ బోర్డ్‌ని ఐదేళ్ల బోధన ఆసక్తిగా గమనించంతో తనకున్న అవగాహనతో ఆట నియామాలు వివరించారట. అలా యూట్యూబ్‌లో చెస్‌కు సంబంధించిన వీడియోలు చూపించారట. ఈ క్రమంలో చదరంగంలో ఆన్‌లైన్‌లో పలువురితో చెస్ ఆడి, విజయాలను నమోదు చేయడంతో బోధనను స్థానిక చెస్ క్లబ్‌లో చేర్పించారు.



**చిన్న వయసులోనే...** చెస్ క్లబ్‌లో చేరాక బోధన మరిన్ని మెలకువలు నేర్చుకుంది. ఆ తర్వాత వివిధ టోర్నమెంట్లలో పాల్గొని పలు విజయాలు సాధించిన ఈ చిన్నారి. పెద్ద విజయాన్ని టైటిల్‌ని సొంతం చేసుకుంది. తద్వారా పాతికేళ్ల తర్వాత ఇంగ్లాండ్‌కు ప్రపంచచెస్ ఛాంపియన్ టైటిల్ అందించిన ఘనతను దక్కించు కుంది. అంతేకాదు.. ఈ ఛాంపియణన్‌షిప్ మూడు కేటగిరి (క్లాసికల్, ర్యాపిడ్, బ్లిట్జ్)ల్లోనూ బంగారు పతాకాన్ని దక్కించుకోవడం మరో విశేషం. గతేడాది మహిళల జట్టులో చోటు దక్కించుకున్న బోధన.. బుడాపెస్ట్‌లో జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొంది. తద్వారా ఇంగ్లాండ్ తరఫున అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొన్న పిన్నవయస్కురాలిగా నిలిచింది. అదే ఏడాది రెండుసార్లు రొమేనియా చెస్ ఛాంపియన్, గ్రాండ్‌మాస్టర్‌తో జరిగిన మ్యాచ్‌ని డ్రాగా ముగించింది. తద్వారా గ్రాండ్‌మాస్టర్‌తో ఓటమి తప్పించుకుననన పిన్నవయస్కురాలిగా మరో ఘనత సాధించింది. ఇటీవలే 'బ్రిటిస్ చెస్ ఛాంపియన్‌షిప్స్'లో 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్‌ని ఓడించి పిన్నవయస్కురాలిగా మరో ఘనతను తన ఖాతాలో చేర్చుకుంది. అలాగే ఈ విజయంతో 'ఉమన్ ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ని కూడా సొంతం చేసుకుంది.

**ప్రాక్టీస్ ఇలా...**

చిన్న వయసులోనే చదరంగంలో అద్భుతాలు సృష్టిస్తోన్న బోధన.. ఎక్కువ సమయం స్కూల్‌లోనే గడుపుతుందని ఆమె తండ్రి శివానందన్ చెబుతున్నారు. భారత్‌లో లాగా అథ్లెట్లు స్కూల్‌ని స్కిప్ చేసే అవకాశం ఇక్కడ ఉండదు. తను ఉదయం 8 గంటలకు వెళితే తిరిగి సాయంత్రం 4 గంటలకు ఇంటికి వస్తుంది. ఓ గంట పాటు చెస్ ప్రాక్టీస్ చేస్తుంది. వారాంతాల్లో మాత్రం ఎక్కువ సమయం సాధన చేస్తుంది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్ సాధించడానికి తను చాలా దూరంలో ఉంది. చిన్న వయసులోనే పెద్ద విజయాలను నమోదు చేస్తుండడంతో చాలామంది బోధనను అభినందిస్తున్నారు. అయితే మేము మాత్రం సాధారణ అమ్మాయిగానే చేస్తుంటాం. ఎందుకంటే విజయం గర్వం దరిచేరితే తను నష్టపోయే అవకాశం ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

**రిషిని కలిసి..** బోధనకు పియానో ప్లే చేయడం కూడా వచ్చుట. ఒకానొక సమయంలో చెస్‌ని వదిలిపెట్టి పూర్తిగా పియానోపై దృష్టి పెట్టాలనుకుందట. కానీ, నాలుగు రోజులకే మనసు మార్చుకుని తిరిగి చెస్ ఆడడం మొదలుపెట్టిందట. తనకు ఇద్దరు కవల చెల్లెళ్లు ఉన్నారు. వారికి చదరంగమంటే అస్సలు ఇష్టముండదదట. బోధన ప్రతిభ గురించి తెలుసుకున్న అప్పటి బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్.. ఈ చిన్నారిని ప్రత్యేకంగా కలుసుకుని అభినందించారట. చిన్నవయసు లోనే ఎన్నో ఘనతలు సాధించిన బోధన తన లక్ష్యం మాత్రం గ్రాండ్‌మాస్టర్ టైటిల్ పొందడమేనని చెబుతోంది.

## నేటి అలంకరణ

# శ్రీ కాత్యాయనీ దేవి



"ఈశానాం వామాంక నివాసినీ శ్రీ కాత్యాయని దేవ్యై నమః
శరణం ప్రపద్యే కాత్యాయని మహాదేవి శంకరార్ధ స్వరూపిణి
కళ్యాణం కురుమే దేవి శివశక్తి నమోస్తుతే
శ్రీ కాత్యాయని దేవ్యై నమః
సర్వదోష ప్రశమని సర్వాలంకార సంయుతే
యావత్వాం పూజయిష్యామి తావత్వాం సుస్థిరాభవ
శ్రీ కాత్యాయని దేవ్యై నమః
భౌమవారే ప్రియే దేవి కుజదోష నివారిణి
స్కందమాత్రే స్వర్ణ రత్న మననం ప్రతిగృహ్యతాం
శ్రీ కాత్యాయని దేవ్యై నమః
దేవి దేవి మహాదేవి శంకరార్ధ స్వరూపిణి
కాత్యాయనీ మహాదేవి కైలాసాచల వాసిని
తవపూజా భక్తియుక్త చేతసాహం సదాముదా
కరిష్యామి తవప్రీత్యై మమాభీష్టం ద్రుతం కురు
గ్రహదోషాది దుర్దోశాన్ క్షిప్రం నాశయ శాంభవి
కళ్యాణం కురుమే దేవి సౌభాగ్యంచ ప్రయశ్చమే
శ్రీ కాత్యాయని దేవ్యై నమః

**అమ్మవారికి అలంకారం:** ఎరుపు రంగు వస్త్రం
**పుష్పాలు :** ఎరుపు రంగు పూలు
**నైవేద్యం:** అమ్మవారికి ఉప్పువేసి వండిన ఏడు (7) అప్పాలు
**మంత్రం:** శ్రీ కాత్యాయని దేవ్యై నమః అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.
శ్రీ కాత్యాయనీ దేవి అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**





# నిమిషాల్లో బిసి బెలే బాత్ !



కన్నడిగుల వంటల్లో మనకు బాగా నచ్చేది బిసి బెలె బాత్. తరచూ చేసి, ఇష్టంగా తింటాం కనుక ఇది మనదే అనిపిస్తుంది. అయితే.. అప్పటికప్పుడు అన్ని దినుసులనూ వేయించి, నూరాలంటే కొంచెం పెద్ద ప్రహసనమని.. పౌడర్ కొనుక్కుంటాం. అందులో నిలవుండేందుకు రసాయనాలు కలుపుతారు. అందువల్ల ఈ పొడిని ఇంట్లోనే చేసుకుందామా.. ఇది చేసేందుకు.. శనగ పప్పు, ధనియాలు 4 చెంచాల చొప్పున, ఎండుకొబ్బరి తురుము 3 చెంచాలు, మినప్పప్పు, గసగసాలు 2 స్పూన్ల చొప్పున, నువ్వులు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున ఎండుమిరపకాయలు 12, లవంగాలు 3, యాలకులు 2, ఇంగువ ముప్పావు చెంచా, మిరియాలు అర చెంచా, దాల్చినచెక్క అంగుళం ముక్క, కరివేపాకు ఒక కట్ట, పావు చెంచా మెంతులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎలా చేయాలంటే.. కడాయిలో ఆవాలు, శనగ పప్పు, మినప్పప్పు, మెంతులు, జీలకర్ర, ధనియాలను ఒక దాని తర్వాత ఒకటి చొప్పున వేసి వేయించాలి. అవి మంచి వాసన వస్తుండగా పల్లెంలోకి తీసి, నువ్వులు, గసగసాలను వేయించి తీయాలి. తర్వాత.. దాల్చినచెక్క, లవంగాలు, మిరియాలు, యాలకులకు వేయించాలి. వాటినికూడా తీసి.. కరివేపాకు, ఎండు మిరపకాయలను.. అవీ వేగాక..కొబ్బరి తురుమును వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఇంగువ జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీన్ని తడిలేని, గాలిచొరబడని సీసాలో భద్రం చేసుకుంటే సిర.. ఎప్పుడంటే అప్పుడు 'బిసిబెలెబాత్' చేసుకోవచ్చు.

# పెళ్లికి పూలు దుపట్టా!





ఒకప్పుడు పెళ్లంటే ఏ పట్టు కట్టాలా అనే తెగ వెదికేవారు. ఇప్పుడు హల్దీ, మెహందీ, పెళ్లికూతుర్ని చేయడం... ఇలా సందర్భాలు బోలెడు. ప్రతి వేడుకలోనూ ప్రత్యేకంగా కనిపించాలన్న తపనే. ముఖ్యంగా హల్దీకి సిద్ధమయ్యే విషయంలో మరీ మరీ జాగ్రత్తలు తీసుకుంటున్నారు అమ్మాయిలు. క్యాండిడ్ పిక్‌లన్నీ దొరికేది ఇక్కడే మరి. అసలే పూలంత సుకుమారం అమ్మాయిలది. కాబట్టే, కవులు సైతం ఏడు మల్లెల ఎత్తు అంటూ ఆమె అందాన్ని పొగిడారు. అలాంటమ్మాయి పూల అలంకరణలో ఇంకెంత అందంగా ఉంటుంది? ఇదిగో ఇలా దేవకన్యలా మెరిసిపోతుంది. ఒకప్పుడు హల్దీ అంటే పసుపు దుస్తులు... పూల నగలకు చోటిచ్చేవారు. ఇప్పటి వధువులు అది పాత ఫ్యాషన్ అంటూ కొట్టిపారేయడం కాదు. పసుపు రంగు వస్త్రాకు జోడిగా కోటుగానో, చీర, లెహంగాలను చుట్టేస్తోనో, టాజిల్స్ లేదంటే ఓణీలానో పూలకు చోటిచ్చేస్తున్నారు. గులాబీ, మల్లె, చామంతి, బంతి, జాజి, విరజాజి, బటన్ డైసీ.. ఇవీ అవీ అని కాదు.. సీజన్‌కి తగనగ పూలతో దుస్తులు డిజైన్ చేయించుకుంటున్నారు. అలాంటి డిజైన్లే ఇవన్నీ. తాజా పూలల్లో ప్రకృతి సౌందర్యమంతా సొంతం చేసుకున్నట్టు వధువులూ అందంగా మెరిసిపోతున్నారు. కాబట్టే, హల్దీ వేడుకల్లో వీటికే ఇప్పుడు ఆదరణంతా. మీరూ పెళ్లి పీటలెకనకబోతున్నార? అయితే ప్రయత్నించేయండి మరి.





## నేడు అట్ల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఐదవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను నాలుగు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.
ఈ రోజు నైవేద్యం : వరిపిండితో చేసిన అట్లు.

## చెలి చిట్కా

పెదవులు కొరికే అలవాటు వలన పెదవి ఎండి పోయి నట్లుగా కనిపిస్తుంది

# వృద్ధాశ్రమంలో నవ్వుతూ బతకండి!

**వ్యథ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**


**ప్రశ్న:** నేను నలుగురు బిడ్డలు ఉన్న అనాధను. కోట్ల ఆస్తి సంపాదించి ఇచ్చినా కూడు పెట్టేవారు లేరు. నాతో నేను బతుకుతూ, పరాయి పనిమనిషి తోడుగా బతుకుతున్నాను. మా రోజుల్లో పిల్లలే సంపద అనే భావన ఉండేది. అందుకే ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలను కనిపెంచాను. నేను మొదటి శ్రేణి విద్యార్థిని అయినా నా పిల్లలకు సరిగా చదువు అబ్బలేదు. నేను పదవతరగతిలో మా స్కూలు టాపర్‌ను. గొప్ప చదువులు చదవాలని ఆశ ఉన్నా, సంపన్న కుటుంబంలో పుట్టినా ఆ కోర్కె తీరలేదు. నాలాగే పదవతరగతి చదివిన భూస్వామి కొడుక్కిచ్చి నా పెళ్ళి చేశారు. అతనికి స్థిరత్వం, చొరవ, తెలివితేటలు తక్కువ. అయినా అతన్నే దైవంగా భావించి రాత్రి పగలు కష్టపడి వ్యవసాయం చేయించాను. మా ఆస్థిని రెట్టింపు చేశాను. ఇద్దరు కూతుళ్ళు పదవతరగతి ఫెయిలయ్యారు. ఇక చదవలేమని, చదువువద్దని మొండికేశారు. ఇక చేసేది లేక మంచి సంబంధాలు చూసి పెళ్ళి చేశాము. పెద్ద అబ్బాయి అతికష్టం మీద ఇంటర్ వరకు చదివాడు. రెండవ వాడిని డొనేషన్ కట్టి ఇంజినీరింగ్‌లో చేర్పించాము. వాడు చదువు మానేసి తిరుగుళ్ళు నేర్చుకున్నాడు. మా కులం కాని అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అయినా నా భర్తను బలవంతంగా ఒప్పించి కొడుకు కోడల్ని ఆదరించాము. తరువాత పెద్దవానికి ఒక కలిగినింటి అమ్మాయిని తెచ్చి పెళ్ళి చేశాము. నలుగురు పిల్లలకు ఆస్తులు పంచి ఇచ్చాము. నా భర్త ముందు జాగ్రత్తగా నా పేరుతో మూడు అంతస్తుల మేడ కట్టించాడు. పదేళ్ళ క్రితం నా భర్త క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. మావారు చనిపోయిన తరువాత మా బిడ్డల పరిస్థితి అర్థం అయ్యింది. ఎవరికి వారు రహస్యంగా నా పేరున ఉన్న ఇల్లు రాయించుకోవాలని, నగలు తీసుకోవాలని ప్రయత్నించారు. ప్రేమ నటించారు. పిల్లలను నమ్మి ఆస్తి, నగలు పోగొట్టుకుంటే బతుకు ఎలా ఉంటుందో మా అమ్మమ్మను చూసి గ్రహించాను. ఆమెకు నలుగురు కోడుకులు మా అమ్మ ఒక్కతే కూతురు. ఆమె చివరి రోజుల్లో తన పేర ఉన్న ఆస్తి నగలు మా అమ్మకు ఇచ్చేసింది. అయితే స్వార్థ పరురాలైన మా అమ్మ తన తల్లికి బతికి ఉండగానే నరకం చూపింది. అందుకని నేను నాపేరుతో ఉన్న రెండు కోట్ల విలువైన ఇల్లు, 50 సవర్ల బంగారం ఎవరికీ ఇవ్వలేదు. దీనితో అందుకు పిల్లలు అలిగి మా ఇంటికి రావడం మానేశారు. రెండు అంతస్తుల్లో వచ్చే అద్దెతో ఒక పనిమనిషి తోడుతో బతుకుతున్నాను. నా వయస్సు 70 ఏళ్ళు. ఇంకా బతకాలని ఆశలేదు. చావడానికి ధైర్యం చాలడం లేదు. మనశాంతితో చివరి రోజులు గడవడానికి మార్గం చెప్పండి.

**-ఒక సోదరి, శ్రీకాళహస్తి**



**జవాబు:** అమ్మా మీ పరిస్థితికి జాలిపడుతున్నాను. ఇప్పటి పిల్లల్లో కొందరు మానవత్వం మరచి ప్రవర్తిస్తున్నారు. ఎంత డబ్బు, సంపద వున్నా తృప్తి లేకుండా అడ్డదారుల్లో సంపాదించాలని తపిస్తున్నారు. ఆధునిక జీవన విధానాలు, ప్రమాణాలు, సంస్కృతిలో వస్తున్న మార్పే ఇందుకు కారణం. మీరు ప్రకృతిని ఆదర్శంగా తీసుకుని, మారుతున్న సమాజాన్ని గమనించి మీకు మీరే, మీతో మీరే అన్నట్టు బతకడం నేర్చుకోండి. మీ ఆరోగ్యం ఎలా ఉందో తెలపకపోయినా, వయస్సును బట్టి వృద్ధాప్య సమస్యలు ఉంటాయని భావిస్తున్నాను. ఈ వయస్సులో ఒంటరిగా ఉండటం అంత శ్రేయస్కరం కాదు. మీ వద్ద నగల కోసం ఎవరైనా దురాగం చేయవచ్చు. యే అర్ధరాత్రో అపరాత్రో ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి ఏదైనా వృద్ధాశ్రమంలో చేరిపొండి. మీ నగలు, ఇంటి అద్దెద్వారా వచ్చే డబ్బుతో వృద్ధాశ్రమంలో హాయిగా బతకవచ్చు. నలుగురి మధ్య నవ్వుతూ హాయిగా బతకడానికి ప్రయత్నం చేయండి. కన్న బిడ్డలు చూడలేదన్న సెంటిమెంటుతో బాధపడడం మానేయండి. మీ మరణానంతరం ఇల్లు ఏమి చేయానుకుంటున్నారో వీలునామా రాసి పెట్టండి.

# కాబోయే అమ్మ జాగ్రత్తలు



గర్భధారణ... ఈ తొమ్మిది నెలల ప్రయాణంలో ప్రతి రోజూ కీలకమే. అయితే, ఎన్ని జాగ్రత్తలు. సుకున్నా సరే రకరకాల కారణాలతో గర్భిణుల్లో జ్వరం, ఒళ్లు నొప్పులు... వంటివి స్తుంటాయి. అయితే, వీటి చికిత్సకు ఉపయోగించే పారాసిటమాల్ టాబ్లెట్ల విషయంలో గ్రత్తగా ఉండాలని చెబుతున్నాయి తాజా బీఎమ్సీ ఎన్విరాన్మెంటల్లోని అధ్యయనాలు, టిలో వాడే అసిటమినోఫెన్ అనే రసాయనం... శిశువుల్లో ఆటిజం, ఏడీహెచ్ఎ వంటి వ్యారోడెవలప్మెంటల్ డిజార్డర్ల(ఎన్డీడీ)కు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రిశోధకులు దీనికోసం శాస్త్రవేత్తలు లక్షమంది నుంచి డేటాను తీసుకొన్నారు. మునుపటి "ధ్యయనాలనూ విశ్లేషించారు. ప్రెగ్నెన్సీ సమయంలో ఈ అసిటమినోఫెన్ రసాయనం ఉన్న కాబ్లెట్లు వాడిన వారి పిల్లల్లో తరవాత కాలంలో ఎన్డీలు వచ్చే ముప్పు పెరిగినట్లు పెర్తించారు. అందుకే, వైద్యుల పర్యవేక్షణలో దీన్ని తక్కువ రోజులు వాడాలని, మోతాదు కూడా తక్కువగా ఉండేట్లు చూసుకోవాలని సూచిస్తున్నారు పరిశోధకులు.

# ఇంట్లో తమలపాకు ..

**హృదయాకారంలో పచ్చగా నిగనిగలాడే తమల పాకులు తెలియనివారుండరంటే అతిశయోక్తి కాదేమో, వీటికి ఔషధగుణాలే కాదు, సాంస్కృతిక ప్రాధాన్యమూ ఎక్కువే. మరి ఇంకేం, దీన్ని పెంచే విధానమే కాదు, మరెన్నో ఆసక్తికర విషయాలూ తెలుసుకుందామా!**

తమలపాకుల్నే నాగవల్లి ఆకులనీ పిలుస్తారు. దక్షిణాసియా మొత్తం విరివిగా కనిపించే ఈ మొక్కను ఒక్కసారి నాటితే చాలు ఏళ్లు బతికేస్తుంది. దీన్ని ఆంగ్లంలో బీటల్ అని పిలుస్తారు. ఇది తమిళంలో వెట్టిల అనే పదం నుంచి వచ్చింది. దీనికి మూలం పోర్చుగీసు భాషట. తమలపాకుల్ని ఉత్తర భారతంలో పానా ఆకులుగా పిలుస్తారు. హిందూ సంస్కృతి పూజల్లో, శుభ సందర్భాల్లో వీటిది అగ్రస్థానం. ఈ మొక్కను నాటడానికి నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. అయితే, నేల పొడిబారకుండా తేమగా ఉంచుకోవడమూ ముఖ్యమే. కొద్దిగా ఆమ్లతత్వం ఉంటే ఇవి చక్కగా ఎదుగుతాయి. ఇది పెప్పర్ కుటుంబానికి చెందినది కావడంతో మాస్ పోల్స్, ఎత్తైన చెట్లు, గ్రిల్స్ వంటివాటిపైకి సులువుగా ఎగబాకుతుంది.




**సులువుగా పెరుగుతుందిలా...** తమలపాకు మొక్కను నాటితే ఎక్కువ శ్రద్ధ పెట్టాలేమా అన్న భయం అక్కర్లేదు. దీన్ని పెంచేందుకు నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. నీళ్లు రోజు పోయాలి. తేమ నిలిచి ఉండేందుకు మొక్క చుట్టూ ఉన్న మట్టిలో కోకోపీట్ కలిపితే సరి. దీనికి ప్రత్యక్ష సూర్యకాంతి అవసరం లేదు. నీడలోనూ ఆరోగ్యంగానే ఎదుగుతుంది. తమలపాకు మొక్కకు ఎరువుల అవసరం పెద్దగా లేకపోయినా పెద్దగా, నాణ్యంగా ఆకులు రావాలంటే మాత్రం ప్రతి ఇరవై రోజులకోసారి నైట్రోజన్ ఎక్కువగా ఉండే ఫెర్టిలైజర్‌ని వేయాలి. దీన్ని కొమ్మ కత్తిరింపుల ద్వారానూ పెంచుకోవచ్చు. ఎండిన కొమ్మలు, కింది భాగంలో ఉన్నవి తీసేస్తూ ఉంటే పైవి నిగనిగలాడుతూ వస్తాయి. ఇక, చీడపీడల విషయానికి వస్తే తెల్లదోమ కనిపిస్తే.. చెంచా వేపనూనెను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరి. ఎక్కడైనా ఆయిలీ ప్యాచెస్ కనిపిస్తే ప్రూనింగ్ చేసేయండి చాలు.



**ఎన్నెన్నో ప్రయోజనాలు :** తమలపాకుల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ,సి,లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఫైబర్ కూడా ఎక్కువే నూనెలు, ఇతర పదార్థాలు ఆక్సీకరణకు గురై చెడిపోవడాన్ని ర్యాన్సిడిటీ అంటారు. ఈ ప్రక్రియను తమలపాకు అడ్డుకుంటుంది. నువ్వుల నూనె, ఆవనూనె, వేరుశనగనూనెలు పాడవకుండా వాటిల్లో ఓ తమలపాకు వేసి నిల్వ చేస్తే సరి.

25-09pg10exHMNWJQERG.qxd:25-09pg10exHMNWJQERG.qxd 1/1/02 7:48 AM Page 1






# ఆసియా కప్ మాదే
## షాహీన్ అఫ్రిది

**దుబాయ్, సెప్టెంబర్ 24:** పాకిస్తాన్ టీ20 జట్టు ఫామ్‌లో లేదన్న వార్తలను ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిది తోసిపుచ్చారు. తాము ఇంతకు ముందు ఆడిన నాలుగు సిరీస్‌లలో ఒకటి మినహా అన్నింటా గెలిచామని గుర్తుచేశారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆసియా కప్ కైవసం చేసుకుంటామని అఫ్రిది ధీమా వ్యక్తం చేశారు. ఆసియా కప్ సూపర్-4లో భాగంగా మంగళవారం శ్రీలంకపై పాక్ విజయం సాధించింది. 3 వికెట్లతో రాణించి జట్టును విజయతీరాలకు తీసుకెళ్లడంలో షాహీన్ అఫ్రిది కీలక పాత్ర పోషించారు. వరుసగా టీ20 ఆసియా కప్ ఫైనల్స్ ఆడిన వారి విజయాలలో అఫ్రిది ఒకరు. 13ఏళ్ల తర్వాత తొలిసారి ఆసియా కప్ టైటిల్‌ను సాధించాలనే తపనతో జట్టు ఉందని, ఎవరినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా పాక్ జట్టు ఉందని షాహీన్ అఫ్రిది పునరుద్ఘాటించారు. "తాము గత డజనుకు పైగా ఆడిన మ్యాచ్‌లలో చాలా వరకు గెలిచాం. పటిష్ట జట్లపై గెలవలేదనేది మాత్రం నిజమే, కానీ ఇటీవలి మ్యాచ్‌లలో చాలా వరకు గట్టిపోటీ ఇస్తునాం. ముక్కోణపు సిరీస్ గెలవడానికి సిద్ధంగా ఉన్నాం. తాము గెలిచాం. అలాగే ఆసియా కప్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం, ఆదిశగా దృష్టి సారించి సఫలీకృతమవుతాం" అని షాహీన్ అఫ్రిది ఆశాభావం వ్యక్తం చేశారు.




# రెస్ట్ కావాలంటూ బిసిసిఐకి అయ్యర్ లేఖ

**ముంబై, సెప్టెంబర్ 24:** ఆస్ట్రేలియా-ఏ జట్టుతో అనధికార టెస్టు మ్యాచ్ సిరీస్ కోసం భారత్-ఏ జట్టుకు శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. తొలి టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో టెస్టు ప్రారంభం కానున్న వేళ, అయ్యర్ బీసీసీఐకి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఐపీఎల్‌లో తన మార్క్ కెప్టెన్సీతో ఆకట్టుకున్న శ్రేయాస్ అయ్యర్ టీ20ల్లో, టెస్టుల్లో పునరాగమనం కోసం ఎదురుచూస్తున్నాడు. అక్టోబర్ నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌తో అతడు జట్టులోకి వస్తాడని అభిమానులు ఆశించారు. కానీ, అనూహ్యంగా అయ్యర్ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తనకు కొంచెం బ్రేక్ కావాలని బీసీసీఐకి లేఖ రాశాడు. అతడిని అభ్యర్థనకు బోర్డు ఆమోదం తెలిపింది. దాంతో వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ జట్టును నడిపించనున్నాడు. అయితే, ఫిట్‌నెస్ సమస్యలతోనే అయ్యర్ బ్రేక్ తీసుకోవాలని భావించినట్లు సమాచారం.

# యూఎస్ క్రికెట్ బోర్డుపై ఐసిసి వేటు
## -సభ్యత్వంపై సస్పెన్షన్ విధింపు

**లండన్, సెప్టెంబర్ 24:** అమెరికా క్రికెట్ బోర్డుపై ఐసీసీ వేటు వేసింది. యూఎస్ఏ క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్ హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్ఏ క్రికెట్ బోర్డు వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2028లో లాస్‌ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉంది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథనయంలో యూఎస్ఏ క్రికెట్ బోర్డుపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. ఐసీసీ బోర్డు మంగళవారం వర్చువల్‌గా సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొంది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జట్టు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ తెలిపింది.

# గోల్ఫ్ ఇండియా చాంపియన్‌గా వీర్ అహ్లావత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** గోల్ఫ్ ఇండియా చాంపియన్‌షిప్‌గా భారత యువ క్రీడాకారుడు వీర్ అహ్లావత్ నిలిచాడు. బుధవారం ఢిల్లీ గోల్ఫ్ క్లబ్ (డీజీబీ)లో జరిగిన ఫైనల్‌లో అద్భుతంగా రాణించాడు. డీజీసీలో త్వరలో జరుగనున్న 4 మిలియన్ డాలర్ల డీపీ వరల్డ్ ఇండియా చాంపియన్‌షిప్‌పై దృష్టి సారించాడు. ఇండియా చాంపియన్‌గా నిలిచిన 29ఏళ్ల వీర్ అహ్లావత్ మీడియాతో మాట్లాడుతూ... 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్ నాకొక ప్రత్యేక వేదిక. చిన్నప్పటి నుండి ఇక్కడే ఆడాను. గోల్ఫ్ కోర్సు ప్రతి మూల నాకు తెలుసు. ఉత్తమ రౌండ్ 8-అండర్' అని తెలిపారు. ప్రస్తుతం డీపీడబ్ల్యూటీ స్టాండింగ్స్‌లో 141వ స్థానంలో ఉన్న అహ్లావత్ తన ఆట తీరును మెరుగుపరుచుకుని టాప్-115లోకి ప్రవేశిస్తేనే, వరల్డ్ చాంపియన్‌షిప్‌లో అవకాశాలుంటాయి. మిస్ అయితే, వచ్చే సీజన్ వరకు చాన్స్ కోసం ఎదురుచూడాల్సి ఉందని వీర్ అహ్లావత్ అంగీకరించాడు.



# యువ భారత్ జట్టు భళా
### ఆస్ట్రేలియాపై 51 పరుగుల తేడాతో ఘనవిజయం
### వైభవ్ సూర్యవంశీ విధ్వంసం
### అత్యధిక సిక్సర్లతో ఆల్‌టైమ్ రికార్డు
### 2-0తో వన్డే సిరీస్ టీమిండియా కైవసం

**బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా), సెప్టెంబర్ 24:** ఆతిథ్య ఆస్ట్రేలియాపై భారత్ అండర్-19 జట్టు ఘనవిజయం సాధించింది. బుధవారంనాడిక్కడ జరిగిన రెండో వన్డేలో 51 పరుగుల తేడాతో ఆసీస్‌ను మట్టికరిపించింది. ఈ విజయంలో సూర్యవంశీ, కీలక పాత్ర పోషించారు. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో 2-0తో భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అండర్-19 వన్డేల్లో మెరుపు హాఫ్ సెంచరీ చేయడంతోపాటు అత్యధిక సిక్స్‌లు బాదిన క్రికెటర్‌గా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. సూర్యవంశీ తుపాన్ ఇన్నింగ్స్ ఆడి 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ చేసరీ నమోదుచేశాడు. మొత్తంగా వైభవ్ 68 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, భారత్ ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.4 ఓవర్లలో 300 పరుగులు చేసింది.
భారత జట్టులో సూర్యవంశీ 70, విహాన్ మల్హోత్ర 70, అభిజ్ఞాన్ కుందు 71 పరుగులు చేశారు. అనంతరం 301 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు చతికిలపడింది. 18.5 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 63 పరుగులు చేయగా, ఆ తర్వాత వరుసగా రెండు వికెట్లను జారవిడుచుకుంది. ఆస్ట్రేలియా 109 పరుగులు చేరేటప్పటికి ఆరు వికెట్లు కోల్పోయింది. జాయ్‌డెన్ డ్రాపర్ - ఆర్యన్ శర్మ ఆచితూచి ఆడుతూ ఏడో వికెట్‌కు 112 పరుగులు జోడించారు. 47.2 ఓవర్లలో 249 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో డ్రాపర్ 101, ఆర్యన్ శర్మ 38 ఆయుష్ మాత్రే 27 పరుగులు చేశారు.




# ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో మనోళ్లు టాప్
### బౌలర్లలో వరుణ్ చక్రవర్తి.. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ
### ఆల్‌రౌండర్‌గా హార్దిక్ అగ్రస్థానం

**దుబాయ్, సెప్టెంబర్ 24:** ఐసీసీ తాజాగా ప్రకటించిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత జట్టు, టీమిండియా క్రీడాకారులే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. టీ20ల్లో భారత్ జట్టు నంబర్ 1 స్థానంలో ఉంది. టీ20ల్లో టీమిండియా ప్లేయర్ అభిషేక్ శర్మ నంబర్-1లో ఉండగా, తిలక్ వర్మ 3వ స్థానానికి ఎగబాకాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి నం.1 స్థానంలో కొన సాగుతున్నాడు. ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా నం.1 స్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ తన అగ్ర స్థానాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా ఇప్పుడు రేటింగ్ పాయింట్లలో 900 మార్కును దాటాడు. అభిషేక్ శర్మ 900 పాయింట్ల మార్కును దాటిన మూడవ భారతీయ బ్యాటర్‌గా నిలిచాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ 912 రేటింగ్ పాయింట్లతో అత్యధిక పాయింట్ల రేటింగ్‌ను కల్గి ఉన్నాడు. విరాట్ కోహ్లీ 909 పాయింట్లతో ఉన్నాడు. బౌలర్ల విభాగంలో వరుణ్ చక్రవర్తి 747 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక టీమిండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపరుచుకుని 791 రేటింగ్స్‌తో 3 స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఆరుస్థానాలు ఎగబాకి అగ్రస్థానంలో నిలిచాడు. ఇలా టాప్-10లో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు.

# డాలర్ వర్సెస్ రూపాయి
## మరోసారి క్షీణించిన భారత్ కరెన్సీ

**ముంబయి, సెప్టెంబరు 24:** విదేశీ కరెన్సీ మార్కెట్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు కనిష్టానికి పడిపోయాయి. 0.52శాతం క్షీణించి 88.79 రూపాయలవద్ద స్థిరపడింది. విదేశీ ఫండ్ ఇన్వెస్టర్లు తమ సొమ్ములు విత్‌డ్రాచేసుకోవడం ఒక ఎత్తయితే అమెరికా సుంకాలు కూడా కొంతమేర ఒత్తిడికి గురిచేసాయి. హెచ్‌వన్‌బి వీసా ఫీజులు పెంపు కూడా రూపాయి మారకంపై ప్రభావంచూపించింది. ఎందుకంటే సేవలరంగం, ఎగుమతుల రంగం,విదేశీ జమలపరంగా కూడా డాలర్‌పటిష్టం అయి రూపాయి కనిష్టానికి చేరింది. అంతకుముందు ఈనెల 11వ తేదీ 88.47 వద్ద ట్రేడింగ్ జరిగింది. ట్రేడర్లు రూపాయిపై ఒత్తిడి ఇలాగే కొనసాగు తుందని రూ.90కి చేరినా ఆశ్చర్యంలేదని త్వరలోనే నమోదవుతుందని కూడా చెపుతున్నారు. బుధవారం 13 పైసలు క్షీణించి ట్రేడింగ్ ప్రారంభం అయిన రూపాయి ఇంట్రాడేలో 88.82వద్దకు చేరింది. చివరకు ట్రేడింగ్‌ముగిసే సమయానికి 51 పైసలు క్షీణించి 88.79రూపాయలుగా నమోదయింది. విదేశీ ట్రేడర్ల అంచనాలనుచూస్తే వీసా ఫీజు పెంపు, సుంకాలు వంటివి విదేశీ జమల్లో వృద్ధిని కట్టడిచేసాయి. అంతేకాకుండా



సేవలరంగ ఎగుమతులను కూడా తగ్గించాయని అందువల్లనే రూపాయిపై ఒత్తిడి పెరిగిందని చెపుతున్నారు. దేశీయ ఐటి కంపెనీలనుంచే 60శాతం రెవెన్యూ అందుతుంది. జనవరి నుంచి ఆగస్టు మధ్యకాలంలో కార్పొరేట్ కార్యకలాపాలు డాలర్/రూపాయి విలువల్లో 70శాతంపెరిగి 73 బిలియన్ డాలర్లకు చేరాయని ట్రేడర్ ఒకరు చెప్పారు. అదే 2020లో ఈ మార్కెట్ 20 బిలియన్లకంటే తక్కువ ఉంది.
2025నాటికి గణనీయంగా వృద్ధిని నమోదుచేసింది. ఆర్బీఐ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నదని, అందువల్లనే ప్రత్యేకకౌంటర్ ఇంకా ప్రారంభించలేదని ప్రైవేటు బ్యాంకర్లు చెపుతున్నారు. దీనికితోడు 50శాతం సుంకాలు అమెరికా ఎగుమతులపై ప్రారంభం కావడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. ఇక బ్రెంట్‌ముడిచమురు చూస్తే 0.41శాతంపెరిగి బ్యారెల్ ఒక్కింటికి 66.84 డాలర్లుగా నడిచింది.ఫ్యూచర్ మార్కెట్లకు అయితే బ్యారెల్‌కు 70డాలర్లకు మించి లేదు.




# రిలయన్స్ బ్లాక్‌రాక్ కొత్త ఫండ్ లాంచ్!

**ముంబయి, సెప్టెంబరు 24:** రిలయన్స్‌అనుబంధ సంస్థ జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, సింగపూర్ కంపెనీ బ్లాక్‌రాక్ అడ్వైజర్స్ సింగపూర్‌సంస్థలు సంయుక్తంగా జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ అసెట్ కంపెనీని ప్రారంభించడంతోపాటు కొత్త మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ తీసుకొచ్చాయి. తొలి యాక్టివ్ ఈక్విటీ స్కీం జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ప్రారంభించింది. సబ్‌స్క్రిప్షన్ కోసం ఇది ఓపెన్ అయింది. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 7 వరకు న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఒ) కోసం అందుబాటులో ఉండనుంది. అలాట్‌మెంట్ జరిగిన 5 రోజుల తర్వాత మళ్లీ రెగ్యులర్‌గా యూనిట్ల కొనుగోలు కోసం అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేసింది. జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ అనేది ఓపెన్ ఎండెడ్ డైనమిక్ ఈక్విటీ స్కీమ్. ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. వేర్వేరు మార్కెట్ క్యాపిటలైజేషన్ ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మెరుగైన రాబడి అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఇది డైరెక్ట్ ప్లాన్ గ్రోత్ ఆప్షన్‌తో వస్తుంది. ఇక్కడ ఎగ్జిట్ లోడ్ ఆప్షన్ లేదు. కనీస లంప్‌సమ్ పెట్టుబడి మొత్తం లేదా స్విచ్ ఇన్ సొమ్ము రూ. 500 ఉంటే సరిపోతుంది. ఆపైన ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు ఛాన్స్ ఉంటుంది. సిప్ విధానంలో కూడా కనీసం రూ.500తో చేరొచ్చు. కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. పోర్ట్‌ఫోలియో పరంగాచూస్తే 65నుంచి 100 శాతం వరకు ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో మార్కెట్ క్యాప్‌తో సంబంధం లేకుండా ఇన్వెస్ట్ చేస్తుంది. 0-35 శాతం వరకు డెట్, మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. ఇంకా 010 శాతం వరకు రీట్స్, ఇన్విట్‌లలో లో పెట్టుబడి పెడుతుంది. ఈ పథకం పనితీరుకు కొలమానంగా ఉంది. తన్వీ కచేరియా, సాహిల్ చౌధరీ ఈ ఫండ్ మేనేజర్లుగా ఉన్నారు.

వాణిజ్యం



# నాలుగో రోజూ మార్కెట్లకు తప్పని నష్టాలు
### హెచ్‌వన్‌బి వీసా ఫీజు పెంపు ఎఫెక్ట్

**ముంబయి, సెప్టెంబరు 24:** దేశీయ ఈక్విటీసూచీలు బుధవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. వరుసగా నాలుగోరోజు కూడా వివిధ రంగాలు ఒత్తిళ్లకు లోనయ్యాయి. యుఎస్ హెచ్1బి వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులే ఇందుకు కారణం అని అంచనా. ఎక్కువ స్టాక్స్ క్షీణించాయి. విదేశీ ఇన్వెస్టర్లు తమతమవాటాలను విత్‌డ్రాచేసుకోవడంతో అమ్మకాలు పెరిగాయి. దీనితో నిఫ్టీ కూడా 25,100 స్థాయికి దిగువన ట్రేడింగ్ ముగించింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 386.47 పాయింట్లు క్షీణించి 81,715.63 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 112.60 పాయింట్లు క్షీణించి 25,056.90 పాయింట్లవద్ద స్థిరపడింది. వరుసగా నాలుగురోజుల్లో కూడా నిఫ్టీ, సెన్సెక్స్‌లు తిరోగమనంలోనే ఉన్నాయి. సెన్సెక్స్ 1.56శాతం, నిఫ్టీ 1.44శాతం దిగజారాయి. ఇక మిడ్‌క్యాప్‌సూచీ 0.51శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.85శాతం పతనం అయ్యాయి. వివిధ విభాగ సూచీలపరంగా నిఫ్టీ ఎఫ్ఎంసిజి 0.18శాతం, పిఎస్‌యు బ్యాంక్ సూచీ 0.26శాతం నిఫ్టీ 50సూచీలో పెరిగాయి. అలాగే నిఫ్టీ రియాల్టీ 2.49శాతం, ఆటో సూచీ 1.15శాతం, ప్రైవేటు బ్యాంకు సూచీ 0.86శాతం నిఫ్టీలో క్షీణించాయి. భారత్ పదేళ్ల బెంచ్‌మార్క్ బాడ్లు0.25శాతం పెరిగి కూపన్‌రేటు 6.483కి చేరింది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 88.73గా చెలామణి అయింది.ఎంసిఎక్స్‌గోల్డ్ ఫ్యూచర్స్ అక్టోబరు 3వ తేదీనాటికి 0.54శాతంపెరిగి 1,13,221గా నమోదయింది. అమెరికా పదేళ్ల బాండ్ల రిటర్నులు 0.12శాతం దిగజారాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు 62 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 68.25గా నమోదయింది. గ్లోబల్ మారెనకట్లపరంగాచూస్తే ఐరోపా మార్కెట్లు క్షీణిస్తే ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. ఎస్అండ్‌పి 500 0.55శాతం క్షీణించింది. నాస్‌డాక్ కాంపో.ఇట్ ఒకటిశాతం క్షీణిస్తే డౌజోన్స్ ఇండస్ట్రియల్ సగటు 88.76 పాయింట్లు క్షీణించింది.

# హిండెన్‌బర్గ్ ఆరోపణలు మొత్తం భారత్ కార్పొరేట్‌పైనే దాడి
### -ఛైర్మన్ గౌతమ్ ఆదానీ



**ముంబయి, సెప్టెంబరు 24:** హిండెన్‌బర్గ్ రీసెర్చినివేదిక పేరిట విడుదలచేసిన నివేదిక కేవలం ఒక్క ఆదానికే పరిమితం కాదని మొత్తం భారత భారీ వ్యాపార సంస్థలపై జరిగిన దాడి అని ఆదాని ఛైర్‌పర్సన్ గౌతమ్ ఆదాని పేర్కొన్నారు. వాటాదారులకు ఆయన బుధవారం లేఖరాసారు. సెబీ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించలేకపోయిందని చెపుతూ ఆదానికి క్లీన్ చిట్ ఇచ్చినతర్వాత ఆదాని షేర్లు ఒక్కసారిగా 40 వేలకోట్లుపెరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వాటాదారుల్లో విశ్వాసం పెంపొందించేందుకు గౌతమ్ ఆదాని అందరికీ లేఖలురాసారు. హిండెన్‌బర్గ్ నివేదిక మా సంస్థ సుపరిపాలనను ప్రశ్నించిందని, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న భారత కార్పొరేట్లను సవాల్‌చేసినట్లుగా ఉందని ఆదాని పేర్కొన్నారు. హిండెన్‌బర్గ్ విడుదలచేసినివేదికతో ఆదాని గ్రూప్‌షేర్లు 150 బిలియన్ డాలర్లమేర క్షీణించాయి. ఇపుడు సెబి క్లీన్‌చిట్‌తో మళ్లీ అన్ని కంపెనీలు పుంజుకున్నాయి. సెబీ క్లీన్‌చిట్‌తో ఆదాని గ్రూప్ కంపెనీల్లోకొనసాగుతున్న సుపరిపాలన వ్యవస్థకు క్లీన్‌చిట్ అచ్చినట్లయిందని కంపెనీ కార్యకలాపాలు మరింతపారదర్శకంగా నిర్వహిస్తూ స్థిరమైన పెట్టుబడులు ఆహ్వానిస్తామని వాటాదారుల సొమ్ము పరిరక్షణ తమ తక్షణ కర్తవ్యమని గౌతమ్ అన్నారు. ఉద్యోగులకు పంపించిన సందేశాల్లో ఆదాని మన కంపెనీలపై హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలు లక్ష్యనిర్దేశిత, భిన్న కోణాలనుంచి మూకుమ్మడి దాడిచేసినట్లుగా ఉందని అన్నారు. అయితే సంక్షోభంలో కంపెనీ స్టాక్ ఎలాంటి ఒడిదొడుకులకు లోనుకాకుండా చూడటంలో సిబ్బంది పాత్ర మరువలేనిదని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు

**కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి -మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన -బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం -బియ్యం బస్తాలతో అమ్మవారి గర్భగుడి అలంకరణ**

విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 148 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడవడవ రోజైన బుదవారం అమ్మవారు కాశీ అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారురుఝామున మూలవిరాట్ కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు మరియు వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మొత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా కాశీ అన్నపూర్ణాదేవి రూపంలో 11వ పేజీలో

# దివ్యాంగుడుకు అండగా నిలిచిన హెూం మంత్రి అనిత



నక్కపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఒక దివ్యంగుడుకు మోటార్ ట్రై సైకిల్ అందజేసి మానవత్వానికి మరోసారి నిదర్శనంగా నిలిచారు. పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు సుంకర ఆనంద్ కు ఆమె ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందజేశారు. చిన్నతనం నుండి శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న ఆనంద్, కూరగాయలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి అనిత ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆయనకు మాటిచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేటట్లు రాష్ట్ర హెూంమంత్రి అనిత ఆనంద్ కుటుంబానికి అండగా నిలిచారు. పరిస్థితిని చూసిన మంత్రి చలించి, తన సొంత నిధులతో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ కొనుగోలు చేసి అందజేయడమే కాకుండా, కొంత నగదు సహాయం కూడా చేశారు. నక్కపల్లి క్యాంప్ 11వ పేజీలో

# మాజీ సీఎం జగన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ జిల్లా నేతలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వైస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం కేంద్ర పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా విశాఖ జిల్లా నేతలు ఆయన్ని కలిశారు. జగన్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో విశాఖ పట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు తదితరులు వున్నారు.



## ముంబై పోర్ట్ చైర్‌పర్సన్‌గా డా.ఎం.అంగముత్తు

# విశాఖ పోర్టు చైర్ పర్సన్‌గా అదనపు బాధ్యతలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ డా ఎం. అంగముత్తు ను ముంబై పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ గా నియమిస్తూ కేంద్ర పోర్టులు నౌక జల రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ముంబై పోర్ట్ చైర్ పర్సన్ గా ఆయన న బాధ్యతలు స్వీకరించారు. డా. ఎం. అంగముత్తు 09.05.2023 నుండి 22.09.2025 వరకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ గా సేవలందించారు. ఆయన పదవీకాలంలో, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఎ)కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. వరల్డ్ బ్యాంక్ ప్రదానం చేసిన కంటెయినర్ పోర్ట్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ అవార్డ్స్‌లో 19వ స్థానం దక్కించుకుంది.విశాఖపట్నం పోర్ట్ చరిత్రలోనే గరిష్టంగా 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహించడం ద్వారా మరో మైలురాయి సాధించింది.

రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల సమన్వయంతో పోర్ట్ అభివృద్ధితో పాటు విశాఖపట్నం నగర సుందరీకరణకూ ప్రాధాన్యతను ఇచ్చారు. ఆయన చైర్ పర్సన్‌గా ఉన్న సమయంలో పలు ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారు. పార్కులు, రోడ్లు, మీడియన్ల అభివృద్ధి చేయడంతో పాటు నగర పరిసరాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విశాఖపట్నం పోర్ట్ దేశంలోని అన్ని ప్రధాన పోర్టులతో పోటీపడి స్వచ్ఛత అవార్డ్స్‌లో మొదటి స్థానం సాధించింది. "ఒక మిలియన్ ప్లాంటేషన్ కార్యక్రమం" కింద ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు పొరుగు జిల్లాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కోవలోనే డా ఎం అంగముత్తు, ఐఏఎస్ సేవలను గుర్తించి కేంద్ర మంత్రిత్వ శాఖ ఆయనకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ బాధ్యతలు ఆరు నెలలపాటు లేదా కొత్త చైర్మన్ నియామకం జరిగే వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతాయి.

# పేదల గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త


పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం జిల్లాలో గృహ నిర్మాణ ప్రగతి పై హౌసింగ్ అధికారులు, స్పెషల్ అధికారులు, జోనల్ కమిషనర్లు అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరం నందు సమీక్ష చేశారు. జిల్లాలో వివిధ దశలలో ఉన్న పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయడంపై దిశా నిర్దేశం చేశారు. మంచి పురోగతి సాధించిన అధికారులను అభినందిస్తూ వెనుకబడిన వారి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మార్చి 2026 నాటికి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయవలసి ఉన్నందున సంబంధిత అధికారులు అందరూ పేదల గృహ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మార్చినాటికి పూర్తి చేసుకోకపోతే ఇంటి తోపాటు స్థలం పట్టా కూడా రద్దు చేయడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక సహాయం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఈ అదనపు సహాయంతో పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని లబ్ధిదారులకు తెలియ జేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి లబ్ధిదారులతో 11వ పేజీలో

# ప్రారంభమైన వి జ్యూయలరీ మార్ట్ రెండవ షోరూం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఆశీల్‌మెట్ట రోడ్డు సంపత్ వినాయక టెంపుల్ దరి వి జ్యూయలరీ మార్ట్ రెండోవ షోరూమును శ్రీకన్య ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డ్కెరెక్టర్ కెఎన్ వి యస్ గురుమూర్తి చేతులమీదుగా ప్రారంభించారు. ముందుగా ఫార్చ్యూన్ ఎండి కె గురుమూర్తి మెఉదటి కోనుగోలు చేశారు. వి జ్యూయలరీ మార్ట్ భాగస్తులు కొలా బాబురావు, కాకి గంగరాజు, పట్నాల శ్రీనివాసరావు, పూన వినిత్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వాళ్ళ మాట్లాడుతూ రెండోవ షోరూమును మెయిన్ రోడ్డుకి దగ్గరలో ఈ షోరూమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినూ్నతమైన కలక్షనులతో ప్రారంభోత్సవ ఆఫర్‌గా అన్ని రకాల 22కెటి బంగారు ఆభరణాలును ప్రస్తుత మార్కెట్ ధర ఎక్కువగా ఉన్నాయన్నారు. మా వద్ద గ్రాము 99871 కే, ఆభరణలుపై పై తరుగు 6.96శాతం నుంచి అన్ని రకాల ఆభరణాలును పొందవచ్చు అలాగే సాదరణ వెండి వస్తువుల కోనుగోలు పై కేజీ కె 15వేలు వరకు తగ్గింపు ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే అని అన్నారు.ఈ సదవకాశాన్ని అందరూ వినియెఆగించుకోవాలని కోరారు.





# బంగాళాఖాతంలో అల్పపీడనం..

## ఐదు రోజుల పాటు భారీ వర్షాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఉత్తర ఒడిశా, వాయవ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం మరింతగా ప్రభావం చూపనుంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 25న ఉత్తర మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 26న బలపడుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం 27వ తేదీన దక్షిణ ఒడిశా - ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం మధ్య ప్రాంతాన్ని దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఉపరితల ఆవర్తనం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక వరకూ ద్రోణి విస్తరించి ఉంది. ఈ ద్రోణి ప్రభావంతో రాబోయే ఐదురోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లా ప్రాం తాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి బలమైన ఈశాన్య గాలులు వీచే అవకాశముందని తెలిపింది. తీర ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తక్కువ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ పరికరాల వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**మహిళా ఖైదీల సమస్యలు తెలుసుకున్న కమిషన్ -ఆహారం రుచి చూసి సంతృప్తి**



ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ బుధవారం ఉదయం విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా జైలులోని మహిళా బ్యారేక్‌ను పరిశీలించిన ఆమె, వారికి అందుతున్న వసతులపై సమగ్రంగా పరిశీలన చేశారు. అనంతరం మహిళలకు అందుతున్న భోజన సౌకర్యాలను పరిశీలించి ఆహారం రుచి చూసిన శైలజ, సంతృప్తి వ్యక్తం చేశారు. జైలులో మహిళల జీవనశైలి, వారికి అందిస్తున్న కార్యక్రమాలు, హాస్పిటల్, బేకరీ, ఫ్యాక్టరీల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు నవరాత్రి సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ తరపున పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పోషమ్మ పథకం అమలు చేస్తున్నదని, మహిళా ఖైదీలకు కూడా 'పోషమ్మ' పథకం కింద ప్రత్యేక డైట్ ప్లాన్ అమలు చేయాలని పరిశీలిస్తున్నామని వివరించారు. "ప్రస్తుతం జైలులో 80 మంది మహిళలు ఉన్నారనీ, వీరిలో 50 మంది గంజాయి అక్రమ రవాణా కేసుల్లో అరెస్టయిన వారు ఉన్నారన్నారు. ఒడిశా, చెన్నై ప్రాంతాలకు చెందిన మహిళలు కూడా ఉన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మత్తు పదార్థాల రవాణా కేసుల్లో జైలుకి వస్తున్నారు. ఇలాంటి వారిని అవగాహన కల్పించి, స్వశక్తితో బతికేలా చర్యలు చేపడతాం" అని శైలజ స్పష్టం చేశారు. వీరికి కౌన్సిలింగ్ ఇప్పించి తిరిగి సమాజంలో గౌరవ ప్రదంగా జీవించే విధంగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల ప్రసవం అయిన మహిళా ఖైదీ బిడ్డను తన చేతులలోనికి తీసుకుని లాలించారు. జైలులో ఉన్న మహిళా ఖైదీ లకు ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందించే విధానంపై కూడా పరిశీలన జరుగుతోందని ఆమె వెల్లడించారు. ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామలక్ష్మి, ఇతర ఐసిడిఎస్, సెంట్రల్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం

**గన్నవరం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** దసరా నవరాత్రుల్లో దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భారత ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ దంపతులకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు ప్రముఖులు ఘనస్వాగతం పలికారు. బుధవారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి వాయుసేన ప్రత్యేక విమానంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సుమతి దంపతులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరీ, గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. మంత్రులు నారా లోకేష్, వాసంశెట్టి సుభాష్, సిఎస్ కె.విజయానంద్, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, బాపట్ల ఎంపి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస్, కలెక్టర్ డికె.బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తదితరులు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఉపరాష్ట్రపతి రోడ్డుమార్గాన విజయవాడ చేరుకున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిఐ శంకరయ్య లీగల్ నోటీసులు

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సిఐగా ఉన్న జె.శంకరయ్య ఏకంగా సిఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపించారు. వివేకా హత్య కేసులో తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కల్గించేలా దురుద్దేశపూరితంగా చంద్రబాబు పలుమార్లు తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ న్యాయవాది జి.ధరణేశ్వరరెడ్డి ద్వారా ఈ నెల 18న నోటీసులు పంపారు. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందులలో మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. ఆ సమయంలో పులివెందుల సీఐగా శంకరయ్య విధులు నిర్వహించారు. హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలోనే సాక్ష్యాధారాలు చెరిపివేస్తున్నా సీఐ శంకరయ్య వాటిని ఆపలేదని, అడ్డుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అనేకసార్లు బహిరంగ వేదికలపై వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలే తన ప్రతిష్టకు భంగం కలిగించాయని సీఐ శంకరయ్య భావిస్తున్నారు. తన తరఫున న్యాయవాది ధరణేశ్వర్ రెడ్డి సెప్టెంబర్ 18న సీఎం చంద్రబాబుకు లీగల్ నోటీసులు పంపించారు. 15 రోజుల్లో సీఎం చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే లేదా వివరణ ఇవ్వకపోతే కోటి 45 లక్షల రూపాయల పరువు నష్టం దావా కోర్టులో వేస్తామని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సీఐ శంకరయ్య కర్నూలు డీసీఆర్బీలో వీఆర్‌లో ఉన్నారు.

# లేపాక్షిలో ప్రత్యేక రాయితీ అమ్మకాలు

**విజయవాడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (లేపాక్షి) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని లేపాక్షి షోరూమ్‌లతో పాటు హైదరాబాద్‌లో కూడా (తిరుమల మినహా) అక్టోబర్ 1, 2025 వరకు దసరా నవరాత్రి పండుగ ప్రత్యేక రాయితీ అమ్మకాలు నిర్వహించనున్నట్లు లేపాక్షి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపోరియంలను లైటింగ్, బ్యానర్లు వంటివాటితో అలంకరించి, ప్రత్యేకంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఇందులో కొత్త డిజైన్‌లతో ఉన్న కొండపల్లి, ఎటికొప్పాక బొమ్మలు, ఓడిఓపి ఉత్పత్తులు, జిఐ ఉత్పత్తులతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన ఇతర హస్తకళా వస్తువులు ప్రదర్శిస్తారన్నారు. ఈ పండుగ ప్రత్యేక అమ్మకాలలో హ్యాండీక్రాఫ్ట్స్‌పై 15 శాతం, హ్యాండ్లూమ్స్‌పై 10శాతం రాయితీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలు, వస్త్రాలను ప్రోత్సహించడమే లేపాక్షి లక్ష్యమని అన్నారు. ఈ దసరా పండుగ సమయంలో సమీపంలోని లేపాక్షి ఎంపోరియాలను సందర్శించి, రాష్ట్ర కళాకారులను ప్రోత్సహించాలని లేపాక్షి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ కోరారు.



మహిళా ఖైదీ బిడ్డను తన చేతుల్లోకి తీసుకుని లాలిస్తున్న శైలజ

# విశాఖ సెంట్రల్ జైలులో రాయపాటి శైలజ

## మహిళా ఖైదీల సమస్యలు తెలుసుకున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ బుధవారం ఉదయం విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా జైలులోని మహిళా బ్యారెక్‌ను పరిశీలించిన ఆమె, వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. భోజన సౌకర్యాలను పరిశీలించి ఆహారం రుచి చూసిన శైలజ, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శైలజ మీడియాతో మాట్లాడుతూ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు నవరాత్రి సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ తరఫున మహిళా శిశు సంక్షేమ శాఖ పోషమ్మ పథకం అమలు చేస్తున్నదని, మహిళా ఖైదీలకు కూడా 'పోషమ్మ' పథకం కింద ప్రత్యేక డైట్ ప్లాన్ అమలు చేయాలని పరిశీలిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం జైలులో 80 మంది మహిళలు ఉన్నారనీ, వీరిలో 50 మంది గంజాయి అక్రమ రవాణా కేసుల్లో అరెస్టయిన వారు ఉన్నారన్నారు. ఒడిశా, చెన్నై ప్రాంతాలకు చెందిన మహిళలు కూడా ఉన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మత్తు పదార్థాల రవాణా కేసుల్లో జైలుకి వస్తున్నారు. ఇలాంటి వారిని అవగాహన కల్పించి, స్వశక్తితో బతికేలా చర్యలు చేపడతాం అని శైలజ స్పష్టం చేశారు. వీరికి కౌన్సెలింగ్ ఇప్పించి తిరిగి సమాజంలో గౌరవ ప్రదంగా జీవించే విధంగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల ప్రసవం అయిన మహిళా ఖైదీ బిడ్డను తన చేతులలోనికి తీసుకుని లాలించారు. జైలులో ఉన్న మహిళా ఖైదీలకు ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందించే విధానంపై కూడా పరిశీలన జరుగుతోందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామలక్ష్మి ,, ఇతర ఐసిడిఎస్, సెంట్రల్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యేలు

- శాసనసభ ప్రశ్నోత్తరాలు, జీరో అవర్‌లో ప్రభుత్వం దృష్టికి పలు అంశాలు
- మంత్రుల సమాధానాలు... పలు సమస్యలకు పరిష్కార చర్యలు

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ ప్రశ్నోత్తరాలు జీరో అవర్‌లో పలువురు సభ్యులు వివిధ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తున్నారు. టిడ్కో ఇళ్ళు, రెవెన్యూ, విద్య, వైద్యం, రహదారులు, గ్రామీణ ఆరోగ్యం ఇతరంశాలపై సభ్యులు ప్రభుత్వాన్ని అంటే ఆయా మంత్రులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. సమస్య తీవ్రతను వారికి తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పీఆర్‌సీపై ప్రతిపక్ష సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వేతన సవరణపై ప్రశ్నించారు. వీరు సభకు రావడంతో సమాధానం వాయిదా వేసారు. చంపావతి నది నీటి వినియోగంపై శాసన సభ్యురాలు పూసపాటి ఆదితి విజయలక్ష్మీ, నూతన బాలికా సంరక్షణ పథకంపై ఆదిరెడ్డి శ్రీనివాస్, జీవీఎంసీలో రహదారిపై కొణతాల రామకృష్ణ, ప్రజాసమస్యల పరిష్కారంపై దూళిపాళ్ళ నరేంద్రకుమార్, కూన రవికుమార్ తదితరులు ప్రశ్నోత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్‌అండ్‌బి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, నిధులు వచ్చినా విడుదల చేయడం లేదని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరకత వ్యక్తమవుతోందని అసెంబ్లీలో అధికారపక్ష సభ్యులు తెలిపారు. రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కొన్నిచోట్ల పనులు చేసినా డబ్బులు ఇవ్వకపోవడంతో మిగిలిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలిపారు. రోడ్లపై వాహనాలు తిరగాలంటే ఇబ్బందిగా ఉందని, ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని చెప్పారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు రోడ్లను వెంటనే బాగు చేయించాలని కోరారు. వెంటనే నిధులు విడుదల చేయించాలని కోరారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ తన నియోజకవర్గంలో తాగునీరు సమస్య ఉందని అన్నారు. ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువగా ఉందనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ ఉత్తర బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్శిటీ పరిధిలో 18 పోస్టులు తాత్కాలికంగా నియమించారని, వారిని పర్మినెంటు చేయాలని కోరితే లోకేష్ కార్యాలయం చెబితేనే చేస్తామంటున్నారని అన్నారు. దీనిపై విద్యా శాఖ మంత్రి లోకేష్ స్పందించి వారి నియామకాలు పూర్తి చేయాలని కోరారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు 2,200 టన్నులు కొనుగోలు చేశారని, ఇంకా రైతుల వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. కొనుగోలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో 20 క్వింటాళ్లకు పైబడి పొగాకు పండించిన రైతుల వద్ద పత్తి నిలిచిపోయిందని తెలిపారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని ఎల్లన్నపేట మండల పరిధిలో ఇప్పటికీ పోలీసుస్టేషన్ లేదని, నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్‌లేదని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగితే ఒడిశా ఫైరింజర్లు వస్తున్నాయని తెలిపారు. జక్కంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పంచాయతీరాజ్ కార్మికులకు జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నామని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన కాళహస్తి దేవాలయం పరిధిలో ఆస్పత్రి లేదని, అక్కడ ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని దేవాలయానికి అనుబంధం చేయాలని తెలిపారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఎర్‌విఎస్‌కె రంగారావు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీలకు నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ ఉండేదని, దాన్ని పునరుద్ధరించాలని కోరారు. దీనికి పలువురు సభ్యులు బల్లలు చరిచి తమ మద్దతు ప్రకటించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తన అభిప్రాయం కూడా అదేనని, గతంలో నిధులు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలందరూ సిఎంని కలిసి దీనిపై ఒప్పించుకుని నిధులు రాబట్టుకోవాలని కోరారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాదు మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలు మునిగిపోతున్నాయని, వాటిని మెరక చేయించాలని, గృహ నిర్మాణశాఖ మంత్రిని కోరారు. కావలి ఎమ్మెల్యే దుగమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో కాలువలు సరిగాలేక పొలాలు నీట మునుగుతున్నాయని, పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూడా మాట్లాడారు.



# అనధికారికంగా 2,524 విగ్రహాలు

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మొత్తం 2,524 విగ్రహాలు అనధికారంగా ఉన్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఇప్పటివరకు కొత్త విగ్రహాలకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని, లేనిపక్షంలో వాటిని తొలగించే చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను గుర్తించి కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. ప్రజల భావోద్వేగాలు, చట్టపరమైన నిబంధనలు రెండింటినీ దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో అనధికారికంగా విగ్రహాల ఏర్పాటు అంశం శాసన మండలిలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రశ్నోత్తరాల్లో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, పులివెందులలో ప్రజా నిధులను దుర్వినియోగం చేసి అనధికారికంగా మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్ల అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు వృథా చేశారని మండిపడ్డారు. అదేవిధంగా టిడిపి ఎమ్మెల్సీలు బి.తిరుమలనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా అనధికార విగ్రహాలపై ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయడంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. టిడిపి సభ్యుల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా మాట్లాడారని ఆరోపించారు. దీనికి నిరసనగా ఆయన సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. బొత్స తీరుపై రెడ్డి ఎమ్మెల్సీలు స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. టీడీపీ సభ్యుల విమర్శలు, బొత్స సత్యనారాయణ ప్రతిస్పందనతో సభలో ఉద్రిక్తత నెలకొంది. విగ్రహాల ఏర్పాటు అంశం సర్వసాధారణ పరిపాలనా సమస్యగా మొదలైనా, అది క్రమంగా రాజకీయ వాదనలకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ విగ్రహాల విషయంలో ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు రావడం, వాటిపై వైఎస్సార్సీపీ ప్రతినిధులు అభ్యంతరం తెలపడంతో మండలిలో వాతావరణం వాడివేడిగా మారింది.

# పేద విద్యార్థులంటే అంత అలుసా!

## వైసిపి వైఖరిపై శాసనమండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలపై గత వైకాపా ప్రభుత్వం పెట్టలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. రూ.451 కోట్ల భారీ వ్యయంతో ప్యాలెస్ ను నిర్మించిన జగన్ పేద వైద్య విద్యార్థుల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. వైద్య విద్యను పేద విద్యార్థులకు చేరువ చేయాలన్న చిత్త శుద్ధిలేని వైకాపా నేతలు పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలల నిర్వహణపై అవగాహన రాహిత్యంతో, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పీపీపీ విధానం దేశవ్యాప్తంగా అమల్లో ఉందన్నారు. కేంద్ర గణాంకాల ప్రకారం రూ.8 లక్షల 44వేల కోట్ల విలువైన పనులు నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ కింద పీపీపీ విధానంలో పనులు జరుగుతున్నాయన్నారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు అద్భుతంగా నడుస్తున్నాయని తెలిపారు. శాసనమండలిలో బుధవారం వైద్య కళాశాలలు... పీపీపీ విధానం అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. "పబ్లిక్, ప్రైవేటు పార్టనర్ షిప్, ప్రైవేటీకరణ మధ్య ఉన్న తేడా తెలియని వారు సీఎంగా ఐదేళ్లపాటు పనిచేయడం మన దౌర్భాగ్యం. దురదృష్టకరం. పలు రాష్ట్రాల్లో డిజైన్, ఫైనాన్స్, బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్ ఫర్ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం జరుగుతుందన్నారు. పీపీపీ విధానాన్ని జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, చెన్నై ఐఐటీ వంటి ఉన్నత విద్య సంస్థల్లోనూ అనుసరిస్తున్నారు. 33 ఏళ్ల తరువాత ఆ వైద్య కళాశాలలన్నీ పూర్తిగా ప్రభుత్వం చేతికే వస్తాయి. కళాశాలల నిర్వహణ కోసం టెండరు ద్వారా ఎంపిక చేసిన సంస్థలు పెట్టుబడి పెడతాయి. కళాశాలలు నడుపుతాయి. ప్రభుత్వ భూముల అమ్మకాల ప్రస్తావనే ఇక్కడ ఉత్పన్నం కాదు అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

### ప్రతి కళాశాలలో 150 చొప్పున సీట్లు

ప్రభుత్వం వద్దనే యాజమాన్య హక్కులు ఉంటాయి. కళాశాలలపై ప్రభుత్వ అజమాయిషీ ఉంటుంది. పీపీపీ విధానంలో నడిచే కళాశాలల్లో జాతీయ స్థాయి కోటా కింద సీట్లు కేటాయించాల్సిన అవసరం ఉండదు. కన్వీనర్ కోటాలోని 50 సీట్లు ఉచితంగా విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. పీపీపీ విధానంలో నడవబోయే కళాశాలల్లో 150 చొప్పున సీట్లుంటాయి. పీపీపీ విధానంలో ప్రారంభించే వైద్య కళాశాలల్లో 625 పడకలుంటాయి. వీటిల్లో ఓపీ సేవలు పూర్తిగా ఉచితం. ఇన్‌పేషంట్ల కోసం కేటాయించిన పడకల్లో70 ఉచితంగా పేదలకు కేటాయించాలి. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా కింద సేవలు ఉచితంగా పీపీపీ విధానంలో నడిచే కళాశాలల్లోనూ కొనసాగుతాయి. గత వైకాపా పాలనలో 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.8,480 కోట్లు ఆమోదిత వ్యయం కాగా...రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. కేంద్రం, నాబార్డు నుంచి వచ్చిన నిధులను మాత్రమే ఇందుకు వినియోగించింది. వైద్య కళాశాలల నిర్మాణాల పునరుద్ధరణకు రూ.786.82 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టింది. పార్వతీపురంలో కళాశాల ఏర్పాటుకు



గత వైకాపా ప్రభుత్వం భూమిని కూడా సేకరించలేదు. భూమి లేకుండా నిర్మాణాలు జరపగలరా? ఇదసలు సాధ్యమవుతుందా? బెంగుళూరులో భూమిని కొనుగోలుచేయకుండానే.. భవనాలు నిర్మించారా? ప్యాలెస్ నిర్మాణం చేశారా? పులివెందుల కళాశాలలో నిర్మాణాలైతే జరిపారు. కానీ అధ్యాపకులను నియమించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఎన్ఎంసీ 47.5 బోధకుల కొరత ఉందని తనిఖీల ద్వారా గుర్తించింది. ఇప్పటికే ప్రారంభమైన రాజమహేంద్రవరం వైద్య కళాశాలకు రూ.475 కోట్లు ఆమోదిత వ్యయం కాగా.. గత వైకాపా ప్రభుత్వంలో... కేవలం రూ.81.74 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు. కూటమి ప్రభుత్వం రూ.53.73 కోట్లు ఖర్చుపెట్టింది. మచిలీపట్నం కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం కింద రూ.195 కోట్లు గ్రాంటు వచ్చింది. దీనివల్ల ఈ కళాశాలకు రూ.550 కోట్ల ఆమోదిత వ్యయానికిగాను రూ.206 కోట్లు గత ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఈ కళాశాల బిల్లుల చెల్లింపుల కోసం కూటమి ప్రభుత్వం రూ.86.32 లక్షలను కూటమి ప్రభుత్వం చెల్లించింది అని మంత్రి వివరించారు.


# ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టడమే

## - మెడికల్ కళాశాలపై ప్రభుత్వ నిర్ణయం తప్పు: మండలి ప్రతిపక్ష నేత బొత్స



**సచివాలయం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలను పిపిపి విధానంలో నిర్మించాలని ప్రభుత్వం భావించడం దుర్మార్గమని మండల ప్రతిపక్ష నేత బొత్స సత్య నారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. బుధ వారం శాసనమండలిలో జరిగిన స్వల ్పకాలిక చర్చలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరణపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది పేదల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టే విధానమే తప్పు, ప్రజారోగ్యాన్ని నిర్లక్ష ్యం చేయటమే అన్నారు. ప్రభుత్వ విధానంపై స్వల్ప వ్యవధి చర్చపై ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మండలిలో మంత్రి సత ్యకుమార్ యాదవ్ వివరణ ఇస్తూ... ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల వ్యాప్తంగా ఆమోదించిన 6965 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయి. ఇందులో 17 ప్రభుత్వ కళాశాలల్లో 3115 సీట్లు, తిరపతిలోని ఎస్‌విఐఎంఎస్ 175 సీట్లు, మంగళగిరి ఎయిమ్స్‌లో 125 సీట్లు ఉన్నాయి. మిగిలిన 3,400 సీట్లు ప్రైవేట్ కళాశాలల్లో ఉన్నాయి. 1923లో విశాఖపట్నంలో మొదటి వైద్య కళాశాల స్థాపించినప్పటి నుండి ఆం ధ్రప్రదేశ్‌లో 38వైద్య కళాశాలలను ఏర్పాటయ్యాయి. ఇందులో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 19 ప్రైవేట్ వైద్య కళాశాలలు, మంగళగిరిలోని ఎయిమ్స్, ఒక డీమ్డ్ టు బి యూనివర్ ్సిటీ ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

# ప్రభుత్వంపై వైసిపిదంతా దుష్ప్రచారం



**సచివాలయం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** వైసిపి సోషల్ మీడియాలో వారి దుష్ప్రచారం, గోబెల్ ్స ప్రచారం ద్వారా బూతోత్సవం జరుపుకుంటున్నారని టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ వారి పోకడలను తట్టుకోలేక జనాలు 11సీట్లు ఇచ్చి పక్కన కూర్చోబెట్టారు. సంఖ ్య లేకుండా ప్రతిపక్ష హోదా ఏలా ఇస్తారు? 1994లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 సీట్లకు గాను 26సీట్లు అంటే 10శాతం కంటే తక్కువ వచ్చిన పి.జనార్ధనరెడ్డి హుందాగా అసెంబ్లీకి వచ్చారు. వైసీపీ ఆటవిక పాలన, చేసిన విధ్వంసానికి సమాధానం చెప్పలేక పారిపోతున్నారు. వారి సభ్యులు మండలికి వస్తున్నప్పుడు జగన్ ఎందుకు అసెంబ్లీకి రావట్లేదు? గత వైసీపీ పాలనలో అసెంబ్లీ ఎప్పుడూ సజావుగా సాగలేదు, మమ్మల్ని బయటకు నెట్టి అసెంబ్లీ జరిపారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా చితక్కొట్టి, రాజధాని లేకుండా చేసి, పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దెబ్బతీశారు. ఇప్పటికైనా జగన్ మారాలి, ఇప్పటికే రాజకీయ చరమాంకంలో ఉన్నారు. ఎసిబి, సిబిఐ పూనుకుంటే త్వరలోనే జైలుకు వెళ్ళే రోజులు ఎంతో దగ్గరలో లేవు అని గోరంట్ల బుచ్చయ్యచౌదరి హెచ్చరించారు.



చంద్రఘంటాదేవి అలంకారంలో జ్ఞానమ్మ

# వైష్ణవి దేవిగా దుర్గమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. దసరా సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు ముత్యాలమ్మ గుడి పొడవునా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మ వారికి చంద్రఘంటాదేవి అలంకారం నిర్వహించగా కనకా చలంపై వెలసిన కనక దుర్గమ్మకు వైష్ణవి దేవి అలంకారం చేపట్టారు.

### భవాని మాలలతో భక్తులు

అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడు గంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ముత్యాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి అత్యధికంగా ఉంది. రాహుకాల సమయంలో ఆలయాల్లో భవాని మాలలు ధరించిన మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాట్లును ఏఈవోలు మోహన్, విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్‌స్పెక్టర్స్ వెంకటస్వామి, సుదర్శనం నాయుడు పర్యవేక్షించగా అలంకారాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో సహచరులు నిర్వహిస్తున్నారు.



# దుర్గమ్మకు శివయ్య సారె

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు ఒక ఆలయం నుంచి మరో ఆలయానికి సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను విజయవాడలోని కనకదుర్గమ్మకు సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఈవో డి బాపిరెడ్డి, డిప్యూటి ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు దక్షిణామూర్తి పౌరోహితులు అర్ధగిరి గురుకుల్, తదితరులు సారెను అందించారు. ఇక ఆలయాధికారులు సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, రాజా, వేదపండితులు వశిష్ట స్వామి, అవినాష్ శర్మ, మహేష్ స్వామిలు ఉన్నారు. శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేకంగా వెళ్ళిన వారికి విజయవాడ ఆలయాధికారులు, ఈవో సీనా నాయక్‌లు సాదరస్వాగతం పలికారు. సారెను అందుకున్న వారు అతిధులకు అమ్మవారి దర్శనం కల్గించారు.



# దేవి హోమాల ద్వారా ప్రపంచ శాంతి

**పెంచలకోన (రాపూరు), సెప్టంబరు 24 ప్రభాతవార్త:** నవరాత్రులలో భక్తి శ్రద్ధలతో హోమాలు చేయడం ద్వారా ప్రపంచానికి శాంతి లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి అశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజైన బుదవారం గర్భాలయంలోని శ్రీ లలింతాబికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీదేవిలకు, శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్ర మణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలింతాబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీదేవిల ఉత్సవ మూర్తులకు అశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీదేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించారు. 9.30 నుండి మాద్యాహ్నం 1 గంట వరకు అశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మి నృసింహ హోమం, శ్రీ లక్ష్మీనారాయణ హృదయ సూక్త హోమం, శ్రీ పురుష సూక్త హోమం, శ్రీ సంపుటిత శ్రీ సూక్త హోమం, శ్రీ గాయత్రీ హోమం నిర్వహించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం నిర్వహించి, సూర్యప్రభ వాహనంపై అశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు భోజన, వసతీ ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్, విజయ్ గోకుల్, సింధూ, సౌమ్య, తదితరులు పర్యవేక్షించారు.



## అన్నపూర్ణ దేవిగా దుర్గమ్మ

మాధవధార, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సీతన గార్డెన్స్‌లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో శరన్న వరాత్రుల మహోత్సవాల సందర్భంగా మూడవ రోజు అమ్మవారిని గాయత్రీ దేవి అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్దఎత్తున మహిళలు సామూహిక కుంకు మార్చనలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కీర్తి తెలిపారు. ఈనెల 30వ తారీఖున భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గాయత్రీ దేవికి ప్రత్యేక పూజలు...హోమం

గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



పాతకర్నవానిపాలెం సామాజిక భవనంలో కేవిఎన్.వివి మహిళా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రుల మండపంలో రెండవ రోజు గాయత్రీ దేవి అలం కరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రెండవ రోజు బుధవారం సాయంకాలం పూజ లో గాజువాక బాజపా ఇంచార్జ్ కేవిఎన్ఆర్ ఫౌం డేషన్ చైర్మన్ డాక్టర్ కరణంరెడ్డి నర్సింగరావు జ్యోతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవిఎన్ఆర్ మాట్లాడుతూ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని గాయత్రీ దేవి అమ్మవారికి సాయంకాలం పూజ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు హోమం చేయడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. లోక కల్యాణార్థం కోలనీ మహిళలు భవాని మాల వేసి అత్యంత నిష్టతో ప్రతి రోజూ పూజలు హోమాలు చేయడం అభినందనీయం అని అన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సాహితీ, చిరు, వరలక్ష్మీ,రూప,పద్మ , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇడియోపతిక్ ఇంట్రా క్రానియల్ హైపర్ టెన్షన్ జామ్ సదస్సు

ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

సెప్టెంబర్ నెల ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించు కొని నేడు హనుమంతువాక వద్ద ఉన్న డాక్టర్ ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో సాయంత్రం 4:30 గంటలకు అవగాహన కార్యక్రమాన్ని నిపుణుల ద్వారా జామ్ సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇడియోపతిక్ ఇంట్రా క్రానియల్ హైపర్ టెన్షన్ అనేది మెదడు పరిసరాలలో ఒక రకమైన ద్రవపదార్థం అధికంగా పెరగడం వలన తలలో ఒత్తిడి పెరగడం ద్వారా సంభవించే ఒక రకమైన వ్యాధి. ఈ వ్యాధి సంభవించుటకు సరైన కారణాలు తెలియక పోవడం వలననే దీనిని ఇడియోపతిక్ అంటారు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేస్తే తీవ్రమైన పరిమాణాలు ఎదుర్కోవలసి వస్తుందని, ఈ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జామ్ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## టీడీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ




గాజువాక, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త

అక్టోబర్,05 ఆదివారం బీసీ రోడ్‌లో టీడీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న మెగా రక్తదాన శిబిరంకి సంబంధించిన పోస్టర్ని సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి బుధవారం ఆవిష్కరణ చేసారు. నగరంలోని సీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిఎస్ ఫౌండేషన్ సభ్యులు ఢిల్లీ సనపల, గేద్దం విష్ణు, త్రినాథ్, శ్రీను, సతీష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ములగాడ... పెదగంట్యాడ రైతు బజార్‌లను పరిశీలించిన మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి

గాజువాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ములగాడ, పెద గంట్యాడ, గాజు వాక మహిళా రైతు బజార్‌లను మార్కె టింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి బుధ వారం పరిశీలిం చారు. రైతు బజార్లో మౌలిక సదుపాయాలు, నిర్వహణపై ఆరా తీశారు. రేట్ల పట్టికల బట్టి ఏ విధంగా వినియోగదారులకు కూరగాయలు అందుతున్నాయి, రైతు బజార్లు సక్రమంగా నడుస్తున్నాయా లేదా అని పరిశీలించామని, ములగాడ రైతు బజార్లో రిటర్నింగ్ వాల్ గురించి మైక్ గురించి త్రాగునీరు గురించి రైతు బజార్లో ఫ్లోరింగ్ గురించి సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని రాంబాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు మాజీ కార్పొరేటర్, వార్డు టీడీపీ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ, 66 వార్డు మాజీ అధ్యక్షులు స్వర్ణపుడి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లి సాధురావ్, మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి 66వ వార్డు కార్యనిర్వహణ కార్యదర్శి సాయిరాం మూర్తి, రెడ్డి, అలీ, శివ, శంకర్ ,రైతు బజార్ పర్యవేక్షకులు అధికారులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సమారాధన

పద్మనాభం, సెప్టెంబరు 24,ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో దుర్గా నవరాత్రుల సందర్భంగా స్థానిక షిరిడీ సాయి జ్ఞాన మందిరంలో పులపా జగ్గారావు ఆధ్వర్యంలో బుధవారం భక్తుల సహకారంతో బారీ అన్న సమారాధన కార్య క్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అమ్మవారికి భవానీ మాలదారణ భక్తులు, గ్రామ ప్రజలు విశేష పూజలు చేసారు. సుమారు నాలుగు వేల మందికి అన్నదానం చేసారని జగ్గారావు చెప్పారు. సుమారు ఇరవై సంవత్సరాల నుండి దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు పెద్దలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు ముద్దు రామశర్మ పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు

9వ పేజీ తరువాయి ..

అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. నగరంలో ప్రముఖ వ్యాపారవేత్త కంకటాల సతీష్ నొసంగిన 150 ఐశ్వర్య బియ్యం బస్తాలతో గర్భాలయంను సుందరంగా అలంకరించారు. అలంకరణ తర్వాత ఆ బియ్యం యావత్తూ భక్తులకు ప్రసాదంగా అఅందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి దాతలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు శ్రీయుతులు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. విశాఖ నగరం వన్ టౌన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం పూర్తిగా కోల్పోయిన సందర్భంలో దేవాలయం పునర్నిర్మించవలసి ఉంటుందని, ఆ కారణంగా బాలాలయం క్రొత్తగా నిర్మించి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతో పాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా నమోదు చేసుకున్న భక్తుల పేరిట పూజాదికాలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ మండపంలో ఆస్థాన పురోహితులు ఆర్ బి బి కుమార్ శర్మ నేతృత్వంలో మూడవరోజు సుమారు 250 మంది మహిళలచే ఉదయం మరియు సాయంత్రం విడతల వారీగా కోటి కుంకుమార్చన నిహించినట్లు తెలిపారు. దేవాలయ మహిళా కమిటి సభ్యులు కుంకుమపూజల నిర్వహణలో సేవలందించారని ఉత్సవ కమిటి చైర్మెన్ కంకటాల సతీష్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన సంఘ కోశాధికారి శ్రీ దోమ వెంకట బాలాజీ కుమార్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రాధసుధ గ్రూప్ పి. వెంకటలక్ష్మి అన్నమయ్య కీర్తనలు కడురమ్యంగా ఆలపించారు. లక్ష్మీవారం నాడు కన్యకాపరమేశ్వరి అమ్మవారుని శ్రీకృష్ణుడు (ఉడుపి) రూపంలో అలంకరణ జేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

## ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ లొంగిపోరు : బీజేపీ బీసీ నేత మూల వెంకటరావు



మాధవధార, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వృత్తి నిపుణులకు ఆహ్వానం పలుకుతూ 35 సంవత్సరాలక్రితం తీసుకు వచ్చిన హెచ్1 బి వీసా విధానం నవ ఆవిష్కరణలకు నెలవుగా అమెరికా పరపతిని పెంచిందని బిజెపి బిసి నేత మూల వెంకటరావు పేర్కొన్నారు. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అంటూ వలసవ్యతిరేక జాతీయ వాదంతో హెచ్1=బి వీసాలకు సంబందించి కఠోర నిబందనలు విధించారని తెలిపారు. వీసా రుసుం పెంపు నిర్ణయం భారతదేశానికి, అమెరికా కంపెనీల్లో కొలువు చేస్తున్న, కొత్తగా కొలువులు దక్కించుకోవాలని ఉబలాటపడుతున్న వారికి నష్టదాయకంగా తయారైందని వెల్లడించారు. హెచ్1=బి వీసాదారుల్లో 71 శాతం మంది మనదేశస్థులేనని, పైకి మిత్రపక్షం అంటూనే లోలోపల ఇండియాపై పగబట్టారన్నారు. దీనికంతటికి కారణం అగ్రరాజ్యం అపసవ్య విధానాలు, అక్కడ సాగు ఉత్పతుల ఎగుమతులను దెబ్బ తీసాయని, దాని వల్ల అక్కడి రైతుల ఆదాయాలు సన్నగిల్లుతున్నాయని తెలిపారు. అదే సమయంలో మన రైతాంగానికి నష్టం వాటిల్లకుండా మన ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించడంతో ఆయన అసహనంతో బుసలు కొడుతున్నారని తెలిపారు. వాస్తవానికి విదేశాల్లోని నిపుణులను తక్కువ వేతనాలపై నియమించుకొని ఇక్కడి కంపెనీలు దోపిడీ చేసుకునేందుకు వీలుగా అమెరికా హెచ్1=బి వీసాలను ప్రవేశపెట్టిందన్నారు. దీంతో అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా వంటి సంస్థలు బాగా లబ్ధిపొందాయని వెల్లడించారు. దేశదేశాల్లోని ప్రతివంతులకు ఎర్ర తివాచీ పరచడం ద్వారా సాంకతిక రంగాల్లో ఎంతో పురోగతిని సాధించింది. ఆశక్తి యుక్తులతోనే అగ్రరాజ్యంగా అవతరించిందని తెలిపారు. అమెరికాలో 44 శాతం వైద్య శాస్త్రవేత్తలు, 42 శాతం సాఫ్ట్ వేర్ డెవలపర్లు విదేశాల్లో జన్మించినవారేనని తెలిపారు. విదేశీయులు అమెరికాలో ఎన్నో కంపెనీలు స్థాపించి స్థానికులకు భారీ ఎత్తున ఉపాధి కల్పిస్తున్నారని చెప్పారు. వైట్ కాలర్ ఉద్యోగులను దెబ్బతీయడంతో పాటు భారతదేశ మధ్య తరగతి ప్రజల కలలను విచ్ఛిన్నం చేసే ఈ నిర్ణయం ద్వారా మోదీపై భారత్‌లో వ్యతిరేకతను పెంచాలన్న ప్రయత్నమిది అని పేర్కొన్నారు. వచ్చే నెలలో మోదీ, ట్రంప్ మధ్య జరగనున్న కీలకసమావేశంలో, ట్రంప్ ఒత్తిళ్లకు, బెదిరింపులకు భారతప్రభుత్వం ముఖ్యంగా ప్రదాని నరేంద్రమోదీ సరైన సమాధానం చెబుతారని విశ్వసిస్తున్నట్లు మూల వెంకటరావు ఆశాభావం వ్యక్తం చేసారు. భారతావణి మొత్తం మీ వెంటే ఉన్నారని, సరైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## తునివలస, రెడ్డపల్లి గ్రామాల రామాలయాల నిర్మాణాలకు 29న శంఖుస్థాపన

పద్మనాభం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త



మండలంలో తునివలస,రెడ్డిపల్లి గ్రామాలలో రామాలయాలు నిర్మాణానికి ఈనెల 29న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేయనున్నట్లు మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు చెప్పారు. ఇటీవల పాత రామాలయాలను తొలగించారు. వీటి స్థానంలో రెడ్డిపల్లి గ్రామంలో కోటి ఇరవై లక్షలు, తునివలస గ్రామంలో సుమారు అరవై లక్షల రూపాయలతో నూతన రామాలయాలను నిర్మించనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాఖపట్నం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



పెద్ద వాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ కరక చెట్టు పొలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని వేదమంత్రములతో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు జరుగుతున్నాయి. ఈరోజు పోలమాంబ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో అర్చనలు, విశేష పూజలు, ఉత్సవమూర్తికి అభిషేకములు నిర్వహించారు. వేద పండితుల సారధ్యంలో చండీ హోమం జరిగింది. ఈ రోజు సన్నిధిలో నిర్వహించిన దేవకి నందన కోలాట బృందం, కావ్య శ్రీ కళా కేంద్రం మరియు నాట్య దీపిక సాంస్కృతిక సంస్థ వారి కూచిపూడి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఆలయ ఈవో కే గాయత్రి చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## పేదల గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి

9వ పేజీ తరువాయి ..

మాట్లాడి గృహ నిర్మాణలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పూర్తయిన గృహాలకు కాంట్రాక్టర్ ద్వారా డోర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. స్టేజ్ కన్వర్షన్ పై దృష్టి పెట్టాలని, ప్రతి సచివాలయంలో జియో టాగింగ్ పూర్తి చేయుటకు ప్రణాళిక రూపొందించాలని, స్వచ్ఛందంగా ఇల్లు నిర్మాణానికై ముందుకు వచ్చేవారికి అవసరమైన సహకారం అందించడం ద్వారా వారం వారం మెరుగైన ప్రగతి సాధించాలన్నారు. కాళీ గా ఉన్న ప్లాట్ లలో స్థలాలు కేటాయించేటప్పుడు పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా ఇవ్వాలన్నారు. ఇళ్ళ నిర్మాణాల లక్ష్యసాధనలో వెనుకబడిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి హౌసింగ్ పీడీ సూరిబాబు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జోనల్ కమిషనర్లు, హౌసింగ్ డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## దివ్యాంగుడుకు అండగా నిలిచిన హెూం మంత్రి అనిత

9వ పేజీ తరువాయి ..

కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ట్రై సైకిల్‌ను ఆనంద్‌కు స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ హోం మంత్రి అనితకి కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ప్రజాప్రతినిధిని ఎప్పుడు చూడలేదని పేదవాడు కష్టాన్ని తెలుసుకొని సహాయం అందుచేయడం నా కుటుంబం రుణపడి ఉంటారని ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, చించెలుపు పద్దు, అమలకంటి అబద్ధం, మార్కెట్ చైర్మన్ దేవవ సత్యనారాయణ, గోసల చిన్న తాతారావు ఆనంద్ తదితరులు ఉన్నారు.

## జిల్లా అన్ని రంగాలలో ఉత్తమంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

జిల్లాను అన్ని రంగాల్లో ఉత్తమంగా నిలపడానికి అధికారులు నూతన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ హరింధిర ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య మంత్రి కలెక్టర్లకు చేసిన దిశా నిర్దేశం మేరకు జిల్లా అధికార యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా అధికారులతో శాఖల వారీగా జిల్లా అభివృద్ధికి, ఆర్థిక పరిపుష్టి సాధించడానికి, ఆదాయ మార్గాల సాధనకు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ప్రైమరీ సెక్టర్ లో వ్యవసాయ రంగానికి సంబంధించి రైతు సేవా కేంద్రాల స్థాయి నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, పశుసంవర్ధకములో డిఆర్డిఏ సహకారంతో కొత్త యూనిట్లు స్థాపన, ఉద్యానవన పంటల విస్తీర్ణం పెంచడం, మత్స్యకారులకు శిక్షణ ఇవ్వడం ద్వారా మత్స్య రంగంలో ఉత్పాదకత పెంచటం పై దృష్టి పెట్టాలన్నారు. విశాఖపట్నం టూరిస్ట్ డెస్టినేషన్‌గా ఉండాలని పర్యాటకుల వచ్చి రెండు మూడు రోజులు ఈ ప్రాంతంలో ఉండే విధంగా, అడ్వెంచర్ టూరిజం వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని మూడు నెలలలో రెండు క్యార్ వాన్లు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని అన్నారు. టూరిజం కోసం భూములు తీసుకున్న వారు కార్యకలాపాలు ప్రారంభించాలని ,లేకపోతే ఆ భూములు రద్దు చేయ డానికి చర్యలు చేపట్టాలన్నారు. గృహ నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టడం వల్ల అనేకమందికి ఉపాధి కలుగుతుందన్నారు. బిల్డింగ్ ప్లాన్లు, రిజిస్ట్రేషన్లు పై దృష్టి పెట్టాలన్నారు అభివృద్ధి, సంక్షేమం, విద్య వైద్య రంగాల తోపాటు సూపర్ సిక్స్ పథకాల ఆమలులో సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండే విధంగా అవగాహన కల్పించాలన్నారు ఎస్.హెచ్.జి మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఎంటర్ప్రెన్యూర్ షిప్ కోసం శిక్షణ ఇవ్వడానికి విశాఖ ఐఏఎం ముందుకు వచ్చిందని స్థానికంగా ఔత్సాహికులను గుర్తించి శిక్షణ ఇప్పించాలన్నారు జిల్లాలో 1,05,000 మంది బంగారు కుటుంబాలను గుర్తించామని, 64 వేల మందిని దత్తత ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ కుటుంబాలను మార్గదర్శకులు ఆదుకునే విధంగా సచివాలయం స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి ఏమి కావాలో గుర్తించి అవసరాలు తీరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కేవలం డబ్బే కాకుండా వారికి అవసరమైన ఏ సహకారమైనా అందించవచ్చన్నారు. ఫిషింగ్ హార్బర్ ఆధునికరణ పనులు వేగవంతం చేయాలని ,ఉత్తర దక్షిణ నియోజకవర్గాలలో ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల కోసం స్థల సేకరణ చర్యలు చేపట్టాలన్నారు. విమానాశ్రయం చుట్టుపక్కల ప్రాంతంలో పక్షులు ఎగరకుండా తగిన చర్యలు తీసుకోవాలని అందుకోసం జీవీఎంసీ, ఎయిర్పోర్ట్, ఇరిగేషన్ అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయిస్తామన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ, గల్లీలో చెత్త లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వీధిలైట్లు మరమ్మతులు, విద్యుత్ అంతరాయాలు కలిగినట్లయితే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని దానికి అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కడైనా రోడ్డు తవ్వితే వెంటనే పూడ్చే విధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని దానికి అనుగుణంగా నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. 28.5 శాతం ఉన్న పచ్చదనాన్ని 33 శాతంకు పెంచడానికి విరివిగా మొక్కలు నాటాలన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణ ఫలితాలు ప్రజలకు తెలిసే విధంగా నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా పలు కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. రేపు ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల నుండి తొమ్మిది గంటల వరకు ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాత్ శ్రమదాన కార్యక్రమాలు గంట పాటు నిర్వహించాలని తెలిపారు. వీఆర్వో భవానీ శంకర్,జిల్లా ఫారెస్ట్ అధికారి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి

### విద్య ఉన్నత అవకాశాలను కల్పిస్తుంది -డిగ్రీతో పాటు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి -నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలో సైతం మెరుగైన అవకాశాలు -విశాఖ వేదికగా ప్రారంభమైన నర్సింగ్ విద్యార్థుల రెండు రోజుల రాష్ట్ర సదస్సు

విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



నైపుణ్యాలతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ అన్నారు. బీచ్ రోడ్‌లోని ఆంధ్ర విశ్వ విద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా 31వ ఎస్ఎన్ఏ బైన్నియల్ వార్షిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సు 2025 ప్రారంభమైంది. ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ టుడే లీడింగ్ టుమారో ద జర్నీ ఆఫ్ ఏ నర్సింగ్ స్టూడెంట్ అనే అంశంపై నిర్వహిస్తోంది. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ విద్య మెరుగైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. కేవలం డిగ్రీ పొందడానికి పరిమితం కాకుండా ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను సైతం అందిపుచ్చుకోవాలిన అవసరం ఉందన్నారు. అదే విధంగా నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలో సైతం మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. వైద్య రంగంలో నర్సింగ్ వృత్తి ఎంతో కీలకమని అన్నారు. విద్య మెరుగైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సదస్సు ప్రత్యేక సంచికను ఎంపీ శ్రీ భరత్ ఆవిష్కరించారు. ఇండియన్ రెసిలిటేషన్ ఫెడరేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఏ.ఎస్.సి చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలకు వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా సార్వత్రిక రోగనిరోధకత (యూనివర్సల్ ఇమ్యునేషన్) కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది పోషించిన భూమిక అభినందనీయమని, దీని ఫలితంగా అనేక వ్యాధులను దేశం నుంచి నిర్మూలించడం జరిగిందని చెప్పారు. ఆదివాసి ప్రాంతాలలో, కొండలలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వీరు చూపుతున్న చొరవ, ధైర్య సాహసాలను అభినందించాలని చెప్పారు. క్రిటికల్ కేర్ విభాగంలో పనిచేసే సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు.

అదేవిధంగా అత్యవసర సమయాలలో సిపిఆర్ చేసి రోగిని ప్రాణాలను రక్షించాల్సిన విధానంపై ప్రజలకు విస్తృత అవగాహనను పెంపొందించాలని సూచించారు. ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షురాలు( సౌత్ రీజియన్) డా.బి.వల్లి మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు విభిన్న కోర్సులు, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని కెరియర్‌ను మలుచుకోవడంపై పెట్టాలని సూచించారు. తమ ఆధ్వర్యంలో ప్రచురితమవుతున్న నెలవారీ శాస్త్రీయ జర్నల్ విశేషాలు, దానిలో ప్రచురితమవుతున్న పరిశోధనా పత్రాలను విద్యార్థులకు వివరించారు. నిరంతరం నేర్చుకోవాలని తపనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్యార్థులు గ్రహించాలని చెప్పారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు డా.సి.ఆర్ షంషీర్ బేగం మాట్లాడుతూ విశాఖ వేదికగా నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సు ప్రాధాన్యతను, ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యదర్శి ఏపీ ఎన్.ఎం.సి రిజిస్ట్రార్ ఆచార్య కె.సుశీల మాట్లాడుతూ సమిష్టి ప్రయాణంగా సాగుతున్న ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని చెప్పారు. భవిష్యత్ నాయకులుగా నేటితరం విద్యార్థులే నిలుస్తారని అన్నారు. నాయకత్వ లక్షణాలను నిరంతరం మెరుగుపరుచుకోటూ ఇటువంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య ఎస్.జ్యోతి మాట్లాడుతూ ప్రత్యేక సామర్థ్యాలను, జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భవిష్యత్తులో ఎదురయ్యే విభిన్న సవాళ్లను ఎదుర్కోవడానికి యువత సంసిద్ధులుగా ఉండాలని సూచించారు. నర్సింగ్ విద్యలో ఉన్నవారు మరింత ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆన్లైన్, సర్టిఫికెట్ కోర్సులను చేయడానికి దృష్టి సారించాలని చెప్పారు. నిరంతర జ్ఞానాన్వేషణతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాకారం అవుతుందని చెప్పారు. నర్సింగ్ విద్యను పూర్తి చేసిన తర్వాత వారు విభిన్న పదవులను, బాధ్యతలను నిర్వహించాల్సిన అవసరం పెరుగుతోందని పలు ఉదాహరణలతో వివరించారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్రప్రదేశ్ ఎస్.ఎన్.ఎ సలహాదారు డా.ఎం.సత్యవల్లి అసోసియేషన్ లక్ష్యాలు, విధి విధానాలు, కార్యక్రమా లు, విద్యార్థుల భాగ స్వామ్యం తదితర అం శాలను వివరించారు. కార్యక్రమంలో భాగం గా విద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగోలి, పేపర్ ప్రజెంటేషన్, క్రీడలు, సాంస్కృతి అంశాలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు. వీరికి గురువారం జరిగే ముగింపు వేడుకల్లో బహు మతులను ప్రధానం చేస్తారు. ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్ పర్సన్ ప్రీతం లూక్స్, కో చైర్ పర్సన్ చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PEELA SIVA GANESH S/O PEELA SIVA previously called PEELA GANESH R/O 1-611, RAMABHADRAPURAM COLONY, PISINIKADA, ANAKAPALLI, now changed my name from PEELA GANESH to PEELA SIVA GANESH. Henceforth I will be called as PEELA SIVA GANESH for all purposes. (Ro.No.24025)

★ I, SURADA SANJU KUMAR W/O SURADA NAGA SIVA KUMAR, previously called SANJU CHOUHAN, R/O 45-48-6/8, PRASANTHI NILAYAM, ABID NAGAR, AKKAYYAPALEM, VIZAG now changed my name from SANJU CHOUHAN to SURADA SANJU KUMAR. Henceforth I will be called as SURADA SANJU KUMAR for all purposes. (Ro.No.24026)

★ I, NAGISHETTI RAVI KUMAR S/O NAGISHETTI APPA RAO previously called NAGESETTY RAVI KUMAR R/O 15-172, DURGA NAGAR, ARILOVA COLONY VIZAG now changed my name from NAGESETTY RAVI KUMAR to NAGISHETTI RAVI KUMAR. Hence forth I will be called as NAGISHETTI RAVI KUMAR for all purposes. (Ro.No.24037)

★ I AR No. JC- 362402Y, Rank -Naib Subedar (Clerk), Name: Dalli Rami Reddy residence Vill-Mulakuddu, Post- Chippada, Mandalam (Tehsil) – Bheemunipatanam, Dist- Vishakha patanam, State – Andhra Pradesh PIN-531162 have changed my wife name from 'Adi Laxmi Reddy' to 'Dalli Adilaxmi' and DOB is 25 May 1981 to 01 Jan 1976, affidavit no. IN-ML10185016728976X dated 08/09/2025. (Ro.No.24089)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC-1 (05251), పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీ వాలుగింటి బలరామ నరేష్ కుమార్, తండ్రి : వి. అప్పారావు, డి.నెం.14-210, లక్ష్మీ నగర్, గోపాలపట్నం, విశాఖపట్నం – 530027. వేరొక చిరునామా: శ్రీ వాలుగింటి బలరామ నరేష్ కుమార్, తండ్రి : వి. అప్పారావు, ఫ్లాట్ నెం.టి-3, సచిన్ సుభాన్ ప్యారడైజ్, ప్రశాంతి నగర్ లే అవుట్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం – 530046. (SBI Home Loan A/c No. 41686328683, SBI Suraksha Loan A/c No.41699802301)
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.19-10-2024న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.19-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.26,75,743/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.20.10.2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.30.12.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 01-01-2025న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.19-10-2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కూర్మన్నపాలెం గ్రామం, జిరాయితీ సర్వే నెం.లు 34/4, 5, 9పి & 14 లోని వుడా ఆమోదం పొందిన ప్రశాంతి నగర్ లే అవుట్ ఎల్.పి.నెం.13/2003 యొక్క ప్లాట్ నెం.లు 71, 72 & 73 లోని మొత్తం 581 చ॥గ॥ల విస్తీర్ణంలో 391 చ॥గ॥ల మొత్తంలో 45 చ॥గ॥లు లేదా 37.62 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల "సచిన్ సుభాన్ ప్యారడైజ్" మూడవ అంతస్తు నందు 975 చ॥అ॥లు (కామన్ ఏరియాలు & బాల్కనీలతో సహా) ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల నివాస యూనిట్ ఫ్లాట్ నెం.టి-3 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : మైమూన్ బాబీ మొ॥ వారికి చెందిన స్థలం, దక్షిణం : మైమూన్ బాబీ మొ॥ వారికి చెందిన స్థలం, పడమర : కె. శ్రీనివాసరావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : 33 అ॥ల రోడ్డు. మూడవ అంతస్తులోని నివాస యూనిట్ ఫ్లాట్ నెం.టి-3 కు హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ & లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.టి-2, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.
(రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1157/2023, తేది.22.02.2023, ఎస్ఆర్ఓ గాజువాక, విశాఖపట్నం ప్రకారం).

తేది: 16-09-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




## ఓటర్లు గుర్తింపు... చెత్తకుండీలకే పరిమితం..

**గూడెం కొత్తవీధి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండల పరిధిలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రంలో గుట్టలుగా ఓటరు గుర్తింపు కార్డులు పడి ఉండడం కలకలం రేపుతోంది. ఈ ఘటనపై మండల బీజేపీ అధ్యక్షుడు కాకూరు శేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేసే ఓటర్ కార్డులు ఓటర్లకు పంపిణీ కాకుండా చెత్త కేంద్రాల్లో పడి ఉండటం బాధాకరమని ఆయన తెలిపారు. దీన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్నికల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండించారు. ఈ కార్డులు దేవరపల్లి, పేదవలస, గూడెం కొత్తవీధి పంచాయతీలోని అనేక గ్రామాలకు చెందినవిగా గుర్తించారు. ఇక నాలుగు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న సమయంలో ఇలా ఓటర్ కార్డులు చెత్తలో పడడం తగదన్నారు. ఈ ఘటనపై సంబంధిత రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. దీనిపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బీజేపీ కేంద్ర నేతలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## పాడేరులో పిచ్చికుక్క స్వైర విహారం

**పాడేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామ రాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో పిచ్చ కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. బుధవారం పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ పరిసర ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేస్తున్న పాడేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ గోవిందరావుపై అకస్మాత్తుగా పిచ్చికుక్క దాడి చేసింది. ముందుగా పిచ్చికుక్క ఎస్ఐ తొడపై కరవగా విడిపించుకోగా ఎస్ ఐ కుడి చేతి నీ పట్టుకొని గట్టిగా కరవడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. అలాగే మెడికల్ కాలేజీ పరిసరాల్లో ఎస్ఐ గోవిందరావుతో పాటు మెడికల్ కాలేజి సంబంధించిన విద్యార్థులపై కూడా పిచ్చికుక్క మరో పది మందిని కరిచి గాయాలు పాలు చేసింది. పిచ్చికుక్కలు నిరోధానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో కూడా పాడేరులో పిచ్చికుక్క అనేక మంది పై దాడి చేసి గాయపరిచింది. దీంతో ప్రజలు ఆ పిచ్చి కుక్కను హతమార్చారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారం..

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పంచాయితీ విద్యానగర్, అమరకంటి వారి వీధిలో త్రాగునీటి సమస్యపై సర్పంచ్ గొల్లపూడి రమణి స్పందించారు. కొత్త మోటార్, పైపు లైన్లు వేసి త్రాగునీటిని బుధవారం సర్పంచ్ రమణి విడుదల చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీ లో గల గ్రామాల్లో వీధిలైట్లు, త్రాగునీరు, డ్రైనే జీ, వీధి రోడ్లు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు వజ్రపు సుగుణ, దేవర దేవి, మరిచర్ల లోవకుమారి, పంచాయితీ సెక్రటరీ సంధ్యారాణి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముంపుకు గురికాని విధంగా త్రీఫేస్ విద్యుత్ లైన్ వేయించండి

**వి.ఆర్.పురం,సెప్టెంబర్24,ప్రభాతవార్త**



గోదావరి వరదకు ముంపుకు గురికాని విధంగా త్రీఫేస్ విద్యుత్ లైను వేయించాలని, వి.ఆర్.పురం ఎంపిపి కారం.లక్ష్మి, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం.ప్రతీఫ్ కుమార్, శ్రీరామగిరి సర్పంచ్ పులి.సంతోష్ కుమార్ లు, చింతూరు ఐటిడిఎ పిఒకు వినతి పత్రం అందించారు. బుధవారం గ్రీవెన్స్ ను పురస్కరించుకొని, వారు ఐటిడిఎ కార్యాలయంలో పిఒ శుభం.నక్వాల్ ను కలిసిశారు. ప్రస్తుతం గున్నంకొండ నుండి చింతరేవుపల్లి గ్రామం మీదుగా ఉన్న త్రీఫేస్ విద్యుత్తు లైను గడిచిన నాలుగు నెలలుగా గోదావరి వరదలో మునిగి ఉందని, దీంతో అప్పటి నుండి ఇప్పటి వరకు చింతరేవుపల్లి, గుండుగూడెం,ప్రత్తిపాక, సున్నవారిగూడెం,వెంకన్నగూడెం ,రామవరం, చొప్పల్లి గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేదన్నారు. దీంతో నాలుగు నెలలుగా సంభందిత గ్రామాల ప్రజలు, సున్నంవారిగూడెం, సోములగోడెం ఆశ్రమ పాఠశాల బాల, బాలికలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పిఒ కు వివరించారు. కొత్తగా త్రీఫేస్ విద్యుత్ లైన్ పెద్దమట్టపల్లి నుండి సున్నంవారిగూడెం మీదుగా చొప్పల్లి వరకు వేసినట్లయితే, గోదావరి వరదల సమయంలోను సంభందిత గ్రామాల ప్రజలకు నిర్విరామంగా విద్యుత్, తాగునీరు అందివ్వ వచ్చని నాయకులు పిఒకు ఇచ్చిన వినతి పత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కారం.సుందరయ్య, పొడిఎం.శ్రీరామమూర్తి, సోడి.మల్లయ్య, కుంజా.కన్నయ్య పాల్గొన్నారు.

## పంచాయతీకి లైన్‌మెన్ నియమించాలని కలెక్టర్‌కు విన్నపం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మేజర్ పంచాయతీ లో రెండు సచివాలయాల పరిధిలో లైన్ మెన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచి రమణి, ఏపిఐఐసీ డైరెక్టర్ పెద్దిరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఎంపిడిఓ కు కూడా సమస్యను తెలిపారు. రాజవొమ్మంగిలో ఎక్కడైనా వీధి దీపాలు పోయిన లైట్లు ఉన్నప్పటికి మరమ్మతులు చేసే వారు లేక ప్రజా ప్రతినిధులుగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రజలకు ఏమి చెప్పలేక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ప్రజల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ప్రవేటు వ్యక్తులతో వీధి దీపాల మారమ్మత్తులు, కొత్తగా ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా విద్యుత్ ఉన్నతాధికారులు దృష్టిసారించి సచివాలయ లైన్ మెన్ ని నియమించాలని రమణి, పెద్దిరాజులు కోరుతున్నారు.

## కొత్త రేషన్ పంపిణీ కొరకు స్మార్ట్ ఈపాస్ మిషన్

- రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలి
- సిఎస్‌డిటి ప్రశాంత్ కుమార్

**చింతపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ పంపిణీ విషయంలో నూతన ఒరవడి కొరకు అమలు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్త రేషన్ ఈపాస్ మిషన్లను అందిస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిసిసి ఎం. ఎల్ ఎస్ పాయింటు వద్ద చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల సేల్స్ మెన్లు డీలర్లు ఎస్ ఎస్ జి లకు కొత్త మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల డిటి మాట్లాడుతూ ఈ రేషన్ ఈపాస్ మిషన్ యొక్క ఉద్దేశాన్ని తెలిపారు రేషన్ పంపిణీ సజావుగా ఎటువంటి ఆలస్యం జరగకుండా లబ్ధిదారులకు సాంకేతికంగా అక్రమాలు జరగకుండా పంపిణీ చేయవచ్చునా అన్నారు. క్రొత్త ఈపాస్ మిషన్ల వల్ల పారదర్శకంగా రేషన్ పంపిణీ జరుగుతుందని, లబ్ధిదారులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంతి తో పాటు ఉమ్మడి జిల్లా విశాఖపట్నం విజన్ టెక్నీషియన్ సోమేశ్ కుమార్, చింతపల్లి డివిజన్ టెక్నీషియన్ రాజా, మూడు మండలాల సేల్స్ మెన్లు కాంట్రాక్టు సేల్స్ మెన్లు ఎస్ ఎస్ జి లు డీలర్లు పాల్గొన్నారు.

# ఉత్పత్తి, వినియోగం నివారించడమే లక్ష్యం

- గంజాయి వినియోగం సమాజానికి చేటు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



గంజాయి వినియోగం సమాజానికి చేటని, గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపై ఉందని, ఉత్పత్తి, వినియోగం నివారించడమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఈగల్, పోలీస్, వ్యవసాయశాఖ, అటవీశాఖ, ఉద్యాన, వైద్య ఆరోగ్య, విద్యా, ఐసిడిఎస్, ఎక్సైజ్, అటవీశాఖ, డిఆర్డిఏ, సిపిఓ, డ్వామా, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న యాక్షన్ ప్లాన్ అంశాల అమలుపై ఆరాతీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్పత్తి, వినియోగం నివారించడమే లక్ష్యమని, ప్రతీ నెల నిర్వహించిన సమావేశాలకు హాజరైన సంబంధిత శాఖల అధికారులు పూర్తి డేటా తో హాజరు కావాలని ఆదేశించారు. పోలీస్ నిఘాతో పాటు ప్రతీ చెక్ పోస్ట్ దగ్గర గంజాయి రవాణా నియంత్రణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గంజాయి ఉత్పత్తి, రవాణా, వినియోగం పై దృష్టి సారించి వినియోగం తప్పు అన్న విషయాన్ని విద్యార్థులకు అవగాహనా కల్పించాలన్నారు. అన్ని శాఖలు ప్రణాళికలు సిద్ధం చేసుకొని గంజాయి నిర్మూలనపై ప్రజల్లో అవగాహనా కల్పించాలన్నారు. గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై కళాశాలల్లో అవగాహనా సదస్సులు, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలలో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన పిర్యాదు పై తీసుకోవలసిన చర్యలపై సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం, చింత్తూరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారులు తిరుమణి శ్రీపూజ, స్మరణ్ రాజ్, అపూర్వ భరద్వాజ్. పాడేరు, రంపచోడవరం, చింత్తూరు సబ్ కలెక్టర్ లు డిఎఫ్ఓ పి.వి.సందీప్ రెడ్డి, (వర్చువల్), పాడేరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా, డిఆర్డిఎ పిడి వి మురళీ, సిపిఓ పి.ప్రసాద్, ఎల్డిఎం మాతునాయుడు, జిల్లా ఉద్యాన శాఖా అధికారి కె. బాలకర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## బురదగెడ్డ వంతెన మరమ్మతులకు 10 లక్షలు నిధులు మంజూరు

**అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని యండపల్లివలస అరకు సంతభయలు మార్గమధ్యలో ప్రమాదభరితంగా మారిన బురద గెడ్డ వంతెన మరమ్మత్తులకు 10 లక్షల రూపాయల ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో లవరాజు తెలిపారు. బ్రిడ్జి ప్రమాద పరిస్థితి పై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి, తక్షణమే చర్యలు చేపట్టారని, దీనిలో భాగంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసారన్నారు. ఈ మేరకు బుధవారం పాడేరు ఆర్ అండ్ బి ఈ ఈ బురద గెడ్డ బ్రిడ్జి చేరుకుని ప్రస్తుత పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు. కాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గు ముఖం పట్టగానే బ్రిడ్జి మరమ్మతులు చేపట్టనున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు.

## ఏ. బి. కాలనీలో స్వస్ట నారీ.. స్వశక్తి పరివార్ అభియాన్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



అమినాబాద్ పంచాయితీ ఏ. బి. కాలనీ గ్రామంలో బుధవారం స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సర్పంచ్ కించు వెంకటలక్ష్మీ ప్రారంబించారు. నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్ వ్యాధులను గుర్తించడంపై యం. ఎల్. హెచ్. పి సరస్వతి మహిళలకు అవగాహన కల్పించారు. కిషోర బాలికల ఆరోగ్య పరిరక్షణ పై యం. ఎల్. హెచ్. పి రమ్య వివరించారు. అనంతరం 58 మందికి యం. ఎల్. హెచ్ పి మురళీ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మీ,యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి. బి. వి. రమణ, నీలాద్రి లక్ష్మీ, యం. ఎల్. హెచ్. పి. లు మురళీ, సరస్వతి, కుమారి, రమ్య, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఏ. ఎన్. యం శేషారత్నం, మల్లేశ్వరి, లు, అంగన్వాడీ వర్కర్స్ యం. కుమారి, కె. సూర్యనాగమ్మ, బి. చెల్లమ్మ, జె. లోవమ్మ, ఆశవర్కర్స్ జమున, రాజులమ్మ, ఉషారాణి, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

## సులభ బోధనకు కిట్లు సిద్ధం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



మండలంలో గల 14 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు గణితం, సైన్స్ సులభంగా బోధనకు కిట్లు మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చాయని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర తెలిపారు. గణితం లో 22 రకాల వస్తువులు కిట్లులో ఉన్నాయని అన్నారు. ఒక్కో ఉన్నత పాఠశాలకు రెండు కిట్లు వంతున అక్టోబరు నాలుగో తేదీన 14 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తామని యం. ఇ.ఓ అన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ. కె. వి. వి. సత్యనారాయణదొర, సి. ఆర్పీలు డి. శ్రీనివాస్, వి. మంగరాజు, సిబ్బంది ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి శుభ్రతపై స్వచ్ఛత ర్యాలీ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**




రాజవొమ్మంగి లో బుధవారం ఆర్ అండ్ బి నేషనల్ హైవే విశాఖ డివిజన్ ఇ. ఇ శ్రీనివాస్ ఆదేశాలతో హైవే ఎస్ ఆర్. సి వారి సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ రహదారి శుభ్రతపై స్వచ్ఛత సేవ ర్యాలీని నిర్వహించారు. జాతీయ రహదారిని శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని హైవే పనుల కాంట్రాక్ట్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ నుండి ఆర్ అండ్ బి అతిధి గృహ ఆవరణ సమీపం వరకూ ర్యాలీ సాగింది.

## పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలకు బకాయిలను వెంటనే విడుదల చేయండి:సిపిఎం

**పాడేరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం బకాయి నిధులు విడుదల చేయాలని, వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ నిర్వహించిన అరణ్య గర్జన యాత్రలో పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస డిమాండ్ చేశారు. అరణ్య గర్జన యాత్రలో భాగంగా పాడేరు చేరుకున్న సీపీఎం నాయకులు, మినుములూరు, గుర్రాగరువు గ్రామంలో పర్యటన పూర్తి చేసుకొని, అనంతరం పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అక్కడి దయనీయ పరిస్థితులను అరణ్య గర్జన బృందం పరిశీలించారు. పాడేరు వైద్య కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 500 కోట్లు నాడు ప్రభుత్వం కేటాయించగా, ఇప్పటివరకు కేవలం రూ. 170 కోట్లు మాత్రమే ఖర్చు చేయబడ్డాయి. మిగిలిన రూ. 330 కోట్ల నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయకపోవడంతో కళాశాలలో కనీస సౌకర్యాలు లేకుండా పోయాయి. దీని ఫలితంగా రోజువారీ అవుట్‌పేషెంట్ సంఖ్య పెరగక, వైద్య సేవలు అందించడంలో తీవ్ర లోపాలు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితి కారణంగా, గతంలో 150 ఎంబీబీఎస్ సీట్లను 50కి కుదించారు. ఇందులో స్థానిక ఆదివాసీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరం. ప్రస్తుతం కేవలం ఇద్దరు ఎస్టీ విద్యార్థులు మాత్రమే ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందలు రద్దు చేయాలనీ నిర్వహిస్తున్న అరణ్య గర్జన యాత్ర 27 వ తేదితో ముగుస్తుంది. ఈ పర్యటన లో యాత్ర బృందం నాయకులు కొర్ర త్రినాథ్, ఎస్. ధర్మన్న పడాల్, వరహాలు, సింహాద్రి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి. దాస్, ఎస్. హైమ వతి, జిల్లా నాయకులు తాపుల కృష్ణ రావు, బొజ్జన్న, చిన్నరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**పాడేరు,సెప్టెంబర్24, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శికాలు జారీ చేశారు.

## పంచ లోహ కిరీటం బహుకరణ

**పాడేరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త**





కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో కొలువుదీరి ఉన్న శ్రీ పూర్ణ పుష్కలంబ సహిత శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో ఉన్న శ్రీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి వెండి విగ్రహం పంచ లోహ కిరీటం మహా లక్ష్మీదేవి ప్రతిమలు,సున్నం నాని బాబు,హర్షవర్ధిని దంపతులు, పాదాలు పద్మ పీఠం పంచ లోహాలు సత్య వరపు రామచంద్రరావు, సునీత దంపతులు ఆలయ చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావుకి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రెటరీ రబ్బిరాము, కోశాధికారి ఆదిత్య, దాము,కార్యదర్శులు వర్మ, రాము, సత్తిబాబు, నాగేశ్వరరావు, సయ్యపు రాము, దొడ్ల నాయుడు మరియు ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ పాల్గొన్నారు.

## చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

- భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధం బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఎటపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ టాప్ టెన్ టీం ఆద్వర్యంలో చట్టబద్ధత లేని లంబాడిలను తొలగించాలని అలాగే భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధం బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తోలగించి నిధులు, నియామకాలు,రిజర్వేషన్లు మాకే కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 1976సంవత్సరంలో లంబాడీలను ఎస్టీ జాబితాలో నాటి కాంగ్రేస్ ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం అక్రమంగా చేర్చి ఆదివాసీలకు తీవ్ర అన్యాయానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.1975 నుంచి 1977వరకు దేశంలో ఎమర్జెన్సీ ఉన్న కాలంలో దేశ వ్యాప్తంగా చట్టసభలు పని చేయని కాలంలో లంబాడీలకు చట్టబద్ధత ఎలా వచ్చిందని దుయ్యబట్టారు. స్వతంత్ర్యానికి పూర్వం 1935 సంవత్సరంలో సైమాన్ కమిషన్ 1965 సం"లో లోకూర్ కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా ఎస్టీలను గుర్తించాలన్న తొలగించాలన్న రాష్ట్ర పతి గెజిట్‌తో కమిషన్ ఏర్పాటుచేసి తద్వారా నోటిఫికేషన్ జరిచేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి దేశ పార్లమెంట్‌లో తీర్మానం అనంతరం రాష్ట్ర పతి ఆమోద ముద్రతో ఎస్టీ తెగలలో గుర్తించటం జరుగుతుందని అన్నారు. ఈనెల 28న భద్రాచలంలో జరిగే ఆదివాసి ధర్మ యుద్ధం సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలకు, ఆదివాసి ప్రజానీకం పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాడిస వెంకటేశ్వర్లు, కంగాల కోటేశ్వరరావు, తుర్రం అర్జున్, గుండి లక్ష్మణ్, కొమరం మల్లు, కలూరి చలపతి, మడకం జోగయ్య, కారం. వేంకటపతి, సరియం నాగేశ్వరరావు, పార్వతి తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణ దేవి అవతారంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

**పాడేరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త**



పాడేరుగిరి కైలాస క్షేత్రం శ్రీ శ్రీ శ్రీ ఉమా నీలా కంటేశ్వర స్వామి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో మూడోవ రోజు అలంకరణకు పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు కొప్పిశెట్టి భాస్కరరావు మంగ లక్ష్మి దంపతులు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన రాజరాజేశ్వరి దేవి అమ్మవారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త మండలి సభ్యురాలు చీపురు రమాదేవి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉత్సవకమిటి ఉపాధ్యక్షులు, అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, వంతినిబ రాజుబాబు,గాయత్రి, కిముడు ప్రభాకర్, సిద్దనాటి కొండలరావు, కొమ్మోజీ వెంకటరమణ,శివరాత్రి శ్రీనివాస్ కుమార్, కొనే శివ,రామకృష్ణ మాస్టర్, పతి త్రిమూర్తి, గీత రాయి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముల్లు మెట్ట తారు రోడ్డు పనులు ప్రారంభం

**హుకుంపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



మండలం లోని తడిగిరి పంచాయితీ, ముల్లు మెట్ట గ్రామానికి పీ ఎం జన్ మాన్ నిధులు క్రింద తారు రోడ్డు పనులను స్థాని కసర్పంచ్ పెనుమల రంజిత్ కుమార్, వైస్ సర్పంచ్ కిల్లో రామారావు,హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు మాట్లాడుతూ బొడ్డపుట్టు జంక్షన్ ముల్లు మెట్ట గ్రామం 3కిలోమీటర్లు వరకు తారు రోడ్డు రూ 73లక్షల వ్యాయంతో పీఎం జన్ మాన్ నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. 2018 సంవత్సరం నుంచి మెటల్ రోడ్డుతో కష్టాలు 8సంవత్సరాలపాటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ సమస్యలు ఉన్నత అధికారులు దృష్టిలో సర్పంచులు కృషి వల్ల రోడ్డు మంజూరు కు సర్పంచ్, వైస్ సర్పంచ్, ఎంపీటీసీ లు కృషి చేశారనీ కొనియాడారు. ఈ రోడ్డు నిర్మాణం తో రవాణా కష్టాలు తీరనున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు వంతాల గాసన్న, పీసా ప్రెసిడెంట్ భవాని శంకర్, కిల్లో బుజ్జి బాబు, కిల్లో నాగేశ్వర రావు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటిడిఎపి.ఓను కలిసిన ఏఎస్‌పి అధ్యక్షులు చట్టు మోహన్

**అరకులోయ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీపూజను బుధవారం ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ మర్యాదపూర్వకంగా కలుసుకుని, ప్రత్యేకంగా తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చట్టు మోహన్ విలేకరుల తో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం లోని హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతంలో మంచినీటి, రోడ్ల సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థులకు సరైన వసతి గృహాలు నిర్మించాలని, గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని పి ఓ ను కోరినట్లు తెలిపారు. పిఓ ను కలిసిన వారిలో ఆదివాసి పరిరక్షణ సమితి నాయకులు సమర్థి నరేష్ , అనంతగిరి మండల అధ్యక్షులు సోమల స్వామి ఉన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/24/2025 11:59 PM Page 1






# స్టీల్‌ప్లాంట్ రాకతో మరింత అభివృద్ధి: హోం మంత్రి అనిత

**నక్కపల్లి, ప్రభాతవార్త**

స్టీల్ ప్లాంట్ రాకతో పాయకరావుపేట నియోజకవర్గం ఓ నూతన అధ్యయనానికి పునాది అయిందని రాష్ట్ర హోంమతి వంగలపూడి అనిత అన్నారు. క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం రాష్ట్ర హోం మంత్రి అనిత ఈ నెల 27వ తేదీన జరిగే ప్రజాభిప్రాయ సేకరణ విషయమై ఎన్డీయే కూటమి నాయకులతో మాట్లాడారు. నక్కపల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎన్డియే కూటమి నాయకులు ముందుగా సమావేశం జరిగింది. రా ష్ట్రహోం మంత్రి వంగలపూడి అనిత కృషి ఫలితంగా ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, ఆమె పేరు పాయకరావుపేట చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని నాయకులు ప్రశంసించారు. స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతానికి మోలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు పెరుగుతాయని, అనిత నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది అని వెల్లడించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంత్రిగా చేసిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమన్నారు.





రాష్ట్రానికే తలమానికంగా నిలిచే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందన్నారు. ఎన్నో ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని, నక్కపల్లి జంషెడ్‌పూర్ లాగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చెప్పారని మంత్రి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ ,పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,వెలగా శ్రీనివాసరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్దం, చించెలుపు పద్దు, గుర్రం రామకృష్ణ, కొప్పిశెట్టి కొండబాబు, కురుందాసు నూకరాజు, గోసల చిన్న తాతారావు, అయినంపూడి అప్పలరాజు, కోసూరి శ్రీనివాసరావు, పళ్ళ రాంబాబు, గింజల వెంకటరమణ ,పోలినాటి నానాజీ తదితరులు ఉన్నారు.

## ఎంపికైన డి.ఎస్.సి అభ్యర్థులకు విద్యాశాఖ చేసిన ఏర్పాట్లు భేష్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎంపికైన డీఎస్సీ అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యుల కోసం పెద్ద ఎత్తున గురువారం నిర్వహించనున్న విజయోత్సవ సభకు హాజరవుతున్న వారందరికీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాఠశాల , గురుస్ పబ్లిక్ స్కూల్ నందు చేసిన ఏర్పాట్లు బేష్ అనిపించారు. ఈ సందర్భంగా 2000 మందికి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రాంతీయ విద్యాసంచాలకులు బి. విజయభాస్కర్, జిల్లా ఉప విద్యా శాఖ అధికారి పెన్నాడ అప్పారావు, మండల విద్యాశాఖ అధికారులు నరేష్,దొర ఈ కార్యక్రమాన్ని దగ్గర ఉండి పర్యవేక్షణ చేశారు. గురువారం సభకు హాజరు కాబోయే ఉపాధ్యా యులకు సకల సౌకర్యాలను ప్రభుత్వం సమకూర్చడం జరిగిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే. నరేష్, రుత్తల నాగన్న దొర, ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూక రాజు, ప్రిన్సిపల్ సలీమా, గురుస్ ప్రిన్సిపాల్ సుభాని తదితరులు ఆద్యంతం పర్యవేక్షణ చేశారు.

## ఘనంగా ధ్వజారోహణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం ఉపమాక అగ్రహారంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమానుసారం (తెంగలై) జరుగుతున్న నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవా లు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం ఉదయం గరుడాద్రి పర్వతంపై ఉన్నటువంటి స్వామివారి మూలవిరాట్ కు అభిషేకము నిత్య అర్చనలు పూర్తి చేసిన తర్వాత కొండ దిగువున గల ఆలయంలో నిత్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం విశేష హోమాలు బేరి పూజ నిర్వహించిన తర్వాత స్వామివారి ఉత్సవమూర్తులను పెద్దపల్లకిలో అధిష్టింపజేసి ఆలయంలోనూ స్వామి వారి మాఢవీధులలోనూ అష్టదిక్పాలకులను



ప్రత్యేకంగా ఆహ్వానించి బలిహరణలు అనంతరం స్వామివారి తిరువీధి సేవ నిర్వహించారు. తదుపరి ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు సాయంత్రం విశేష హోమములు విశేష ప్రసాద నివేదనలు గోదాదేవి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చనలు పూర్తిచేసి సుదర్శన పెరుమాళ్ వారిని చిన్న పల్లకిపై అధిష్టింప చేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు. తరువాత శేషతల్ప వాహనంపై స్వామివారి ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో నాలాయిర సేవా కాలములు పూర్తి చేసి విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా బుధవారం నక్కపల్లి శ్రీ సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దీన్ దయాళ్ శ్రావణ పౌండేషన్ వారి ద్వారా బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వినికిడి సమస్యలేని భారత్ వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో వినికిడి సమస్య లోపం ఉన్నవారికి ఫౌండేషన్ రాష్ట్ర సమన్వయ కర్త రవితేజ అధ్యక్షతన పలువురు డాక్టర్లు, ఆడియోలజిస్ట్ రాజు, టెక్నీషియన్ అరుణ్, ఆడియో మైట్రేషన్ గోపిక లు శిబిరానికి వచ్చిన వారందరికీ పరీక్షలు చేసి అవసరమైన వారందరికీ మిషన్లు అందజేయడం నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ఇక్కడ జ్ఞానం లోపం ఉన్న వారందరూ పరీక్షలు చేసుకుని చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రత్నకుమార్, జోగినాయుడు మాస్టర్, గణేష్ , కనకరాజు, దార్ల శ్రీనివాస్ , గొర్ల వెంకటరమణ, టిడిపి నాయకులు కొప్పిశెట్టి వీరబాబు, దేవరపు లోవరాజు ఉన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించారని, ఇందుకోసం స్వస్థ నారి స్వసక్తి పరి నార్ అభియాన్ పేరట ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గొడ్డిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టరు శ్రావణ సంధ్య, డాక్టర్ ఉదయ్ ప్రశాంత్ కోరారు. నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు లో బుధవారము ఈ శిబిరముపై అవగాహన కల్పించారు. ముందుగా ప్రతి మహిళ ఆరోగ్యంగా, ధైర్యంగా, శక్తివంతముగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి సహకరిస్తామని గ్రామ మాజీ సర్పంచ్, వేంపాడు పీఏసీఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు ( నానాజీ), నాయకులు తోట సత్తిబాబు, నాయుడు బాబ్జి తదితరులు కలసి ప్రతిజ్ఞ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు పిడివి లక్ష్మి, వై సూర్య కుమారి, వి లక్ష్మి, బి శిరోమణి, వై. నాగమణి సూచించారు.

## నేడు 1134 మందికి లోకేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు

**అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లాలో 1134 మంది నిరుద్యోగులు గురువారం విజయవాడలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీష్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి పార్టీలు ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకం ద్వారా మెగా డీఎస్సీ నిర్వహించి 16,467 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేసి కార్యాచరణకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. 25వ తేదీన జరగబోయే మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల ఎంపికైన ఉపాధ్యాయులకు శుభాభినందనలు తెలియజేస్తూ వారి కుటుంబాలకు నాగ జగదీష్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ సెంటర్ ఏర్పాటు.. పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు సెంటర్లను నక్కపల్లి సచివాలయం నందు ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు బుధవారం పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వారికి ఏ సేవలు అవసరమా ఆ సేవలు పూర్తి చేయాలని ఏ ఒక్కరికి ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్, సురేష్ ఉన్నారు.

## పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి: కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను, గుత్తేదారులను అదేశించారు. పాయకరావుపేట గ్రామం వద్ద జరుగుతున్న పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ మట్టి, రాతి త్రవ్వకం పనులను, క్రాస్ మేసనీ మరియు క్రాస్ డ్రైనేజ్ నిర్మాణం పనులను ( రోడ్డు వంతెనలు, కాలువ తూములు మరియు ఇతర సిమెంట్ క్నాక్రీట్ పనులు) జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం పరిశీలించారు. జరుగుతున్న పనులు పరిశీలించి, చేయవలసిన పరిమాణం దానికి కావాల్సి న సమయం, వాటి కార్యాచరణ మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట నందు గల కె.ఎం. 111.000 నుండి 113.000 వరకు కాలువ త్రవ్వటానికి గాను మొత్తం 21.77 లక్షల క్యూబిక్ మీటర్ల పరిమాణం కు గాను ప్రస్తుతం 11.25 లక్షల క్యూబిక్ మీటర్ల త్రవ్వకం పనులు జరిగినదని, ఇక్కడి సమీపం లో గల దుర్గానగర్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ నందు నివాసం ఉంటున్న స్థానికుల అభ్యర్ధనలు మరియు చేస్తున్న ఆరోపణలు దృష్ట్యా పనులను అనుకున్నంత వేగము గా చేయలేకపోతున్నామని, వర్షాలు మరియు బురద వాతావరణం వలన పనులకు ఆటంకం కలిగిననూ మొత్తం కాలువ పనులను డిసెంబర్ 2025 చివరి నాటికి పూర్తి చేయుటకు కార్యాచరణ చేస్తున్నామని సంబంధిత గుత్తేదారు ప్రతినిధి వెంకట కిశోర్, అధికారులు జిల్లా కలెక్టర్ గారికి తెలియజేసారు. ఈ పర్యటన కార్యక్రమంలో జల వనరుల శాఖ యలమంచిలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పాయకరావుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంబధిత సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ లు, పనులు చేయుచున్న గుత్తేదారు ప్రతినిధులు మరియు పాయకరావుపేట మండల తాహసీల్దార్ పాల్గొన్నారు.

## కొత్త మల్లంపేటలో స్వస్థి నారి.. సశక్త్ పరివార్..

**గొలుగొండ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



మహిళలు ఆరోగ్యంపై స్వస్థ్ నారి.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిందని డాక్టర్ శ్యాం కుమార్ అన్నారు. కొత్త మల్లంపేటలో స్వస్థి నారి.. స్వశక్తి పరి వార్‌డాక్టర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం దృఢంగా ఉంటే కుటుంబం ఆర్థికంగా ఉంటుందని అన్నారు. బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వారికి తగిన ఆరోగ్య పరిరక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి మహిళకు ఆరోగ్యం పట్ల అవగాహనతో పాటు ఇందుకు అవసరమైన అన్ని సూచనలు ఇస్తున్నామన్నారు. ప్రతి ఇంట్లో మహిళలు పౌష్టి ఆహారాన్ని తీసుకోవాలని, ప్రభుత్వం కూడా పౌష్టికాహార పెంపొందుకు ప్రాముఖ్యతని ఇస్తుందన్నారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన అంశాలపై వివరించారు. మహిళల్లో ఇమ్యూనిటీ పవర్ పెరిగి రక్తహీనత నుండి రక్షణ పొందాలని సూచించారు. అంగన్వాడీ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్లో వివిధ రకాలైన వంటకాలను ప్రదర్శనకు ఉంచారు. గర్భిణీలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, బీజేపీ నాయకులు గాదె శ్రీనివాసరావు, హెచ్ వి, సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో కశింకోట పిఎసిఎస్

**కసింకోట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



కశింకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ సంఘ ఆవరణలోబుధవారం జరిగింది. సభ సంఘ పర్సన్ ఇన్చార్జి సిహెచ్ మరిడయ్య అధ్యక్షతన జరిగిన మహాజనసభలో సంస్థ సీఈవో. ద్వారపురెడ్డి నూరేశ్వరరావు వార్షిక నివేదిక , బడ్జెట్ ను చదివి వినిపించగా సంఘ సభ్యులుదానిని అమోదించారు. సంగం పర్సన్ ఇన్ చార్జ్ మరిడియ్య మాట్లాడుతూ 16,58,983 రూపాయలుతో లాభాలతో నడుస్తుందన్నారు. రైతులకు రైతులకు యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి సన్యాసిరావు, కుకల రమణ, పందల ఎల్లయ్యనాయుడు, పోతల రామారావు, అల్లవరపు నాగు, గొంతున అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శారదానదిని శుభ్రపరచండి

**అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



వినాయక ఘాట్ వద్ద శారదా నదిని శుభ్రపరచాలని, నిమజ్జన మైన విగ్రహాలను తొలగించి, పర్యావరణాన్ని కాపాడా లని వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడారి కుమారస్వామి కోరారు. బుధవారం జోనల్ కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారదా నది వద్ద వినాయక ఘాట్ వద్ద గణపతి నవరాత్రులునిమజ్జనోత్సవం సందర్భంగా నిమజ్జనం అయిన విగ్రహాలను దానితో పాటుగా కర్రలు తదితర సామగ్రిని వినాయక ఘాట్ ముందు ప్రాంతం పూర్తిగా పరిశుభ్రం చేయమని కోరారు. విజయదశమి అనంతరం మరల దుర్గమ్మ విగ్రహాలు నిమజ్జనోత్సవం జరుగుతాయని,కాబట్టి భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. అలాగే కార్తీక మాసం రానున్నదని ఎక్కువగా మహిళలు నదిలో దీపాలు వెలిగించే ప్రక్రియ సాంప్రదాయబద్ధంగా జరుగుతుందని మహిళలకు ఏ ఆటంకం కలగకుండా ఎర్త్ వర్క్ చేసి ప్రమాదాలు జరగకుండా భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు ఏవిఎస్ ప్రకాష్ రావు, కొణతాల హరినాథ్ బాబు, బొలిశెట్టి గౌరీ కిషోర్ వెంకట శ్యామ్ పాల్గొన్నారు.

## కాలినడకన బెజవాడకు భవాని భక్తులు

**గొలుగొండ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



దుర్గ నవరాత్రి సందర్భంగా భవాని మాలలు ధరించిన లింగంపేట గ్రామానికి చెందిన భక్తులు కాలినడకన బెజవాడకు బుధవారం బయలుదేరారు. అమ్మవారి మాలలు ధరించి దీక్షపూని కనకదుర్గమ్మ ఆలయానికి గురువు భవాని క్రరీ మహేష్ మార్గదర్శన ఈ యాత్రకు పూనుకున్నామని తెలిపారు. యాత్రకు ప్రారంభానికి ముందు గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అనంతరం బెజవాడకు బయలుదేరారు. భవాని భక్తులకు గ్రామస్తులంతా సంఘీభావంగా వెంట వచ్చారు. 8మంది భవాని భక్తులు బెజవాడకు చేరుకొని అమ్మవారికి మొక్కులు సమర్పిస్తామని తెలిపారు. వీరియాత్ర సక్రమంగా జరగాలని గ్రామస్తులంతా దీవించారు.

## అచ్చర్లలో ఉచిత వైద్య శిబిరం

**కశింకోట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మండలం లో అచ్చర్ల గ్రామము లో ఉచిత వైద్య శిబిరం బుధవారం జరిగింది ఈ శిబిరం లో వైద్యులు మనీషా వైద్య తనిఖీ చేసి మందులు అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు ఉగ్గిని రమణమూర్తి, అనకాపల్లి హాస్పటిల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, మజ్జి నిరంజన్ కుమార్, నైనం శెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు, గుడబండిజాన్, నిమ్మదాల సూరి అప్పలరాజు, నిమ్మదాల రామారావు, నైనం శెట్టి నాగేశ్వరరావు (బూష), నిమ్మదాల నాగేశ్వరరావు,(బుజ్జి ), రేషన్ షాపు డీలర్ మదిని ఈశ్వరరావు, కూటమి నాయకులు ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## చెరువు ఆక్రమణలను తొలగించి ఆయకట్టు రైతులకు న్యాయం చేయండి

**మాకవరపాలెం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



మాకవరపాలెం గ్రామాన్ని ఆనుకొని ఉన్న కవిశెట్టివారి చెరువు ఆక్రమణలు తొలగించి, ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ మేరకు బుధవారం మాకవరపాలెం కవిశెట్టి వాని చెరువు ఆయకట్టు రైతులు తాసిల్దార్ బి.వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. మాకవరపాలెం రెవిన్యూ పరిధిలోని 171 సర్వే నంబర్ లో ఎ.8.68 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న చెరువు గర్భాన్ని సుమారు రెండు ఎకరాలు ఆక్రమణకు గురైందని ఆయకట్టు రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో ఇదే చెరువు ప్రైవేటుపరం చేసేందుకు కొంతమంది ప్రయత్నం చేయగా హైకోర్టును ఆశ్రయించినట్లు ఆయకట్టు రైతు చింతాశర్మ తాసిల్దార్ కు తెలియజేశారు. దీనిపై న్యాయపోరాటం చేసి చెరువును ఆయకట్టు రైతులకు అనుకూలంగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విషయం ఈ సందర్భంగా చింతాశర్మ తెలియజేశారు. 11452/2009 తో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు దీనిపై స్పందించి చెరువు ఆక్రమణలు తొలగించి, సరిహద్దులు నిర్ణయించి, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆయకట్టు రైతులు తరఫున మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, రుత్తల నాని, తదితరులు రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బి.వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు ప్రయోజనం చేకూరే ఆయకట్టు చెరువును కాపాడేందుకు హైకోర్టును ఆశ్రయించి, రైతులకు అనుకూలంగా ఉత్తర్వులు తీసుకువచ్చిన ఆయకట్టు రైతు చింతాశర్మ ను తాసిల్దార్ అభినందించారు. కవిశెట్టి వాని చెరువు విషయమై ఆక్రమణలు గుర్తించి తొలగిస్తామని, సరిహద్దు నిర్ణయించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎలమంచిలి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నోటీస్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



ఎలమంచిలి ఎంపీపీ బోదుపు గోవిందుపై అవిశ్వాస తీర్మానం నోటీసును బుధవారం ఇంచార్జ్ ఎంపీడీవో కు అందజేశారు. వైస్ ఎంపీపీ రాజాన శేషు , ముగ్గురు ఎంపీటీసీ లతో కలిసి బుధవారం ఎంపీడీవో ను కలిసి అవిశ్వాస తీర్మానాన్ని నోటీసును అందజేశారు. గతంలో వైసీపీలో కొనసాగుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజాన శేషు వైసీపీ నుండి జనసేన లోనికి చేరారు. అనంతరం జరిగిన పరిణామాలతో ఈరోజు ముగ్గురు ఎంపీటీసీలు మొత్తం నలుగురితో కలిసి గోవింద పై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపాదన చేశారు.

## పలువురు ఎంపీటీసీలు జనసేనలోకి చేరిక..

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



నియోజకవర్గం అత్తాపురం మండలం సెజ్ కాలనీ దెబ్బ పాలెం పంచాయితీ 1 వైసీపీకి చెందిన ఎంపీటీసీ అడిగర్ల శ్రీనివాసరావు, చౌడపల్లి ఎంపీటీసీ లాలం శ్రీనివాసరావు జనసేన పార్టీలోనికి చేరారు. బుధవారం మంగళగిరిలోని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జనసేన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వీరితోపాటు వైసీపీకి చెందిన గోవాడ కిరణ్ కుమార్ జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## నానోయూరియాతో నాణ్యమైన దిగుబడి

**మాకవరపాలెం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



యూరియాకు బదులుగా నానో యూరియా వాడకంవలన ఎరువు పనితనంతో పాటు దిగుబడి బాగుంటుందని మండల వ్యవసాయ అధికారి డి.అప్పారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఎం. నగరంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో నగరం రైతులకు క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ అధికారి డి.అప్పారావు మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన నేలలో వాయు కాలుష్యం తగ్గుతుందని, అంతేకాకుండా వ్యవసాయ రంగంలో డ్రోన్లు ద్వారా మందులు పిచికారి చేసేందుకు రైతులు సిద్ధమవ్వాలి అన్నారు. కార్యక్రమంలో ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ సత్యవేణి, వ్యవసాయానికి సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానిక రైతులు మహిళ రైతులు పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా ఎరువు..

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



మండలంలోని ఏటికొప్పాక, షకీలా పాలెం, ఎలమంచిలి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనం తరం యూరియా సరఫరా ఏటికొప్పాక,ఎలమంచిలి షెకిలపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా సరఫరా చేశారు.దీనిలో భాగంగా రైతులు వ్యవసాయ శాఖ వారికి వ్యవసాయ సహాయకులు రైతులు యొక్క సమన్వయంతో ఎరువుల పంపిణీ చేశారు. ఇప్పటికీ మండలంలో 512 మెట్రిక్ టన్నుల యూరియా ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతు లకు అందుబాటులో ఉండే విధంగా సరఫరా చేయడం జరిగినది. కార్యక్రమంలో విస్తరణ అధికారులు నూకరాజు నారాయణ,గ్రామ వ్యవసాయ సహాయకులు కుమార్ అరుణ,దీపిక పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

**అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ ఎం. వెంకట నారాయణ హెచ్చరించారు. బుధవారం అనకాపల్లి మార్కెట్ కి వచ్చే వాహనాలు, ఏరియా హాస్పిటల్ పరిసర ప్రాంతం లో ఉన్న ఆటో డ్రైవర్స్, అంబులెన్స్ డ్రైవర్స్, హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బందికి ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటో, అంబులెన్స్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. వారి వాహనాలను ఆసుపత్రి చుట్టుపక్కల ఎక్కడపడితే అక్కడ నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగజేయవద్దని, డీసీఎంఎస్ స్థలంలో కానీ లేక ప్రైవేటు ఖాళీ ప్రదేశము లో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. పరిమితి కి మించి ప్రయాణికులు ను తరలించడం చేయవద్దని, ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంను కలిగి ఉండాలని, ప్రయాణికులు వద్ద నుంచి కానీ రోగులు వద్ద నుంచి అధికం గా ఛార్జ్ చేయవద్దని సూచించారు. వాళ్లకు అన్ని సమయాలలో అందుబాటులో ఉండగలరని సూచించడం జరిగింది. అలాగే సెక్యూరిటీ గార్డ్ లకు కూడా హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయకుండా చూడాలని, ఎవరైనా అలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమకు తెలపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/24/2025 11:59 PM Page 1



## వడ్డీ మెట్టలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట గ్రామంలో ఉన్న పలు వార్డుల్లో బుధవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని ,కార్యదర్శి తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి, సర్పంచ్ గొర్ల రాఘవ కుమారిలు ఈ శానిటేషన్ పనులుఅవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సచివాలయాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి కావాలి :ఎంపీడీవో "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని అన్ని గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని దానితోపాటు ఆర్థికంగా బలోపేతం అవుతారని అందుకు గ్రామస్థాయి ఉద్యోగులు, సర్పంచులు సహకరించాలని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పిలుపునిచ్చారు. రెండు రోజులు పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన సర్పంచులు, లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు మంచి ఆలోచనతో కింద స్థాయి ఉద్యోగతో సహా అందరిని భాగస్వాములు చేసి గ్రామాల అభివృద్ధికి ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సర్పంచ్ అయినంపూడి చిన్న పేరాజు (బాబు ),నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, సర్పంచులు రెడ్డి వరహాలు, మునిషా బేగం ,సాదిరెడ్డి శ్రీను, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు లతోపాటు పలువురు ఉన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**కసింకోట, ప్రభాతవార్త**



పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం గ్రామంలో నాలుగు నెలలు దాటిన దూడల నుంచి ఆరోగ్యంగా ఉన్న పశువులన్నింటికీ ఈ వ్యాధి రాకుండా టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. చికిత్స కన్నా నివారణ ఎంతో మేలని సకాలంలో టీకాలు పశువులకు వేయడం వలన వ్యాధులు ప్రబలే అవకాశం తగ్గి ఉత్పాదక శక్తి తగ్గకుండా రైతుల ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం వచ్చే నెల 15వ తారీకు వరకు జరుగుతుందని పశుపోషకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశు వైద్య సిబ్బంది రఘువీర్ రాజేష్ భవాని పాల్గొన్నారు.

## మెయిన్ స్కూల్లో స్వస్థనారి స్వసక్తి పరివార్

**చోడవరం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



"స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా బుధవారం చోడవరం మెయిన్ పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీను, ఎంపీటీసీ కొట్టాపు రూపాదేవి చిన్న , వార్డు సభ్యులు రొంగలి దివ్య శేష పట్నాల సంతోష్ , స్కూల్ కమిటీ ఛైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు, శివాలయం గుడి డైరెక్టర్ శ్రీ. వేదుల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు లభ్యమైన విద్యార్థి మృతదేహం: తీవ్రంగా రోదిస్తున్న తల్లిదండ్రులు

**చోడవరం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట తాచేరు కాజ్వే వద్ద ఈనెల 23వ తేదీ మధ్యాహ్నం గల్లంతైన విజయరామ రాజుపేట గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి ఆదారి రోహిత్ మృతి చెందాడు. మంగళవారం మధ్యాహ్నం నుండి ముమ్మరంగా గాలించగా బుధవారం మధ్యాహ్నానికి మృతదేహం లభ్యం అయింది. పోలీసులు,గజ ఈతగాళ్ళు,అగ్నిమాపక సిబ్బంది,ఎస్టిఆర్ఎఫ్ దళాలు తాచేరు,పెద్దేరు నదులలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వివరకు గాయత్రి కాలేజ్ ఎదురుగా ఉన్న పెద్దేరు నదీతీరంలో గుర్తించారు. బుచ్చయ్య పేట ఎస్సై ఎ శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. కొడుకు మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్రంగా రోదించారు. ఆ సంఘటన చూసిన వారికి కంట తడి పెట్టించక తప్పలేదు.

## ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

**చోడవరం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సేవా పథకము దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకుల చేత జాతీయ సేవా పథకం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సేవా దృక్పథం అనేది విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని ,ఈ సేవా భావం వలన కుటుంబము ,రాష్ట్రము, దేశానికి సేవ చేయాలనే కాంక్ష అలవడుతుందని తెలియజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ పిచ్చమ్మ,డాక్టర్ రత్నాకరరావు,మాట్లాడుతూ"నాట్ మీ బట్ యు" నినాదం వంటి సేవా భావం కలిగి ఉండాలని, ఎన్ఎస్ఎస్ 3 యూనిట్ల ద్వారా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి మాతృదేశానికి సేవ చేసే భాగ్యాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. ఐ క్యు ఎ సి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి సీనియర్ అధ్యాపకులు హెచ్ సుధీర్, వి అప్పలనాయుడు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్య , డాక్టర్ మణి బాబు , డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కృష్ణారావు ,డాక్టర్ వాసు రాజు, సరస్వతి, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు ,కెమిస్ట్రీ సంతోష్,కంప్యూటర్ హేమ గణేష్ పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి

**చోడవరం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



చోడవరం పాత బస్టాండ్ లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాల లో భాగంగా మూడో రోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా వివిధ రకాల వంటలతో అలంకరణ చేసి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, అన్నపూర్ణాదేవి హోమం నీరాజనం మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.అనేక భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## ఆకు ముడత పురుగు నివారణకు చర్యలు

**గూడెం కొత్తవీధి,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని గూడెం కొత్త వీధి రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న బొద్దుమానుపాకల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని గూడెం కొత్త వీధి వ్యవసాయ అధికారి డి. గిరిబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పండించే వరి,వసుపు,రాజ్మా పంటలను పరిశీలించారు.పరిశీలనలో భాగంగా వరి పంటలో ఆకు ముడత పురుగు ప్రభావం ఎక్కువగా ఉంటే రైతులు క్లోరిఫైరిపాస్ (500 మిల్లీ లీటర్లు/ఎకరాకు) పిచికారి చేయాలని సూచించారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి**

**చింతపల్లి సెప్టెంబరు 24 ప్రభాతవార్త**



చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 26న జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. బుధవారం హామీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డి డి యు జీకే వై సమక్షంలో చింతపల్లి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ జాబ్ మేళా ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సీడాప్ గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నారు. ఈ జాబ్ మేళాకు ఎన్నికైన యువతి యువకులకు ఉచిత వసతి శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు కళాశాలలో డిగ్రీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు అలాగే చింతపల్లి పరిసర ప్రాంత యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ ఉద్యోగమేలకు హాజరయ్యే యువతి యువకులు వారి యొక్క టెన్త్ ఇంటర్ డిగ్రీ, పీజీ వంటి చదువుల్లో ఉత్తీర్ణత సాధించిన ధ్రువపత్రాలను తీసుకురావాల్సి ఉంటుందన్నారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## ఇంటర్ అడ్మిషన్స్ ధరఖాస్తు గడువు పొడిగింపు

**పాడేరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము (ఏ పీ ఓ ఎస్ ఎస్) ద్వారా 202526 విద్యా సంవత్సరంనకు సంబంధించి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్స్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము (ఏ పీ ఓ ఎస్ ఎస్ ) సంచాలకులు వారు నోటిఫికేషన్ జారీ చేసి ప్రభుత్వ వెబ్సైట్ నందు ధరఖాస్తు చేసుకోవడానికి 12062025 నుండి అవకాశం కల్పించిన విషయం విదితమే. పదవ తరగతిలో చేరుటకుగాను 14 సంవత్సరాలు నిండిన వారు మరియు ఇంటర్మీడియట్ చేరుటకుగాను పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు ధరఖాస్తు చేయుటకు అర్హులు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన 36 పాఠశాలలు మరియు 21 కళాశాలల ద్వారా అభ్యర్ధులు ధరఖాస్తు చేసుకొనవచ్చు. పొడిగించబడిన షెడ్యూల్ యొక్క వివరములు అర్ ల్ఎస్ . 200/ లేటు ఫీజుతో ఆన్లైన్ లో అక్టోబర్31 102035 వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది అని పేర్కొన్నారు ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. అదనపు సమాచారం కొరకు ప్రభుత్వ వెబ్ సైట్ ను లేదా మీకు సమీపంలోని ఎ1 సెంటర్ ను సంప్రదించి పూర్తి వివరములు పొందగలరు.

## ఆకస్మిక మృతి చాలా బాధాకరం

**- టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాండురంగ స్వామి**

**పాడేరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా జి మాడుగుల మండలం నూర్మతి ఆశ్రమ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న రూపవతి ఒక్క రోజుకే అనారోగ్యానికి గురై ఆకస్మికంగా మృతించెందటం చాలాబాధాకరం విషయం అని టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి ఆవేదన వ్యక్తం చేసారు. రూపవతి స్వగ్రామం సాలుగు చేరుకుని రూపవతి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పాండురంగ స్వామి మాట్లాడుతూ రూపవతి హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరం అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చే విధంగా ఎంతో మంది విద్యార్థులకు తీర్చిదిద్దారు. ఆమె మృతి పట్ల చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించాలని టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి అన్నారు. నివాళులు అర్పించిన వారిలో దేవరాజు, శోభన్, మురళి తదితరులు ఉన్నారు.

## మూడు కోట్ల రూపాయలతో మండలంలో అభివృద్ధి పనులు చేశాం

**- చింతపల్లి జెడ్ పి టి సి సభ్యుడు పోతురాజుబాలయ్య**

**చింతపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



గడచిన నాలుగేళ్లలో వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలకు గాను సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించి, మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నా రు. ఈ మేరకు చింతపల్లి జడ్పిటిసి గా బాధ్యతలు చేపట్టి నేటితో (బుధవారం) నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జడ్పిటిసి గా తాను బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిందన్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు జిల్లా పరిషత్ నిధులతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. మండలంలోని 17 పంచాయతీ లకు గాను 15 పంచాయతీ లలో సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనుల ద్వారా నిర్మాణాలు చేపట్టామన్నారు.ఇందులో భాగంగా 15 పంచాయతీలలోని గ్రామాల్లో సుమారు 40 బోరు బావులు నిర్మాణాలతో పాటు, సిమెంటు రహదారుల, మురుగు కాలువల నిర్మాణాలు, కల్వర్టుల ఏర్పాటు, అంగన్వాడీ కేంద్ర భవనాల మరమ్మత్తులు ఉన్నాయన్నారు.

## రంపచోడవరం జిల్లాను చేయండి...

**అంతర జిల్లా రహదారి పలు సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లిన ఎమ్మెల్యే**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



జిల్లాలు విభజనలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గాన్ని ప్రత్యేకజిల్లాగా ఏర్పాటు చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ముఖ్యమంత్రిని కోరారు. లేకపోతే రంపచోడవరం నియోజకవర్గాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే కొనసాగించాలని ఎమ్మెల్యే విన్నవించారు. అడ్డతీగల... ఏలేశ్వరం అంతర జిల్లా రహదారి సమస్య, కిర్రాబు వద్ద మడేరు వాగుపై అనకట్ట నిర్మాణం వంటి పలు సమస్యలను ముఖ్యమంత్రికి తెలిపారు. అంతర జిల్లా రహదారి క్వారీ లారీల వలన పూర్తిగా ఛిద్రం అయి పోయిందని దానిని శాశ్వత ప్రాతిపదికంగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ ఎం. శిరీషా దేవి విజయ్ భాస్కర్ కోరారు. ఈ మేరకు శాసనసభ సమావేశాల్లో ఉన్న ఆమె మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించారు.

## అక్టోబర్ 15వ తేదీన నిర్మాణ భవనాలు అప్పగించాలి

**- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ**

**అరకు రూరల్, సెప్టెంబర్ 24: ప్రభాతవార్త**



డుంబ్రిగూడ మండలంలో పలు భవనాల నిర్మాణ పనులు అక్టోబర్ 15 నాటికి అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెగ్యులర్ ఇన్స్పెక్షన్ లో భాగంగా బుధవారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమని శ్రీ పూజ డుంబ్రిగూడ మండలంలో పలు నిర్మాణ భవనాలు సందర్శించారు. అందులో భాగంగా అరమ గ్రామం మరియు పంచాయతీ లో హెల్త్ సెంటర్ ను, గోళంబో గ్రామం ఆరమ పంచాయతీ లో మల్టీపర్పస్ సెంటర్ ను, డుంబ్రిగూడ గ్రామంలో గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హాస్టల్ స్కూల్స్ బాయ్స్, కొర్ర గ్రామం మరియు పంచాయతీ లో అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ భవనానికి ప్రహరీ గోడకు ప్రపోజల్స్ పెట్టమని అధికారులను ఆదేశించారు. భవనాలు నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. మరియు నాణ్యత వెరిఫికేషన్ ప్రొసీజర్ పై ఆరా తీశారు. భవనాల విస్తీర్ణ మరియు భవనాల అంచనాల వ్యయం అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ 15 కల్లా హెల్త్ సెంటర్, మల్టీపర్పస్ సెంటర్ ని నిర్మాణ పనులు పూర్తి చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. భవనాలు ఉపయోగంలో వచ్చాక గిరిజన ప్రజలు ఎంతమంది లబ్దిపడతారని ఆరా తీశారు. నిర్మాణ మొదటి స్టేజ్ లో ఉన్న భవనాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కొర్ర గ్రామంలో గ్రామస్తులు అంగనవాడి భవనం లేక ఇబ్బందికి గురవుతున్నారని త్వరితగత నిర్మాణ పనులు పూర్తి చేసి ఉపయోగంలో తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఇ ట్రైబల్ వెల్ఫేర్ డుంబ్రిగూడ టి. అభిషేక్, సిడిపిఓ రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదస్థాయిలో లక్ష్మీపురం చెరువు ముంపుకి గురవుతున్న పంటలు

**చోడవరం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్ష్మీపురం పెద్ద చెరువు పొంగి పొర్లుతుంది. చెరువుగట్టు దాటి నీరు ప్రవహిస్తునడంతో పంట పొలాలు ముంపుకి గురవుతున్నాయి. గత పది రోజులుగా కురుస్తున్న వర్షం తో పాటు కోణం రిజర్వాయర్ మీరు విడుదల చేస్తుండడంతో లక్ష్మీపురం చెరువు ప్రమాద స్థాయి కి చేరుకున్నట్టు గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో చెరువు కింద ఉన్న పంట పొలాలు ముంపుకు గురైనట్టు రైతులు చెబుతున్నారు.

## కూనవరం పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై అధికారుల బృందం రికార్డుల తనిఖీ

**కూనవరం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



కూనవరం మేజర్ గ్రామపంచాయతీ నిధులు వినియోగంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై రంపచోడవరం డివిజనల్ పంచాయతీ డిడిఓ కోటేశ్వరరావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి సుబ్బారావుల ఆధ్వర్యంలో 6 గురు సభ్యుల బృందం బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రికార్డుల తనిఖీ అనంతరం రికార్డులను రంపచోడవరం డివిజన్ కార్యాలయానికి తరలించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రికార్డుల తనిఖీ కొనసాగింది. అనంతరం విలేకరులతో వారు మాట్లాడారు. పంచాయతీ పరిధిలో పనిచేసిన పనులకు సంబంధించి రికార్డులను, ఎంపీలను పరిశీలించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గోదావరి రేవు పాటకు సంబంధించిన రూ.21,50,000 వేల రూపాయలు ట్రెజరీకి జమ చేయడం జరిగిందన్నారు. అలాగే రుద్రం కోట పంచాయతీలో కూడా సొమ్ములు చెల్లించడం జరిగిందని వివరించారు. చేయని పనులకు చేసినట్లు బిల్లుల చెల్లింపులు జరిగినట్లు చేస్తున్న ఆరోపణలపై మాట్లాడుతూ ముందుగా రికార్డులను, ఎంబీలను పరిశీలించడం జరుగుతుందని తదనంతరం అవసరం అనుకుంటే ఉన్నతాధికారుల ఆదేశం ప్రకారం ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుందని వివరించారు. అభియోగాలన్నీ రికార్డుల పరంగా పరిశీలిస్తున్నట్లు వివరించారు. తర్వాత జల జీవన్ మిషన్ కు సంబంధించిన నిధులు విషయంపై ఇందుకు సంబంధించిన పనులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. తర్వాత సర్పంచ్ చనిపోవడంతో ఉప సర్పంచ్ గా ఉన్న హేమంత్ సర్పంచ్ గా బాధ్యతలను స్వీకరించడం సమర్థనీయమేనని అన్నారు. ఇది ఎన్నికల కమిషన్కు సంబంధించిన అంశమని, పంచాయతీ ఎన్నికల వరకు సర్పంచ్ గా కొనసాగవచ్చునని అన్నారు. రికార్డుల తనిఖీకి గతంలో గ్రామ కార్యదర్శిగా పనిచేసిన సురేష్ హాజరు కావడం, రికార్డులను చూపించడం జరిగింది. ఈ రికార్డుల తనిఖీ బృందంలో మోటుగూడెం గ్రామ కార్యదర్శి మోహన్, చింతూరు కార్యాలయం నుండి గంగరాజు, డి ఎల్ పి ఓ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన తనిఖీ బృందానికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండారు సాంబశివరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ అధ్యక్షులు కుంజా శ్రీనులు ఆరోపణలతో కూడిన దరఖాస్తులు అందించినట్లు తెలిపారు. అలాగే 2023 24 వరకు ఆడిట్ పూర్తయిందని, 202425 ఏడాదికి సంబంధించి ఆడిట్ జరగాల్సి ఉందన్నారు.

## వ్యూ పాయింట్ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించండి

**- ఏపి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నోగిలి అప్పన్న**

**అరకు రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని మాడగడ సన్రైజ్ వ్యూపాయింట్ అభివృద్ధికి మాడగడ, పకనగుడ గ్రామస్తులు సహకరించాలని ఏపీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నోగిలి అప్పన్న కోరారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాడగడ వ్యూ పాయింట్ ప్రాంతం పూర్తిగా అటవీ శాఖకు చెందిన రిజర్వ్ అటవీ ప్రాంతంగా ఏ.పి అటవీ చట్టం 1967, నోటిఫికేషన్ 15 ,జి ఓ యం.ఎస్ నంబర్ 748 ఫారెస్ట్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ( 8111978 ఫారెస్ట్ 111) గెజిట్ ఆదరంగా ధ్రువీకరించబడిందని చెప్పారు. అయితే అటవీ అభివృద్ధి లో భాగంగా ప్రస్తుత వ్యూపాయింట్ ప్రాంతం తో పాటు కొంత ప్రాంతం పకనగుడా వి ఎస్.ఎస్ పనులు అభివృద్ధి కి కేటాయించి, ఆ ప్రాంతం లో వి.ఎస్ ఎస్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. 1993 లో జె యాప్ యం మరియు సి.యాప్.యం ద్వారా అటవీ అభివృద్ధి చేశారని తెలిపారు. వ్యూ పాయింట్ ప్రాంతం పూర్తిగా అటవీ శాఖకు చెందినదని, కానీ మాడగడ గ్రామస్తులు వ్యూపాయింట్ మీద ఆధారపడి జీవిస్తుండడంతో మాడ గడ పకనగూడ గ్రామస్తులకు సమానంగా ప్రాతినిధ్యం ఇచ్చి, అన్ని విధాలుగా సహాయం, అభివృద్ధి కల్పించాలన్న ఉద్దేశంతో గతంలో సిబిఈటి ప్రతిపాదనలు ఉన్నపటికీ, అధికార ఆమోదం ద్వారా ప్రస్తుతం 25 లక్షల నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే మాడగడ వ్యూ పాయింట్ ప్రాంతంలో సి.బి. ఇ.టి పనులు మొదలు పెట్టేందుకు సిబ్బంది సిద్ధమైనట్లు తెలిపారు. వ్యూపాయింట్ ద్వారా వచ్చిన ఆదాయం తో కమిటీ భాగస్వామ్యంతోనే వ్యూపాయింట్ అభివృధి జరుగుతుందన్నారు. వ్యూ పాయింట్ పై ఆధారపడి జీవిస్తున్న ఎవరికీ నష్టం జరుగదన్నారు. వ్యూపాయింట్ అభివృద్ధికి మాడగడ, పకనగుడ ప్రజలు సహరించాలని, ఆందోళన కార్యక్రమాలను చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. అయితే మడగడ వ్యూ పాయింట్ పై ఏకో టూరిజం వద్దని, గ్రామ పంచాయతీ జాతీయ ప్రజా ప్రయోజన స్థలం గా ప్రకటించి, గ్రామ పంచాయతీ ద్వారా నిర్వహించాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గ్రామస్తులు ఏకగ్రీవంగా గ్రామసభ తీర్మానం కూడా చేశారు.

## సత్తా చాటిన సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి**

**చింతపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**




ఆగస్టు నెలలో జరిగిన అగ్రిసెట్ 20 25 పరీక్షల్లో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ చింతపల్లికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో ఉన్న సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారన్నారు. ప్రథమ స్థానంలో తర్ర రాంజీ(శ్రీకాకుళం), ద్వితీయ స్థానం కుంతూరు మురళీకృష్ణ(పాడేరు), తృతీయ స్థానంలో మినుముల రాజ్ కుమార్(జి మాడుగుల), అలాగే నాలుగవ స్థానంలో పట్నాల శ్రీ కావ్య(విశాఖపట్నం) తొలి నాలుగు ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామితో పాటు, శాస్త్రవేత్త బాల హుస్సేన్ రెడ్డి, బయ్యపు రెడ్డి, మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని తెలిపారు.

## గాయపడిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుని ఆదుకోవాలి: సిఐటియు డిమాండ్

**అరకు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో ప్రమాదవశాస్తు విద్యుత్ షాక్ గురై గాయపడిన కాంట్రాక్టు కార్మికుడు మజ్జి అప్పలరాజు ను ఆదుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది . అరుకులోయ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న మజ్జి అప్పలరాజు మంగళవారం విద్యుత్ స్తంభం నుండి కరెంట్ షాక్ తగిలి ప్రమాదానికి గురై, స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు గాయపడిన అప్పలరాజును పరామర్శించారు. తక్షణం విద్యుత్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అప్పలరాజుకి మెరుగైన వైద్యం అందించాలని సందర్భంగా ఉమామహేష్ డిమాండ్ చేశారు. అప్పలరాజు మెడ భాగం, వెడమ చెయ్యి, కాలు తీవ్రమైన గాయాలు అయ్యాయని తెలిపారు. ఆర్థికంగా వారి కుటుంబానికి సహాయం అందించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు అన్ లిమిటెడ్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కోటి రూపాయలు ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు.పరామర్శించిన వారిలో విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అరకు ఏరియా కార్యదర్శి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలకు లైఫ్ స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం

**చింతపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**




వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో చింతపల్లి, కొమ్మంగి , కొత్త పాలెం, చౌడుపల్లి, లోతు గడ్డ, అన్నవరం, తమ్మింగుల పంచాయితీలలో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లోని కిషోర్ బాలికలకు లైఫ్ స్కిల్స్ మానసిక ఆరోగ్యం మానసిక భద్రత సురక్ష భవిష్యత్తు ప్రణాళికలపై అలాగే డిజిటల్ లెటర్స్ అనే అంశాలపై కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా కిషోర్ బాలికలకు గ్రామీణ బాలికల ఎదుగుదలకు వారి మానసిక ఆరోగ్యం మరియు భవిష్యత్తు ప్రగతి కి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు బాలికలు తమ నిర్ణయాలు తాము తీసుకునేలా ధైర్యంగా ముందుకు సాగేలా చేయడం మా లక్ష్యం అని వాసవ్య మహిళా మండలి సభ్యులు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తల్లిదండ్రులు ఈ కార్యక్రమన అభివృద్ధి శిక్షణ తరగతులు తరచూ జరగాలని అభిప్రాయాలను వెలిబుచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుబ్బారావు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయవాడ పాదయాత్రగా బయలుదేరిన భవానీలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త**



దసరా భవానీ దీక్షలను చేపట్టిన వైస్సార్సీపీ నేతలు కొమరాపురం కు చెందిన ఆధ్య రమేష్, జడ్డంగి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి దుర్గబాబు ఇద్దరు బుధవారం మధ్యాహ్నం పాదయాత్రగా జడ్డంగి నుండి బయలుదేరారు. జడ్డంగిలో యాత్రకు ముందు వైస్సార్సీపీ నేతలు కొంగర మురళీకృష్ణ, అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి లు ఇరువురు భవానీలకు పూలమాలలను వేశారు. 250 కి. మీ పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.

## జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు వంగపల్లి పేట వాసి ఎంపిక..



చీపురుపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

చీపురుపల్లి మేజర్ పంచాయితీ పరిధిలో గల వంగపల్లి పేట గ్రామానికి చెందిన రెడ్డి లక్ష్మీ నాయుడు అనే యువకుడు జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల స్థానిక నాయకులు గ్రామస్తులు ఆయనను ప్రశంసిస్తున్నారు. ఈ మేరకు బుధవారం నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు లక్ష్మణ నాయుడు ను ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఎచ్చర్ల ట్రిబుల్ఐటీ అంగ్ల ఉపాధ్యాయుడుగా రెడ్డి లక్ష్మీనాయుడు విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు లక్ష్మణనాయుడు బాడీ బిల్డింగ్ పోటీలలో ఎన్నో బహుమతులు సంపాదించి చీపురుపల్లికి అదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా వలి రెడ్డి శ్రీనివాస నాయుడు కొనియాడారు. గతంలో టీమాస్ జిమ్ము ద్వారా యువకను ఎంతగానో బాడీ బిల్డింగ్ తీర్చిదిద్దారు అన్నారు. ఈనెల 14వ విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షనియమని ఈ సందర్భంగా వలి రెడ్డి ప్రశంసించారు. జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు డిసెంబర్ 14 ,15 ,16తేదీలలో చండీగఢ్లో నిర్వహించనున్న పోటీలకు అర్హత సాధించిన లక్ష్మణ నాయుడు వివరించారు. జాతీయస్థాయిలో చీపురుపల్లి ప్రాంత పేరును నిలబెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని లక్ష్మీనాయుడు వివరించారు. పోటీలో పాల్గొనడానికి వెళ్తున్న లక్ష్మణనాయుడుకు వలిరెడ్డి శ్రీనివాసనాయుడుతో పాటు వైస్సార్సీపీ నాయకులు అలిగి శ్రీను, గడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, యమ్. కృష్ణ, గెరిడి రామారావు, డబ్బాడ ఆనంద్, వెంకీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కొండపాలెం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రామ సుందర్ రెడ్డి

గరివిడి సెప్టెంబర్,24 ప్రభాత వార్త



కొండపాలెం(గరివిడి) మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి బుధవారం సందర్శించారు. కార్యాలయంలో పంచాయతీ కార్యనిర్వాహణాధికారి ఎస్.నాగమణిని పంచాయతీ ప్రజలకు అందిస్తున్న తాగునీటి పథకాలకు సంబంధించి క్లోరినేషన్ చేస్తున్నారా అని ప్రశ్నించారు. నిత్యం క్లోరినేషన్ చేస్తున్నట్లు ఈ.ఓ.నాగమణి తెలిపారు. సురక్షిత మైన తాగునీరు ప్రజలకు అందివ్వాలని కలెక్టర్ సూచించారు. చిన్నారులకు వ్యాక్సినేషన్ వేస్తున్నారా, పిల్లల ఇంటికి వెళ్లి వేస్తున్నారా లేదా అని వైద్య సిబ్బంది కి కలెక్టర్ ప్రశ్నించారు. హాజరు జాబితాను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ గవర మధుసూదన రావు, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, ఈ ఓ ఎస్.నాగమణి ,రెవెన్యూ,పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపాత్రుని పాలెం సచివాలయం లోస్వస్త్ నారీ సశక్తి పరివార్

కొత్తవలస, సెప్టెంబర్,24 ప్రభాతవార్త



గర్భిణీలకి, పిల్లలకి పౌష్టికాహారం తోటే సంపూర్ణ ఆరోగ్యం అని విశాఖపట్నం పార్లమెంట్ తెలుగు యువ ఉపాధ్యక్షులు లెంక శ్రీను అన్నారు. బుధవారం కొత్తవలస మండలంలోని రాజా పాత్రుని పాలెంలో వైద్యాధికారి డా.శీతల్ వర్మ, సర్పంచ్, అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే,సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి వ్యాధినిరోధక టీకాలు, మంచి పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కి, యుక్త వయసు అమ్మాయిలకి, 60సంవత్సరాల మహిళలకు కి బీపీ, షుగర్, హెచ్. బి. క్యాన్సర్ స్క్రీనింగ్, రక్త హీనత పరీక్షలు, క్షయ పరీక్షలు, ప్రసూతి, శిశు సంరక్షణ కార్డ్ పై మహిళలు కి అవగాహన కల్పించారు. మహిళలు జీవన విధానం, ఆహార అలవాట్లు, జంక్ ఫుడ్స్ వినియోగం,పిల్లలు కి వ్యాధినిరోధక టీకాలు అవశ్యకత అంగన్వాడీ పిల్లలకి పోషణ అభియాన్, ఎత్తులు, బరువులు చూడటం, ఐసీడీఎస్, అంగన్వాడీ సిబ్బంది పోషణ అధికారి ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్ వైజర, ఎ.ఎల్.హెచ్.పి.ఐ,అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై గర్భిణీ, బాలింతలకు అవగాహన..

శృంగవరపుకోట,సెప్టెంబర్24, ప్రభాతవార్త



స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట ఐసీడీఎస్,కొట్టాం పిహెచ్ సీ సెక్టార్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మవరం గ్రామ సచివాలయంలో బుధవారం గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో కొట్టాం పీహెచ్ సీ డాక్టర్ లావణ్య పాల్గొని పౌష్టికాహారం అవశ్యకత అలాగే స్త్రీశక్తి గురించి గర్భిణీలు,బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య పధకాలను మహిళలు బాలికలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లావణ్య తెలిపారు.గ్రామ సచివాలయంలో పౌష్టిక ఆహారం స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ధర్మవరం సర్పంచ్ సన్యాసయ్య,సిహెచ్ఓ వేణుగోపాల్,న్యాయవాది కామేశ్వరరావు,గ్రామ పెద్దలు లగుడు తిరుపతి, పైడితల్లి,వైద్య సిబ్బంది రమణమ్మ,ఉదయలక్ష్మి,విజయ, రామకృష్ణ,దాలి నాయుడు ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ,అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎక్కడైనా ఉద్యమం బాట ఒక్కటే..



### రైతు సంఘం ఉపాధ్యక్షుడు..95వ రోజుకు చేరిన నిరసనలు..

శృంగవరపుకోట,సెప్టెంబర్24, ప్రభాతవార్త

ఎక్కడైనా ఉద్యమం బాట ఒక్కటేనని ఉద్యమాన్ని ఎవరు అణిచివేయలేరని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్ తెలిపారు. మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ అమ్మపాలెం రైతు బరోసా కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన జిందాల్ నిర్వాసితుల నిరసనల కార్యక్రమంలో చల్లా జగన్ పాల్గొన్నారు.ఈసందర్భంగా నిర్వాసితులకు అండగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిందాల్ నిర్వాసితులు శాంతి యుతంగా చేస్తున్న నిరసనలకు అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించడం అన్యామన్నారు. బొడ్డవర ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు కోసం 18ఏళ్ల క్రితం జిందాల్ సంస్థ రైతులు వద్ద కారుచౌకగా భూములు తీసుకుని చాలా హామీలు ఇచ్చిందని అవి నేటికీ నెరవేర్చాలేదన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయలేనప్పుడు తిరిగి రైతులకు భూములు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.నేటికీ నిరసనలు ప్రారంభించి 95రోజులు కావస్తున్నా ప్రభుత్వం గాని జిందాల్ యాజమాన్యం గాని స్పందించకపోవడం దారుణమన్నారు.పోలీసులుతో ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం మానుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు అండగా నిలవాలని సమస్యలు పరిష్కరించేవరకు వరకు వారికి అండగా ఉంటూ ఉద్యమం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం..

చీపురుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



దేవీ నవరాత్రులు మూడవ రోజు సందర్భంగా చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా బుధవారం నాడు అలంకరించబడ్డారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఉద్యోగులు స్థానిక భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు చండీ హెూమం నిర్వహించి ఘనంగా సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి కనకమాలక్ష్మి ఆలయ కమిటీ నిర్వాహకులు కార్యదర్శి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్ భవణంకు శుభం కార్డ్ పడుతుందా లేదా ...!



### క్యాంటీన్ పనులు ఆపాలంటు కోర్టు నోటీసులు

సాలూరు సెప్టంబర్ 25 ప్రభాతవార్త

సాలూరు ప్రజలు ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్.టీ.ఆర్ అన్నక్యాంటీన్కు ఇంతత్వరగా శుభం కార్డుపడే సూచనలు కనడడం లేదని సమాచారం చక్కర్లు కొడుతుంది. ఎందుకంటే అన్నక్యాంటీన్ నిర్మాణ పనులు ఎక్కడకక్కడే ఆపా లంటు కోర్టు నోటీసులు జారీ చేయడంతో కథ మళ్లీ మొదటి కొచ్చినట్లు కనపడుతుంది. అసలు వివరాలు చూద్దాం మంత్రి సంధ్యారాణి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అన్నక్యాంటన్ భవణ నిర్మాణం ఇంతవరకు పూర్తి కాకపోవంతో పలువిమర్శలు వెల్లు వెత్తున్నాయి.గత ఏడాది ఆగస్ట్ 14 అట్టహసంగా తాహిసీల్థార్ కార్యలయం ఆవరణలో సూమారు 60 లక్షల వ్యయంతో అన్నక్యాంటీన్ కు మంత్రి చేతులు మీదుగా శంకుస్థాపన చేసారు.కాంట్రాక్టర్ మొదట్లో పనులు జట్ స్పీడ్ లో జరిపినా మధ్యలో బిల్లులు పడక చేతులేత్తిసిన సంగతి అందరికి తెలిసిందే.నోటీలు రావడం నిజమని దీనిపై స్టేటస్కో ఉన్నందున మళ్లీ కోర్టు తీర్పు అనుసరించి అన్న క్యాంటీన్ భవణ నిర్మాణ పనులు చేపట్టాలని మున్సిపల్ డీఇ ప్రసాద్ బుధవారం వివరణ ఇచ్చారు.ఈ విషయాలు తెలియని పేదప్రజలు అన్న క్యాంటీన్ ప్రారంభమైతే తమఆకలి 5 రూపాయలకే తీరుతుందని ప్రతీరోజు ఆశగా ఆ భవణం వైపు చూస్తున్నారు.అలాగే అన్న క్యాంటీన్ కు అసలు శుభం కార్డ్ పడుతుందా లేదా అని జనాలమధ్య ఇప్పుడు పెద్దచర్చ నడుస్తుంది.

## కోటికి పెంట పంచాయతీలో విద్యుత్ దీపాలు అలంకరణ

పాచిపెంట, సెప్టంబర్ 25 ప్రభాతవార్త



మండలంలో కోటికి పెంట పంచాయతీ పరిధిలో గల కోడి కాళ్ళ వలస గరెల్ల వలస చండివలస గోగాడవలస తదితర గ్రామాల్లో వీధిల్లో విద్యుత్తు బల్బులును స్తంభాలకు వేయించడానికి బుధవారం ఎలక్ట్రిషన్ తీసుకువచ్చి దగ్గరుండి సర్పంచుఇజ్జాడ అప్పలనాయుడు, పై గ్రామాల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ లైట్లు వేయడంతో ఆ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. సమస్య వచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు స్పందించిన సర్పంచ్ అప్పలనాయుడు కు ఆయనకు ప్రజలు అభినందించారు. అదేవిధంగా పారిశుధ్య పనులు ను పర్యవేక్షించారు.

## ప్రతి బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా.. సూపర్వైజర్ శశికళ

చీపురుపల్లి సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పుట్టే ప్రతి బిడ్డకు తల్లిపాలే మొదటి టీకాగా పనిచేస్తాయని చీపురుపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ వివరించారు. చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పోషణ మాహ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని విజయ కాలనీలో అంగన్వాడి సెంటర్ వద్ద తల్లులకు అవగాహన సదస్సు బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శశికళ పాల్గొని తల్లిపాల విశిష్టత కోరకు తల్లులకు వివరించారు. తల్లి పాలల్లో ఐని లెవెల్ ఎక్కువగా ఉండటం వలన ప్రతి బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తాయని సూపర్వైజర్ తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత కొరకు ఈ సందర్భంగా తల్లులకు వివరించారు. పిల్లల ఆటపాటల విద్యతోపాటు బాల్య దశ నుండి నేర్పించవలసిన బోధన కొరకు ఈ సి సి ఈ కోఆర్డినేటర్ రమణ వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి. శశికళ ,అంగన్వాడి టీచర్ భారతి ,ఆశా వర్కర్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## పి4 సర్వే పై అవగాహనా సదస్సు - సన్యాసి రావు ఇంచార్జి ఎంపిడివో



రామభద్రపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్, విజయనగరం వారి ఆదేశములు ప్రాక్టికి స్వర్ణాంధ్ర ఏ 2047- పి4 ఇంటియేటివ్ కార్యక్రమం అనగా "పేదరికాన్ని నిర్మూలన మరియు అణగారిన కుటుంబాల ఆర్థిక మరియు సామాజిక స్థితిని పెంచడం" కొరకు గ్రామ సచివాలయ సిబ్బంది అందరకు శిక్షణ కార్యక్రమము తే.24.09.2025 దీ మండల ప్రజా పరిషత్, రామభద్రపురం మండలం సమావేశ భవనంలో నిర్వహించబడినది ఎంపీ డీ ఓ మాట్లాడుతూ అన్ని సచివాలయం సిబ్బంది అయ్యిన మీరు అన్ని కొనాల్తో ప్రజలు సమస్య పరిష్కారం చేయాలి అని హితావు పలికిరి

## బడిదేవరకొండ అక్రమ మైనింగ్ లైసెన్స్ ను రద్దు చేయాలి



### బంగారి దొర కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి

పార్వతీపురం, సెప్టెంబర్24, ప్రభాతవార్త

బడిదేవర కొండపై గ్రానైట్ మైనింగ్ అన్ని అనుమతులతో జరుగుతున్నట్లు మైనింగ్ జిల్లా అధికారి ప్రకటన విడుదల చేయడం దారుణమని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, గ్రామీణ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స నరసింగరావు అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బడిదేవరకొండ తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వం లైసెన్స్ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. బడిదేవర కొండ వదిలి ఎలుగుల మెట్టపై ప్రజాభిప్రాయసేకరణ చేసామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బడిదేవర కొండపై హద్దులు నిర్ణయించకుండా గ్రానైట్ త్రవ్వడానికి మైనింగ్ డిపార్ట్మెంట్ ఎలా అంగీకరిస్తుందని అన్నారు. అది మా రిజర్వ్ ఫారెస్టు ప్రభుత్వ భూమని, హద్దులు చూపమని ఫారెస్ట్ అధికార్లు ఎంత మొత్తుకున్నా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఫారెస్టు అధికార్ల అభ్యంతరాలను నివృత్తి చేసి అనుమతులు ఇవ్వొచ్చని హై కోర్టు గతంలో ఆర్డర్ ఇచ్చిందని, ఫారెస్ట్ అధికార్ల అభ్యంతరాలు పట్టించుకోకుండా మైనింగ్ అనుమతులు ఎలా ఇచ్చారో ఎవరి ఒత్తిడితో ఇచ్చారో చెప్పాలని అన్నారు. సిల్ట్ సిడిమెంట్ ప్రవాహాన్ని ఆపడానికి వర్కింగ్ పిట్ కోసం డ్రెయిన్ మరియు సిల్టేషన్ ప్లాంట్ నిర్మిస్తామని గ్రానైట్ కంపెనీ ప్రతినిధి హామీ ఇచ్చిన అది ఇంతవరకు నెరవేర్చకుండానే సంవత్సర కాలంగా మైనింగ్ జరుగుతుంటే మైనింగ్ డిపార్ట్మెంట్ ఆపకపోవడం ప్రజలకు ద్రోహం చేసినట్టేనని అన్నారు. ఆ షిఫ్ట్ చెరువులో చేరడం వల్లనే పాడి బంగారి దొర మరణానికి కారణమైందని అయినా మైనింగ్ అధికార్లు గ్రానైట్ కంపెనీపై చర్యలు తీసుకో పోవడం దారుణమని అన్నారు. ఫారెస్ట్ అధికార్లు వచ్చి గిరిజనుల భూములు గ్రానైట్ కంపెనీ ఆక్రమించిందో తేల్చడంలో జాప్యం ఎందుకని నిలదీశారు. గ్రానైట్ మైనింగ్ లీజు లైసెన్స్ రద్ద చేయాలని, గ్రానైట్ మైనింగ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని, బంగారి దొర కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కొండ రక్షణ కొరకు భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రసాయనాల కంటే కషాయాలే మిన్న



పాచిపెంట, సెప్టెంబర్24, ప్రభాతవార్త

రైతులు పండించిన పంటల్లో రసాయనికి ఎరువులు కంటే కషాయాలను తయారుచేసి పంటలకు వేసినట్లయితే ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో బుధవారం విశ్వనాథపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. భాగంగా ప్రకృతి సేద్య పద్ధతులలో పండిస్తున్న కూరగాయల పంటల నమూనాలను పరిశీలించారు. యువ రైతు హర్షద్ పండిస్తున్న చిక్కుడు బీర వంగ మిరప పండ్ల తోటల నమూన రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు రైతు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎలాంటి పురుగుమందులు తెగులు మందులు వాడలేదని కేవలం జీవామృతాలు కషాయాలతోనే సాగు చేస్తున్నానని తెలిపారు. అనంతరం ఐసిఆర్ పి కుమార్ ఆధ్వర్యంలో ద్రవ జీవామృతం మరియు జిల్లేడు ద్రావణం తయారు చేయించడం జరిగింది రైతులు కనీసం తినే తిండి గింజల వరకు అయినా సరే అతి చిన్న మొత్తంలో ప్రకృతి సేద్యం కొనసాగించాలని నేల పంట మానవాళి ఆరోగ్యం అంతా ప్రకృతి సేద్యం పైనే ఆధారపడి ఉందని రైతులందరూ అన్ని పంటలను నెలాఖరులోగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని కొనుగోలు కేంద్రాలకు తరలించినప్పుడు తప్పనిసరిగా ఈ పంట ఐడి ఉండాలని కోరారు. క్లస్టర్ ఇంచార్జి విజయ్ వి ఏ ఏ అశ్విని లావణ్య మోడల్ మేకర్ రాము మరియు రైతులు పాల్గొన్నారు.

## వి ఆర్ ఎస్ చైర్మన్ ఊరికి సాగునీరు



మక్కువ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

సిపిఎం, మరియు రైతుల పోరాట ఫలితంగా విఆర్ఎస్ కాలువలు బాగు చేసిన అధికారులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 19వ తారీఖున రైతులు పంట కాలువలను పరిశీలించడం జరిగింది. తూరుమామిడి రైతులు వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ ఆర్.బి.సి లో19 ఎల్ కాలువ మరమ్మతులు పనులు చేయాలని అలాగే వెంగళ రాయ సాగర్ లో గల ఆర్బిసి,ఎల్బిసి పరిధిలో చివర ఆయికట్టుకు నీరందించాలని తూరుమామిడి పరిధిలో 19 ఎల్ కాలువను పరిశీలించి నిరసన తెలియజేశారు. దీనికి స్పందించి వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు అధికారులు సెప్టెంబర్ 24వ తేదీన యంత్రాలతో కొండంబుచ్చంపేట నుండి 19 ఎల్ కాలువను శాంతేస్వరం పక్కివాని చెరువు వరకు బాగు చేయడం జరిగింది. దీనిని సిపిఎం పార్టీ తరఫున అభినందిస్తున్నామని ఇలాగే అన్ని వెంగలరాయ సాగర్ ప్రాజెక్టు పరిదిలో గల కాలువలు అన్ని మరమ్మత్తులు చేసి చివరి ఆయికట్టు వరకు నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బీమా సంకల్పం మేమంతా సిద్ధం పోస్టల్ జిఎం





బొబ్బిలి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

భీమా సంకల్ప కు మేమంతా సిద్ధంగా ఉన్నామని పోస్టల్ జనరల్ మేనేజర్ సిహెచ్ శివ నాగరాజు. బుధవారం బొబ్బిలిలో డివిజనల్ స్థాయి పోస్టల్ బీమా సంకల్ప్ ప్రోగ్రాం అవగాహన సదస్సుకు విచ్చేసిన రాష్ట్ర జనరల్ మేనేజర్ సిహెచ్ శివ నాగ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 28 ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నాయి గ్రామీణ స్థాయిలో మా పోస్టల్ ఇన్సూరెన్స్ తపాలా ఇన్సూరెన్స్ పొదుపు సంఘాల ఖాతాలు మా దగ్గరే అత్యధికంగా ఉన్నాయని ఆయన అన్నారు డివిజన్ స్థాయిలో పోస్టల్ ఇన్సూరెన్స్ ప్రీమియం లక్షన్నర చేయడమే లక్ష్యంగా చేసుకున్నామని దీనికోసం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒకటే కార్యక్రమం తలపెట్టమని ఆయన అన్నారు దేనికి క్రింద స్థాయి పోస్టల్ శాఖ కృషి చాలా అవసరమని అన్నారు మా లక్ష్యానికి మించి మేము కోటిన్నర ప్రీమియం ఈ మూడు రోజుల్లో చేయుటకు లక్ష్యంగా చేసుకొనమని ఆయన అన్నారు. బొబ్బిలి పార్వతిపురం డివిజన్లో ఎక్కువ ఇన్సూరెన్స్ పొదుపు ఖాతాల లక్ష్యాలను మించి చేస్తున్నమని అన్నారు.ఆర్ బాబురావు సూపరింటెండెటు. ఇన్స్పెక్టర్ కే శ్రీనివాస్ డివిజన్ స్థాయి పోస్టర్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## మండలంలోపలు గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేసిన దివిజనల్ పంచాయతీ అధికారి

లక్కవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



విజయనగరం డివిజనల్ పంచాయితీ అధికారి ఆర్.శిరీషా రాణి బుధవారం మండలంలోని కిత్తన్నపేట శ్రీ రాంపురం గ్రామా పంచాయితీలను ఆకస్మికముగా సందర్శించి, ఇంటి-ఇంటి చెత్త సేకరణను పరిశీలించారు. గ్రామములో ప్రజలకు ఐవిఆర్ఎస్ కాల్స్ తడి-పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చెత్త నుండి సంపద కోసం నిర్మించిన షెడ్డును సందర్శించి, షెడ్డు వద్ద వర్మీ కంపోస్టు తయారీ చేయు విషయమై పంచాయితీ కార్యదర్శికి అలాగే పారిశుధ్య కార్మికులకు సూచనలు జారీచేసియున్నారు. ప్రస్తుతము వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున గ్రామములో పారిశుధ్యం మరింత మెరుగుపర్చాలని, ప్రతిరోజూ ప్రజలకు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు పంచాయతీలలో పారిశుధ్య పనులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అలాగే శ్రీ రాంపురం లోగ్రామంలో జరుగతున్న స్వామిత్ర.సర్వే తీరును పరిశీలించి పూర్తి స్థాయిలో జిటి అలాగే ఈ జి కె పి పి ఎం లకు గడువు తేది లోపు వేక్టోరిజషన్ పూర్తి చేయాలి అని పంచాయతీ అధికారులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది కీ సూచించారు డివిజనల్ పంచాయితీ ఈ కార్యక్మములో కిత్తన పేట సర్పంచ్ దుక్క వెంకటరావు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్, పంచాయితీ కార్యదర్శి శైలజచంద్ర కళ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలి



### మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు.. సిరిమాను తయారీ ప్రక్రియకు శ్రీకారం

విజయనగరం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ, విజయనగరం ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గంట్యాడ మండలం కొండ తామరాపల్లి గ్రామంలో వెలసిన పైడితల్లి అమ్మవారికి ప్రతిరూపంగా భావించే సిరిమాను వృక్షాన్ని మంత్రి శ్రీనివాస్ బుధవారం సతీసమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య చెట్టుకు గొడ్డలితో గాట్లు పెట్టి సిరిమాను తయారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లి అమ్మవారు విజయానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. అమ్మవారి సిరిమాను పండుగను, దానితోపాటుగా విజయ నగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ ఉత్సవాల్లో ప్రతీఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మంత్రి కోరారు. అమ్మవారు సిరిమాను రూపంలో తమ నియోజకవర్గంలోని గంట్యాడ మండలంలో ప్రత్యక్షం కావడం తమ అదృష్టమని పేర్కొన్నారు. అమ్మవారు రాష్ట్రాన్ని చల్లగా చూడాలని, పరిశ్రమలు ఏర్పాటై యువతకు ఉద్యోగాలు రావాలని మంత్రి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఆర్డీఓ డి.కీర్తి, పైడితల్లి అమ్మవారి దేవస్థానం సహాయ కమిషనర్ కె.శిరీష, డిఎఫ్ఓ కొండల రావు, డీఎస్పీ గోవిందరావు, తహసీల్దార్ నీలకంతేశ్వరరెడ్డి, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఆలయ ఇతర పూజారులు, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు, సిరిమాను, ఇరుసుమాను చెట్ల దాతలైన రైతులు చల్లా అప్పలనాయుడు, నారాయణమూర్తి, రామకృష్ణ, లోకవరపు సత్యం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## మల్లి వీడు కళ్ళే పల్లి గ్రామాలలో స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం

లక్కవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని మల్లి వీడు కళ్ళే పల్లి గ్రామాలో బుదవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ కార్యక్రమం లో బాగంగా ప్రత్యేక వైద్య శిబిరము ఎల్ కోట పి ఎచ్ సి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఇతర నాయకుల పర్యవేక్షణలో నిర్వహించ డం జరిగింది. కళ్ళే పల్లి ఈ శిబిరంలో మహిళలు పిల్లలు వృద్ధులు బాలింతలు మొత్తం గా 160 మంది పాల్గొన్నారు అలాగే మల్లి వీడు గ్రామం లోజరిగిన శిబిరం లో152 మంది పాల్గొన్నారు. మహిళలకు క్యాన్సర్ లక్షణాలు పై అవగాహన కల్పించి ఎటువంటి టెస్ట్ లు చేస్తారో తెలియజేసారు అలాగే 60 ఏళ్ళు నిండిన మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ టెస్టులు టీ బి రక్త హీనత కి సంబందించిన రక్త పరీక్షలు నిర్వహించి రోగ లక్షణాలు వున్నవారికి మందులు ఇచ్చి ఇంజక్షన్లు వేశారు. పిఎచ్సి వైద్య సిబ్బం అంగన్వాడీ ఆశ వర్కర్ లు పాల్గొన్నారు మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుంది అనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
పలాస బ్రాంచ్, డి.నెం.15-2-167/9, కె.టి.రోడ్డు, పలాస-53222, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, పలాస బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు మరియు హామీదారులు: శ్రీమతి శ్రీ నెమలిపురి గణపతి (ఋణగ్రహీత), తండ్రి: నెమలిపురి బాలాజీ (లేటు), నివాసం: డి.నెం.00-00, మర్లపాడు గ్రామం, నందిగం మండలం, శ్రీకాకుళం జిల్లా-532218 మరియు శ్రీ రత్నాల సూక రాజు (హామీదారు), తండ్రి: రత్నాల చంద్రశేఖరరావు, నివాసం: డి.నెం.1-22, దేవరవీధి, గోవిందపురం, పూండి, శ్రీకాకుళం జిల్లా-532218 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:30.04.2025 నాటికి రూ.9,90,501.10 (అక్షరాల తొమ్మిది లక్షల తొంభై వేల అయిదు వందల ఒక రూపాయల పది పైసలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.11,507.43 (అక్షరాల పదకొండు లక్షల అయిదు వందల ఏడు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే) + ఇంకా సర్వీస్ కాని వడ్డీ రూ.30,344.72 (అక్షరాల ముప్పై వేల మూడు వందల నలభై నాలుగు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.460/- (అక్షరాల నాలుగు వందల అరవై రూపాయల మాత్రమే) + తేది:01.05.2025 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఇతర ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.17-05-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 అనుబంధమైన సదరు రూలు 8 ప్రకారము తేది.18-09-2025న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం తేది:30.04.2025 నాటికి రూ.9,90,501.10 (అక్షరాల తొమ్మిది లక్షల తొంభై వేల అయిదు వందల ఒక రూపాయల పది పైసలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.11,507.43 (అక్షరాల పదకొండు లక్షల అయిదు వందల ఏడు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే) + ఇంకా సర్వీస్ కాని వడ్డీ రూ.30,344.72 (అక్షరాల ముప్పై వేల మూడు వందల నలభై నాలుగు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.460/- (అక్షరాల నాలుగు వందల అరవై రూపాయల మాత్రమే) + తేది:01.05.2025 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఇతర ఛార్జీలు మొదలగునవి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల, హామీదారు మరియు తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

సమాన తనఖా యొక్క శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ యస్ఆర్ఓ, వజ్రపుకొత్తూరు మండలం, పెద్దమురహరిపురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, పూండి నుండి నౌపాడ వెళ్ళు రోడ్డు తూర్పు వైపు, సర్వే నెం.17/1లోని ఉత్తరం వరుసలో గల ప్లాటు నెం.బి-1లోని 133.33 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో క్రింద మరియు మొదటి అంతస్తుతో కూడిన ఆర్సిసి స్లాబ్ రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.737/2015కు చెందిన ఆస్తికి కొలతలు: తూర్పు నుండి పడమర : 30 అ॥లు లేదా 9.14 మీ॥లు ఉత్తరం నుండి దక్షిణం : 40 అ॥లు లేదా 12.18 మీ॥లు అనగా మొత్తం విస్తీర్ణం 133.33 చ॥అ॥లు లేదా 112 చ॥మీ॥లు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.737/2015కు చెందిన ఆస్తికి హద్దులు: తూర్పు : కొంచాడ వెంకటరావు గారి ఖాళీ స్థలం, దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు, ఉత్తరం: కిల్లంశెట్టి రమేష్ మరియు ఇతరుల ఖాళీ స్థలం.

తేది : 18-09-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : పలాస బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
పలాస బ్రాంచ్, డి.నెం.15-2-167/9, కె.టి.రోడ్డు, పలాస-53222, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, పలాస బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు మరియు హామీదారులు: మెస్సర్స్ శ్రీ వారాహి బేవరేజస్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ప్రొప్రయిటర్: శ్రీ మర్రి వెంకటేష్ (ఋణగ్రహీత), సర్వే నెం.143/1ఎ, ఎన్హెచ్ 16 హైవే ఎదురుగా, రామకృష్ణాపురం గ్రామం, గురుదాస్పురం, నివాసం: డి.నెం.10-2111, అల్లి వీధి, పోలీస్ స్టేషన్ దగ్గర, పలాస, శ్రీకాకుళం జిల్లా-532222 మరియు శ్రీ పొట్నూరు వెంకటరావు (హామీదారు), తండ్రి: పొట్నూరు కూర్మస్వామి, నివాసం: 3-1-91, పద్మనాభపురం, పలాస, కాశీబుగ్గ, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532222 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:30.04.2025 నాటికి రూ.9,19,502.05 పై (అక్షరాల తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల అయిదు వందల రెండు రూపాయల అయిదు పైసలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.0.76 పై (అక్షరాల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + ఇంకా సర్వీస్ కాని వడ్డీ రూ.40,327.95 పై (అక్షరాల నలభై వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయల తొంభై అయిదు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.0.00 + తేది:01.05.2025 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఇతర ఛార్జీలు మొదలగునవి మరియు టెర్మ్లోన్ తేది:30.04.2025 నాటికి రూ.23,07,472.00 (అక్షరాల ఇరవై మూడు లక్షల ఏడు వేల నాలుగు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.10,897.76 పై (అక్షరాల పది వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + ఇంకా సర్వీస్ కాని వడ్డీ రూ.40,118.17 పై (అక్షరాల నలభై వేల నూట పద్దెనిమిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.436/- (అక్షరాల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + తేది:01.05.2025 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఇతర ఛార్జీలు మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.06-05-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 అనుబంధమైన సదరు రూలు 8 ప్రకారము తేది.18-09-2025న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం తేది:30.04.2025 నాటికి రూ.9,19,502.05 (అక్షరాల తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల అయిదు వందల రెండు రూపాయల అయిదు పైసలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.0.76 (అక్షరాల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + ఇంకా సర్వీస్ కాని వడ్డీ రూ.40,327.95 (అక్షరాల నలభై వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయల తొంభై అయిదు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.0.00 + తేది:01.05.2025 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఇతర ఛార్జీలు మొదలగునవి మరియు టెర్మ్లోన్ తేది:30.04.2025 నాటికి రూ.23,07,472.00 (అక్షరాల ఇరవై మూడు లక్షల ఏడు వేల నాలుగు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.10,897.76 (అక్షరాల పది వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + ఇంకా సర్వీస్ కాని వడ్డీ రూ.40,118.17 (అక్షరాల నలభై వేల నూట పద్దెనిమిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.436 (అక్షరాల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + తేది:01.05.2025 నుండి వర్తించని వడ్డీ, లీగల్ ఇతర ఛార్జీలు మొదలగునవి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల, హామీదారు మరియు తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రార్, కాశీబుగ్గ మునిసిపాలిటీ, నారాయణపురం, పద్మనాభపురం గ్రామం, రెండవ వార్డు, సర్వే నెం.405/10లోని 150 చ॥గ॥లు లేదా 126.00 చ॥మీ॥ల విస్తీర్ణంలో సమీప డోర్ నెం.2-1-120తో గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. కొలతలు: తూర్పు నుండి పడమర : 22.5 అ॥లు లేదా 6.86 మీ॥లు ఉత్తరం నుండి దక్షిణం : 60 అ॥లు లేదా 18.30 మీ॥లు. మొత్తం విస్తీర్ణం 150.00 చ॥అ॥లు లేదా 126 చ॥మీ॥లు. ఆస్తికి హద్దులు: తూర్పు : సానపురి షర్మిలాదేవి గారి స్థలం, దక్షిణం : 15 అ॥ల రోడ్డు, పడమర : నా స్థలం కొలతలు 22.5*60 అ॥లు, ఉత్తరం: వల్లభ నారాయణ పాత్రో గారి స్థలం. సేల్ డీడ్ నెం.487/2019, తేది: 11-12-2019 ప్రకారం శ్రీ పొట్నూరు వెంకటరావు, తండ్రి: పొట్నూరు కూర్మస్వామి (హామీదారు) గారికి చెందినది.

తేది : 18-09-2025 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : పలాస బ్యాంక్ ఆఫ్ బరోడా

Tera page-8 (25-9 -25) 11.qxd:Tera page-8 (25-9 -25) 11.qxd  1/1/02  6:13 AM  Page 1




# తెర

## బ్లాక్‌ఫర్రీ లుక్



ఆలియా స్టార్ రేంజ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాపులర్ బ్రాండ్లలో తన ఇమేజ్‌ని అమాంతం పెంచిందని చెప్పాలి. ఆలియాభట్ నేటి జెన్ జెడ్‌లో స్ఫూర్తివంతమైన నటి. కెరీర్ ప్రారంభించిన అతి తక్కువ సమయంలోనే సూపర్ స్టార్‌గా తనను తాను ఆవిష్కరించుకున్న మేటి కథానాయిక. ఆర్.ఆర్.ఆర్ తర్వాత వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తూ దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్‌ని ఆస్వాధిస్తోంది. ఆలియా స్టార్ రేంజ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాపులర్ బ్రాండ్లలో తన ఇమేజ్‌ని అమాంతం పెంచిందని చెప్పాలి. ప్రఖ్యాత గూచీ బ్రాండ్ ఆలియాను అంబాసిడర్‌గా ఎంపిక చేసుకుంది అంటే అర్థం చేసుకోవచ్చు. గూచీ ఇప్పుడు ది టైగర్ పేరుతో కొత్త కలెక్షన్స్‌ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతోంది. సమ్మర్ 2026 కలెక్షన్‌ను ఆవిష్కరణకు ముందు ఆలియా మునుపటి స్పెషల్ లుక్‌ని రివీల్ చేసింది. ఇది మిలన్ ఫ్యాషన్ వీక్ 2025లో అద్భుతంగా కనిపించిన లేస్ అండ్ శాటిన్ స్లిప్ డ్రెస్ ..లాంగ్ కోట్ లుక్. ఆలియా గ్లోబల్ స్టైల్ ఐకాన్‌గా ఎందుకు రాజ్యమేలుతోందో ఈ ఫోటోగ్రాఫ్ అర్థమయ్యేలా చెబుతోంది. ట్విస్ట్ ఏంటంటే? ఆలియా భట్ బ్లాక్‌ఫర్రీ లుక్ ఇంటర్నెట్‌లో టాప్ ట్రెండ్స్‌లోకి దూసుకెళ్లింది. అలాగే ఆలియా అంతర్జాతీయ పాప్ స్టార్లతో కలిసి ఉన్న ఫోటోలు కూడా ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. గూచీ బ్రాండ్ ప్రచార కార్యక్రమంలో ఇతర తారలు డెమి మూర్, గ్వినేత్ పాల్ట్రో, సెరెనా విలియమ్స్, కెండాల్ జెన్నర్ తదితరులు ఉన్నారు. గంగూభాయి కథియావాడి లో వేశ్య పాత్రలో నటించిన ఆలియా ప్రస్తుతం సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలోని లవ్ అండ్ వార్‌లో నటిస్తోంది. ఈ చిత్రంలో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలను పోషిస్తున్నారు.

## ఆంధ్ర నుంచి అమెరికా వరకూ ఓజీ నామస్మరణమే




నటి జ్యోతి రాయ్









పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం ఓజీ మరికొన్ని గంటల్లో విడుదల అవుతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరుకుంది. యాక్షన్ ప్యాక్డ్ గ్యాంగ్‌స్టర్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఓజీ మానియా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారందరినీ ఓ ఊపు ఊపేస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అంతా ఓజీ నామస్మరణమే చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలో దిల్ రాజు బ్రదర్స్ సైతం చేరి మరింత క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు.
పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ మా ప్రయాణంలో తోడుగా, ఇన్నేళ్లూ మాకు స్ఫూర్తిదాయకంగా ఉన్నారు. అతనితో ప్రతి చిత్రం నిజంగా గుర్తుండిపోతుంది ఇప్పుడు ఓజీ అనే ఈ భారీ తుఫానులో మేము కూడా అంతర్భాగం అని చెప్పుకోవడానికి సంతోషిస్తున్నాము అంటూ పవన్ కళ్యాణ్‌కి పెద్ద అభిమాని అయిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఓజీ మెర్చండైజ్ ధరించి మీ వెంటే మేము అంటు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు సీరియల్ నటి జ్యోతి రాయ్ ఓజీ టీ షర్ట్ ధరించి నెట్టింట హాట్ ఫొటో షూట్ షేర్ చేసింది. బ్లూ జీన్స్, వైట్ టీ షర్ట్ ధరించి.. టీ షర్ట్ ముందు భాగంలో ఓజీ ప్రింట్ చేయించి ఫొటోలకు ఫోజులిచ్చారు. అంతేకాదు పవన్ స్టైల్లో చేతిలో కత్తి పట్టుకొని కుర్రాళ్లను ఫిదా చేసింది. ఓజీ టీ షర్ట్‌లో జ్యోతి రాయ్ స్టన్నింగ్ ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఫొటోలను జ్యోతి రాయ్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఓజీ చూసేందుకు వేచి ఉండలేకపోతున్నాను అంటూ క్యాప్షన్ జోడించింది.

### విజయవాడలో ఆల్‌టైమ్ రికార్డ్

విజయవాడలోని 8 సింగిల్ స్క్రీన్ థియేటర్లలో 4286 టికెట్లు పూర్తిగా అమ్ముడై రూ. 42.64 లక్షల వసూళ్లు సాధించాయి. ఇది విజయవాడ హిస్టరీలోనే ప్రీమియర్ షోస్ ద్వారా వచ్చిన ఆల్ టైమ్ రికార్డ్ అని చెబుతున్నారు. ఇక చుట్టుపక్కల ప్రాంతాలతో కలిపి మొత్తం 64 ప్రీమియర్ షోలు వేయనుండగా, కేవలం ప్రీమియర్స్ నుంచే రూ.1.60 కోట్ల గ్రాస్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ అంచనా వేస్తున్నాయి. సుజీత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పవన్ ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, సింగిల్స్, ట్రైలర్ ఒకదానికి మించి ఉండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఎ సర్టిఫికెట్ జారీచేసింది. పవన్ కెరీర్లోనే హయ్యెస్ట్ ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిన చిత్రంగా ఇప్పటికే రికార్డు క్రియేట్ చేసిన ఓజీ విడుదల తర్వాత ఇంకెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రా నుంచి అమెరికా వరకు ఓజీ ఫీవర్‌తో ప్రేక్షకులు ఊగిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బుధవారం రాత్రి ప్రీమియర్ షోలు వేశారు. ఈ టిక్కెట్లు ఏపీలో రూ.1000, తెలంగాణలో రూ.800 ఛార్జ్ చేస్తున్నారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ సినిమా అందరికంటే ముందు చూడాలని ఫ్యాన్స్ ఉత్సాహంగా కనబరుస్తుండటంతో టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. ఇప్పటికే సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ సూపర్ గా సేల్ అయ్యాయి. ట్రేడ్ వెబ్‌సైట్ నివేదిక ప్రకారం, ఓజీ సినిమా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రూ. 75 కోట్లు వసూలు చేసింది. ఇందులో భారతదేశంలో రూ. 45 కోట్లు, విదేశాల్లో రూ. 30 కోట్లు వచ్చాయి. ఓజి సినిమా పవన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ ఇచ్చే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. పవన్ గత సినిమా హరిహర వీరమల్లు మొదటి రోజే రూ. 67 కోట్లు రాబట్టగా, ఓజి మాత్రం ఆ రికార్డును తేలికగా బ్రేక్ చేయబోతోంది. మొత్తంగా ఓపెనింగ్ డే కలెక్షన్లు రూ. 150 కోట్ల వరకు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి.

## టాలీవుడ్ టాప్ ఎవరు?

ఇండస్ట్రీ అనేది ఒక చదరంగం. ఇక్కడ ఎప్పటికప్పుడు పావులు కదులుతూనే ఉన్నాయి. కింగ్ అయినా.. క్వీన్ అయినా ఎక్కువ రోజులు అదే స్థానంలో ఉండరు. ఎవరి అదృష్టం బావుంటే వారు ఆ స్థానాలకు వెళ్తారు. ఇక్కడ ఎప్పుడూ నంబర్ గేమ్స్ సాగుతూనే ఉంటాయి... ప్రస్తుతం తెలుగు సినిమారంగంలో టాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్ ఎవరు అనే చర్చ మొదలైంది. ఒకప్పుడు టాలీవుడ్ ఎలా ఉండేది అంటే.. టాప్ హీరోయిన్స్ ఒకపక్క ఉంటే.. కొత్త హీరోయిన్స్ అందరూ ఒక పక్క ఉండేవారు. అనుష్క, పూజా హెగ్డే, రశ్మిక, సమంత, శ్రుతిహాసన్, కాజల్, త్రిష, తమన్నా.. ఇలా ప్రతి ఒక్కరు స్టార్ హీరోల సరసన నటిస్తూ బిజీగా ఉండేవారు. ఇందులో నెంబర్ వన్‌గా అనుష్క ఉండేది. ఆ తరువాత శ్రుతి హాసన్.. సమంత, కాజల్.. ఇలా ఒక్కోసారి ఒక్కొక్కరు ఉండేవారు. కానీ, మిగతావాళ్ళు కూడా నెంబర్ వన్ పొజిషన్‌కి తగ్గట్టే విజయాలను అందుకొని గట్టి పోటీ ఇచ్చేవారు. ఇప్పుడు ఇండస్ట్రీ అలా లేదు. వీరందరూ సీనియర్ హీరోయిన్స్ అయిపోయారు. కొందరు సినిమాలు చేయడం ఆపేశారు. ఇంకొందరు పరాజయాల పరంపరను కొనసాగిస్తున్నారు. కానీ, ఇప్పటికీ టాప్ హీరోయిన్‌గా కొనసాగుతుంది మాత్రం రశ్మికనే. రశ్మిక నటించిన తెలుగు చిత్రాల ఘనవిజయాలు.





ఆమె అందుకుంటున్న పారితోషికం, ఉత్తరాదిన సైతం తనదైన బాణీ పలికిస్తోన్న వైన, ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే రశ్మిక కాక వేరెవ్వరూ లేరని ఇట్టే తెలిసిపోతుంది... టాలీవుడ్ టాప్ హీరోయిన్ అంటే రశ్మికనే అని అందరూ అంగీకరిస్తున్నారు. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర.. ఇలా అమ్మడు నటించిన ప్రతి సినిమా సూపర్ హిట్. తెలుగు, హిందీ భాషల్లో మకుటం లేని మహారాణిగా మారింది రశ్మిక. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకోకుండా.. తన కెరీర్‌కు ఏది ఉపయోగపడుతుందో అది మాత్రమే ఎంచుకొని టాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్‌గా మారింది రశ్మిక. ఇక టాలీవుడ్ టాప్ హీరోయిన్ చర్చలో చివరికి రశ్మిక పేరు రావడంతో అయ్యా.. అమ్మడిని కొట్టేవారు టాలీవుడ్ లోనే లేరా అని నెటిజన్స్ నోర్లు నొక్కుకుంటున్నారు. ప్రస్తుతం రశ్మిక నటిస్తోన్న లేడీ ఓరియెంటెడ్ మూవీ ద గర్ల్ ఫ్రెండ్ వైపు సినీ ఫ్యాన్స్ చూపు సాగుతోంది. ఈ సినిమా బంపర్ హిట్ ఖాయమని అంటున్నారు. ఇక బాలీవుడ్‌లో థామా, కాక్ టెయిల్ మూవీస్‌లోనూ రశ్మిక తనదైన బాణీ పలికించబోతోంది. ఈ సినిమాలు అనుకున్నట్టు విజయం సాధిస్తే టాలీవుడ్‌లో ఏంటి ఏకంగా ఆల్ ఇండియా నంబర్ వన్ హీరోయిన్ గానూ రశ్మిక సాగినా ఆశ్చర్యపోనక్కరలేదు.

## జైలర్ 2కి స్పెషల్ రోల్

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ జైలర్ 2 సినిమాపై అభిమానుల్లో భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. 2023లో వచ్చిన జైలర్ సినిమా మంచి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, రజనీకి మళ్లీ మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదే సక్సెస్‌ను కొనసాగించేందుకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో సీక్వెల్ తెరకెక్కుతోంది. తాజాగా ఓ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన రజనీకాంత్, జైలర్ 2ను 2026 జూన్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తు న్నాం. షూటింగ్ చాలా బాగా జరుగుతోంది' అని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రంలో మలయాళ లెజెండ్ మోహన్‌లాల్, కన్నడ



పవర్ స్టార్ శివరాజ్‌కుమార్ పాత్రలు కొనసాగించనున్నారని సమాచారం. ఇక తమిళ సినిమానే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి పెరిగేందుకు, టాలీవుడ్ మాస్ గాడ్ నందమూరి బాలకృష్ణ కూడా ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ అధినేత కలానిధి మారన్ నిర్మిస్తుండగా, సంగీతాన్ని మళ్లీ అనిరుధ్ రవిచంద్రన్ అందిస్తున్నారు.

ఫస్ట్ పార్ట్‌లో అనిరుధ్ ఇచ్చిన బీజీఎమ్ సాంగ్స్ ఎంతగా వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అదే స్థాయి మ్యూజిక్ మళ్లీ జరగొచ్చని అభిమానులు భావిస్తున్నారు.

ఫస్ట్ పార్ట్ చూసిన ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టే, జైలర్ 2లో మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామా, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్స్ మరింత హై లెవెల్‌లో ఉంటాయట. దీంతో ఈ సినిమా కూడా ఇండస్ట్రీ హిట్ అవ్వడం ఖాయం అనే బలమైన నమ్మకంతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

## దీపావళి కానుకగా ఎర్రచీర



సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించిన సినిమా ఎర్రచీర. సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్రను పోషించిన సినిమా ఇది. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఎట్టకేలకు దీపావళి కానుకగా అక్టోబర్ 10న విడుదల కాబోతోంది. ఇటీవల ఈ సినిమా బిజినెస్ షో చూసిన పంపిణీ దారులంతా మూవీపై పాజిటివ్ ఒపీని యర్ వెలిబుచ్చారని, డివోషనల్ టచ్ ఉన్న ఈ సినిమాను దీపా వళికి విడుదల చేయడం సబబుగా ఉంటుందని చెప్పడంతో అక్టోబర్ 10న విడుదల చేయ బోతున్నామని సుమన్ బాబు చెప్పారు.
ఇటీవలే ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుందని, ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ ఎర్రచీరకు హైలైట్‌గా నిలుస్తాయని సుమన్ బాబు తెలిపారు. సినిమా విడుదలలో జాప్యం జరిగినా కంటెంట్ ఫ్రెష్‌గా ఉంటుందని, హారర్ బ్యాక్ డ్రాప్‌లో మదర్ సెంటిమెంట్‌తో తీసిన ఈ లేడీ ఓరియేంటెడ్ సినిమా అందరినీ ఆకట్టుకుం టుందని ఆయన అన్నారు. ఎర్ర చీర ప్రమో షన్స్‌లో భాగంగా హరిహర వీరమల్లు డైరెక్టర్ జ్యోతి కృష్ణను కలిసి సినిమా ట్రైలర్‌ను చూపించారు. ఎర్ర చీర ట్రైలర్ చాలా బాగుందని, అందరూ థియేటర్లలలో చూడాలని జ్యోతికృష్ణ కోరారు.

## పోలీస్ అవతారంలో మాస్ జాతర



మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న అతి పెద్ద మాస్ ఎంటర్‌టైనర్ మాస్ జాతర సినిమాపై ఇప్పటి వరకు పలు ఊహాగానాలు కొనసాగుతున్న తరుణంలో, నిర్మాత నాగ వంశీ ఒక క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాకి సంబంధించి రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 2, 2025న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమా మొదటగా 2025 ఆగస్టు 27న విడుదల కావలసి ఉంది. కానీ పరిస్థితుల దృష్ట్యా విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. అయితే తాజా ప్రకటనతో మళ్లీ సినిమాపై హైప్ మొదలైంది. నిర్మాతలు సినిమా రిలీజ్ డేట్ తెలియజేసిన వెంటనే బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ ఉంటాయని తెలిపారు. ఈ చిత్రంలో రవితేజ మళ్లీ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. గతంలో క్రాక్, విక్రమార్కుడు, వాల్తేరు వీరయ్య వంటి చిత్రాల్లో పోలీస్ రోల్స్‌తో అభిమానులను మెప్పించిన రవితేజ, ఈసారి మాస్ జాతరలో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భాను భోగరపు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇందులో రవితేజ తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా భీమ్స్ సిసిరోలియో పని చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలను పెంచింది. ఇటీవల రవితేజ చేసిన రావణాసుర, ఈగల్, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, ఈ సినిమా విజయం కోసం అభిమానులు, చిత్రబృందం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, రవితేజ తాజాగా థియేటర్ రంగంలోకి అడుగుపెట్టి, హైదరాబాద్ వనస్థలిపురంలో ఆర్ట్ సినిమాస్ పేరుతో థియేటర్ ప్రారంభించారు. ఇందులో ఇపిఐక్యూ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్, 4కె వీడియో క్వాలిటీ వంటి ఫీచర్లు ఉండడం విశేషం.

## గుర్తుండేలా 100వ సినిమా

అక్కినేని నాగార్జున టాలీవుడ్‌లో ఓ మల్టీ టాలెంటెడ్ హీరో.. తెలుగు హీరోల్లో ఎవరూ చేయని ఎన్నో సాహసాలు చేశాడు. రొమాంటిక్ పాత్రల నుంచి యాక్షన్ రోల్స్ వరకూ, భావోద్వేగ సన్నివేశాల నుంచి ఆధ్యాత్మిక కథల వరకూ, ఆయన ప్రతి రకమైన సినిమాలో తనదైన ముద్ర వేశారు. నటుడిగానే కాకుండా.. నిర్మాతగా, టీవీ షోలతో అభిమానులను అలరిస్తూ తెలుగు సినిమా, కింగ్ సంచలనం సృష్టిస్తున్నాడు. అలాంటి వెర్సటైల్ స్టార్.. ఓ అరుదైన మైలురాయిని చేరుకోబోతున్నాడు. నాగార్జున అతి త్వరలో 100వ సినిమా మైలు రాయికి చేరుకోబోతున్నాడు. ఈ మూవీతో



చరిత్ర సృష్టించడానికి రెడీ అవుతున్నాడు. కెరీర్ లో మైలు రాయిగా నిలవబోతున్న ఈ సినిమాకు అంతే మెమోరేబుల్‌గా ఉండేలా చూసుకోబోతున్నాడు. ఇంటర్నల్ టాక్ ప్రకారం.. ఈ స్పెషల్ 100వ సినిమాకు ప్రముఖ తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. కార్తీక్.. కోలీవుడ్‌లో ఓ స్పెషల్ ఇమేజ్ ఉన్న డైరెక్టర్. తనదైన విభిన్నమైన కథలు, ఆసక్తికరమైన కథనంతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటారు. ఈ సినిమా గురించి త్వరలో అధికారిక ప్రకటన రానుంది. కాంబో గురించి తెలిసిన ఫ్యాన్స్ ఎగ్జయిట్ గా ఫీల్ అవుతున్నాడు. నాగార్జున ఈ చిత్రాన్ని 2026 మేలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. 100వ సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## ముప్పై లక్షల వాచ్‌తో మునుపటి సమంత



ఫ్యాన్స్ ఫిదా! మునపటి సమంత అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు సమంత చాలా క్యూట్‌గా ఉండేది. కానీ మయోసైటిస్ వల్ల సమంత శరీరం మొత్తం బలహీనంగా మారిపోయి మొహమంతా వాడిపోయినట్లుగా కనిపించింది. సమంత రూత్ ప్రభు.. ఏమాయ చేసావే సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది. అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతోంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్‌ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్‌లో సమంత క్యూట్ లుక్‌కి చాలా మంది ఫిదా అవుతున్నారు. అసలు కథ ఇదే! మునపటి సమంత అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు సమంత చాలా క్యూట్‌గా ఉండేది. కానీ మయోసైటిస్ వల్ల సమంత శరీరం మొత్తం బలహీనంగా మారిపోయి మొహమంతా వాడిపోయినట్లుగా కనిపించింది. కానీ ఇప్పుడిప్పుడే మళ్ళీ తన అందంపై కాన్సంట్రేట్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫొటోస్‌తో సమంత మునపటి లుక్ లోకి మారిపోయింది అని కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్.

## సృజనాత్మక స్వేచ్ఛ ఇచ్చారు



జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నేతాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద చోళ చక్రవర్తి నిర్మిస్తున్న చిత్రం ద్రౌపది 2. తమిళతెలుగు ద్విభాషా చిత్రంగా రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌కి మోహన్.జి దర్శకత్వం వహించారు. ఈ మూవీలో రిచర్డ్ రిషి ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన షూటింగ్ బుధవారంతో ముగిసింది. ఈ మేరకు దర్శక, నిర్మాతలు సినిమా గురించి కొన్ని విశేషాల్ని పంచుకున్నారు. దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ..దర్శకుడు ఎంత జాగ్రత్తగా ప్లాన్ చేసినా, చివరికి నిర్మాత సపోర్ట్, మద్దతుతోనే షూటింగ్‌ను పూర్తి చేయగలం. చిత్రీకరణమైన సమయంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా నిర్మాత చోళ చక్రవర్తి ఇచ్చిన సపోర్ట్‌తోనే చిత్రీకరణను పూర్తి చేయగలిగాను. ఆయనకు ఇది తొలి ప్రాజెక్ట్ అయినప్పటికీ, సినిమా పట్ల ఆయనకున్న ప్యాషన్, ఇష్టం, అనుభవం, కళ, విజన్ వల్లే ఇంత గ్రాండ్‌గా చిత్రీకరించగలిగాం. సృజనాత్మక స్వేచ్ఛను ఇవ్వడంతో ఈ మూవీని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించానని అనుకుంటున్నాన్న అని అన్నారు.

## పంజాగుట్టలో కాన్‌ప్లెక్స్ సినిమాస్



హైదరబాద్‌లోని పంజాగుట్ట ఏరియాలోని నాగార్జున సర్కిల్ లో ఓ లగ్జరీ మల్టీప్లెక్స్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. విజ్రాన్ యార్లగడ్డ, హర్ష కొత్తపల్లి, సుజిత్ రెడ్డి గోలి భాగస్వామ్యంలో నిర్మించిన కాన్‌ప్లెక్స్ సినిమాస్ లగ్జరి యన్ థియేటర్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ, ఎస్. రాధాకృష్ణ (చినబాబు), నిర్మాత నాగవంశీ, ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర కామ రాజు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ..తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ..కాన్‌ప్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్‌ను నిర్మించిన విజ్రాన్ యార్లగడ్డ, హర్ష కొత్తపల్లి, సుజిత్ రెడ్డి గోలి అభినందనలు. ఈ థియేటర్ చాలా బాగుంది. ప్రతీ ఒక్కరూ ఒక్కసారైనా ఈ మల్టీప్లెక్స్‌ను సందర్శించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి సినీ హీరో సిద్దు, నిర్మాతలు చినబాబు, నాగవంశీ గార్లు రావడం ఆనందంగా ఉంది అని అన్నారు. ..స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. కాన్‌ప్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు థాంక్స్. థియేటర్ చాలా బాగుంది. స్క్రీన్ చాలా నచ్చింది. ఈ రోజు ఇక్కడికి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ..విజ్రాన్ యార్లగడ్డ మాట్లాడుతూ ఆడియెన్స్‌కి లగ్జరీ సీటింగ్, అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించాలని ఈ థియేటర్‌ను ప్రారంభించాం. మూడు స్క్రీన్లలో కలిపి 171 సీటింగ్ కెపాసిటీ ఉంటుందన్నారు.